వానెల్
నా నరంకుల్లోని వెలుగులు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం
: fb.com/vaartha Digital
Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam
14-6-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 133 పేజీలు: 10+4 వెల: 6.50

## ఇజ్రాయెల్ దాడులతో పశ్చిమాసియా ఉద్రిక్తం

## మాజీ సిఎం రూపానీకి కలసిరాని లక్కీనంబర్

5లో

### టెన్త్ లోపు విద్యార్థులకు

# బస్‌పాస్‌లు ఉచితం

**విజయవాడ,జూన్13,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో పాఠశాలల చదివే పిల్లల కోసం విద్యార్థి బస్‌పాస్ సౌకర్యాన్ని ఆర్టీసీ కల్పిస్తోంది. 10వ తరగతిలోపు చదివే విద్యార్థులకు ఉచితంగా బస్ పాసులు ఇస్తోంది. దీని కోసం జూన్ 14వ తేదీ నుంచి దగ్గరలోని ఆర్టీసీ బస్టాండులలోని బస్‌పాస్ కౌంటర్లలలో దరఖాస్తు చేసుకోవాలని అధికారులు తెలిపారు. రెన్యువల్ చేసుకోవాల్సిన విద్యార్థులు పాత పాస్‌లను బస్‌పాస్ కౌంటర్‌లో ఇస్తే కొత్తవి ఇస్తారు.

ఇంటర్, డిగ్రీ చదివే విద్యార్థులకు ఒక నెల, మూడు నెలలు, అదే విధంగా ఏడాది పాటు చెల్లుబాటు అయ్యేలా బస్‌పాస్‌లు అందుబాటులో ఉన్నాయి. విద్యార్థులు తమ ఫోన్ నుంచే బస్‌పాస్‌ను ఆన్‌లైన్‌లో ఏపీఎస్ ఆర్టీసీ ఆన్‌లైన్.ఇన్ అనే వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని అధికారులు తెలిపారు. ఏ డిపో పరిధిలోని విద్యార్థులు ఆ డిపోల పరిధిలో దరఖాస్తు చేసుకోవాలని ఆర్టీసీ ఉన్నతాధికారులు సూచించారు.12 ఏళ్లలోపు ఉన్న బాలురకు, అదే విధంగా 18 ఏళ్లలోపు ఉండి 10వ తరగతి చదివే బాలికలకు ఆర్టీసీ స్టూడెంట్ బస్ పాస్‌లను ఉచితంగా అందిస్తోంది. వీరు 20 కిలో మీటర్ల పరిధిలో ఉన్న పాఠశాలలకు ఆర్టీసీ పల్లె వెలుగు బస్సులో ఉచితంగా ప్రయాణించవచ్చు.

ఆగస్టు చివరి నాటి వరకు ఉచిత బస్‌పాస్‌లకు దరఖాస్తు చేసుకోవచ్చని అధికారులు పేర్కొన్నారు. ఐడీ కార్డుకు 50 రూపాయల ఫీజు చెల్లించాలన్నారు. అదే విధంగా 12 సంవత్సరాలు కంటే ఎక్కువ వయసు ఉన్న బాలురతో పాటు ఇంటర్మీడియట్ ఆపై చదివే బాలికలకు సైతం తక్కువ ధరకే బస్‌పాస్‌లను ఇస్తున్నారు.



శుక్రవారం అహ్మదాబాద్ విమానాశ్రయంవద్ద ప్రమాదం జరిగిన ప్రదేశాన్నిపరిశీలిస్తున్న ప్రధాని మోడీ

# ఇది ఊహించని పెను విషాదం

### బోయింగ్ ప్రమాద స్థలాన్ని పరిశీలించిన ప్రధాని మోడీ

### గాయపడిన మెడికోలకు పరామర్శ

**అహ్మదాబాద్, జూన్ 13:** గుజరాత్‌లో జరిగిన బోయింగ్ డ్రీమ్‌లైనర్ విమాన ప్రమాద స్థలాన్ని ప్రధానిమోడీ శుక్రవారం సందర్శించారు. ప్రమాద వివరాలను అధికారులనుంచి అడిగి తెలుసుకున్నారు. అక్కడినుంచి నేరుగా అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రికి చేరుకున్నారు. ప్రమాదంనుంచి ప్రాణాలతో బయటపడిన ఏకైక విమానప్రయాణీకుడు రమేష్ విశ్వాస్ కుమార్‌ను ప్రధాని పరామర్శించారు. గాయపడిన ఇతర మెడికోలతోనూ మోడీ మాట్లాడి వారిలో ధైర్యం >>2

# దొరికిన బ్లాక్ బాక్స్




**అహ్మదాబాద్, జూన్ 13:** అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో కీలకంగా మారిన బ్లాక్ బాక్సు లభ్యమైంది. విమానం కూలిన బిల్డింగ్ పైకప్పుపై బ్లాక్ బాక్సును అధికారులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ప్రమాదం జరిగిన 27 గంటల తర్వాత ఈ బ్లాక్ బాక్సు లభ్యమైంది. దర్యాప్తు బృందం ఈ బ్లాక్ బాక్సు విశ్లేషణను ప్రారంభించింది. ప్రమాదానికి గల కారణాలుఇప్పటి వరకూ తెలియరాలేదు. దీనిపై >>2

## బోయింగ్ డ్రీమ్‌లైనర్లు నిలిపివేసే యోచన

2లో

## గాయపడిన మరో ఐదుగురు మెడికోల మృతి



శుక్రవారం సిఆర్డీఏ అథారిటీ 49వ సమావేశంలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

# విశ్వనగరంగా అమరావతి

### ప్రతి ప్రణాళిక వేగంగా అమలు చేయాలి

### 1450 ఎకరాల్లో వసతులకు రూ.1052 కోట్లతో టెండర్లు

### సీడ్ యాక్సెస్ రోడ్డును హైవే16తో కలిపేందుకు టెండర్‌కు ఆహ్వానం

### గ్రీన్ అండ్ బ్లూ సిటీ నిర్మాణంపై నిపుణులతో చర్చలు

### సిఎం చంద్రబాబు అధ్యక్షతన ఉండవల్లి నివాసంలో సీఆర్డీఏ అథారిటీ 49వ సమావేశం

**విజయవాడ,జూన్13,ప్రభాతవార్తప్రతినిధి:**నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా రాజధాని విశ్వనగరంగా అమరావతిని శరవేగంగా నిర్మించాలని సీఎం చంద్రబాబు పునరుద్ఘాటించారు.నగర నిర్మాణానికి ఉద్దేశించిన ప్రతి ప్రణాళికను అమలు చేయాలన్నారు.దీంతో పాటు ఒక క్రమపద్ధతిలో నగర నిర్మాణం సాగాలన్నారు.అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్ పరిధిలోని 1450 ఎకరాల్లో మౌలిక వసతుల కల్పనకు రూ.1052 కోట్లతో టెండర్ పిలవడానికి సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. సీడ్ యాక్సెస్ రోడ్‌ను నేషనల్ హైవే 16కు కలిపేందుకు టెండర్‌లు పిలవాలని నిర్ణయించారు.గత ప్రభుత్వ హయంలో ఎక్కడివక్కడ నిలిచిపోయిన రాజధాని అమరావతి నిర్మాణానికి మళ్లీ అడుగులు పడ్డాయి. టిడిపి కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారం చేపట్టిన రోజునుండి అమరావతి నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించింది.గతంలో రాజధాని పనులను పర్యవేక్షించిన మంత్రి నారాయణకే మళ్లీ అదే బాధ్యతను అప్పగించింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సైతం ఈ విషయమై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఎప్పటికప్పుడు సమీక్షలు, పనుల నిర్ధారణ, టెండర్లు పిలవడం వంటి చర్యలతో రాజధాని పనులు పట్టాలెక్కాయన్న అభిప్రాయాన్ని కలిగించారు. అయితే, రాజధాని నిర్మాణానికి కేంద్రం నుండి నిధులనుసాధించడంలో ప్రభుత్వం విఫలమైంది. దీంతో అప్పులతో అమరావతిని >>2

# 80% రాయితీతో రైతులకు డ్రోన్లు

### మంత్రి అచ్చెన్నాయుడు



**విజయవాడ,జూన్13,ప్రభాతవార్తప్రతినిధి:** వ్యవసాయాన్ని లాభసాటి చేయాలని దేశం లోనే తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 80% రాయితీతో రైతులకు డ్రోన్లు అందిస్తోందని వ్యవసాయశాఖా మంత్రి కింజరపు అచ్చెన్ననాయుడు తెలిపారు.ఈ మేరకు ఆయన కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదడల చేసారు.వాటితో అన్నదాతలు ఎరువులు,పురుగుమందులు పిచికారీ చేసేలా చర్యలు తీసుకుంటోంది. సాగుకు సాంకేతికతను జోడిస్తే ఖర్చులు ఆదా అవుతాయని,సేద్యం లాభసాటిగా మారుతుందని ఈ ఏడాది ప్రభుత్వం జిల్లాల వారీగా పరిమితంగా రైతు గ్రూపులకు డ్రోన్లు అందించింది.రాష్ట్రానికి 875 యూనిట్లు మంజూరు చేసింది. ఐదుగురు రైతుల గ్రూపులను లబ్దిదారులుగా గుర్తించింది. జిల్లాల వారీగా ఎంపిక పూర్తి చేసి వ్యవసాయ శాఖతో వారికి శిక్షణ ఇప్పించింది. ప్రతి గ్రూపు నుంచి ఒకరి చొప్పున 875 మందికి డ్రోన్ పైలెట్ శిక్షణ ఇచ్చారు.

ఒక్కో యూనిటత్ ధర రూ.9.80 లక్షలు.ఇందులో రైతుల వాటా రూ.1.96 లక్షలు,మిగిలిన రూ. 8లక్షలు ప్రభుత్వమే భరిస్తుంది. రైతుల వాటాను బ్యాంకుల ద్వారా రుణమిప్పించి డ్రోన్ కంపెనీలకు చెల్లించేలా చర్యలు తీసుకుంది.ఒక ఎకరంలో పురుగుమందు పిచికారీ చేయడానికి డ్రోన్ పెట్టే సమయం ఏడు నిమిషాలే. అదే రైతు భుజానికి ట్యాంకు తగిలించుకొని స్ప్రే చేయాలంటే రెండు గంటలకు పైగా పడుతుంది. 12 లీటర్ల నీళ్లలో డ్రోన్ ఎకరా పంటకు స్ప్రే చేస్తుంది. అదే >>2

# 16 కల్లా ఉపాధ్యాయుల బదిలీ

### ఆంధ్రమోడల్ విద్యావ్యవస్థను అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుపుతాం

### బడుల్లో మెరుగైన విద్య ప్రభుత్వ లక్ష్యం

### 'తల్లికి వందనం'పై ఆరోపణలు నిరాధారం: మంత్రి లోకేష్



**విజయవాడ,జూన్13,ప్రభాతవార్తప్రతినిధి:** ఉపాధ్యాయుల బదిలీలు ఈ నెల 16(సోమవారం) కల్లా పూర్తి చేస్తామని విద్యాశాఖా మంత్రి లోకేష్ స్పష్టం చేశారు. అందరి ఆమోదంతో అద్భుతమైన సంస్కరణలు తీసుకువచ్చాం.ఆంధ్రా మోడల్ ఎడ్యుకేషన్‌ను దేశంలో అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలువుతామన్నారు.ఉండవల్లిలోని తన వ్యక్తిగత కార్యాలయంలో విద్యామంత్రి నారా లోకేష్ శుక్రవారం సాయంత్రం మీడియాతో మాట్లాడారు.ప్రైవేటు పాఠశాల దీటుగా ప్రభుత్వ స్కూళ్ళను తీర్చిదిద్దుతున్నామన్నారు.ప్రభుత్వ పాఠశాలలు గత విద్యాసంవత్సరంలో 10వ తరగతిలో అత్యుత్తమ ఫలితాలు సాధించాయి.పాఠశాల విద్యలో మౌలిక మార్పులు తీసుకుని వచ్చామన్నారు. ప్రజలందరూ పిల్లలని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని విజ్ఞప్తి. తల్లికి వందనం అర్హులు ఎంత మంది ఉంటే అంత మందికీ లబ్ది చేకూర్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. గత ప్రభుత్వం 42 లక్షల మందికి మాత్రమే అమ్మ ఒడి ఇచ్చింది. కూటమి ప్రభుత్వం 67.27 లక్షల మంది విద్యార్థులకు పథకాన్ని వర్తింప చేస్తున్నాం. అర్హులు ఇంకా ఉన్నా ఇస్తామని లోకేష్ తెలిపారు. గత ప్రభుత్వం కంటే రూ.3,405 కోట్లు అదనంగా తల్లికి వందనం నిధులు ఖర్చుచేస్తున్నామని చెప్పారు.ఇప్పటి వరకూ 18.55 లక్షల మంది లబ్ధిదారుల ఖాతాల్లో నిధులు జమ అయ్యాయని తెలిపారు. అలానే 9600 పాఠశాలల్లో ఒక తరగతికి ఒక ఉపాధ్యాయుడు విధానం పెట్టామని గత ప్రభుత్వంలో కేవలం 1200 పాఠశాలల్లో మాత్రమే ఈ విధానం అమలైందని తెలిపారు. సాంకేతిక సమస్యలతో నిధులు జమ కాకపోతే వాట్సాప్ కంప్లెయింట్ ద్వారా వాటిని పరిష్కరిస్తామని మంత్రి అన్నారు. 2 శాతం మంది తల్లుల అకౌంట్ ఇనాక్టివ్‌గా ఉన్నాయని, వారిని మెసేజ్ ద్వారా అప్రమత్తం చేశామని తెలిపారు. తల్లికి వందనంలో రూ. 13 వేలు ఇచ్చి రూ. 2 వేలు నా ఖాతాలో పడ్డాయన్న వైసీపీ నేతలకు తీవ్ర పరిణామాలు తప్పవు అని తీవ్రస్థాయిలో ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్. హెచ్చరించారు. వైకాంగ్రెస్ ప్రచారం చేస్తున్నట్టుగా రూ.2 వేలు నా ఖాతాలో పడినట్లు రుజువు చేయాలి, లేకుంటే క్షమాపణ చెప్పి ప్రకటన ఉపసంహరించుకోవాలి. అలా చేయకుంటే వారిపై చట్ట ప్రకారం ముందుకెళ్తా. అసత్య ఆరోపణలని గతంలో మాదిరి భరించేది లేదు. నిరాధార ఆరోపణలు చేసేవారు మూల్యం చెల్లించుకోక తప్పదని తమపై దుష్ప్రచార చేసేవారిని లోకేష్ హెచ్చరించారు.

**ఇంటర్మీడియట్‌లో సంస్కరణలు:** ఇంటర్మీడియట్‌లో అనేక సంస్కరణలు తీసుకొచ్చామని వాటిని సక్రమంగా అమలు చేసేందుకు కొంత సమయంపడుతుందని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. ఉన్నత విద్యలో ఇంకా చాలా సంస్కరణలు తీసుకురావాల్సి ఉందని వాటిపై దృష్టి సారించామన్నారు. ఫీజు రీ ఎంబర్స్‌మెంట్ కూడా స్ట్రీమ్ లైన్ చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. గతంలో ఒకరి కంటే ఎక్కువ మంది పిల్లలు ఉన్నవారు ఒకరిని చదివించి మిగిలిన వారిని పనులకు పంపించే పరిస్థితి ఉండేదని ఇప్పుడు అలా లేదని తెలిపారు.ఉదయంనుంచి ఇద్దరు అంతకంటే ఎక్కువ >>2

# సొంత మండలాల్లో పోస్టింగ్ లేదు..

### గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల బదిలీలకు మార్గదర్శకాలు

### ఒకే చోట ఐదేళ్లు నిండిన వారికి స్థానచలనం

**విజయవాడ,జూన్ 13,ప్రభాతవార్త ప్రతినిది:**: గ్రామ/వార్డు సచివాలయ ఉద్యోగుల బదిలీల్లో వారి స్వంత మండలంలో పోస్టింగ్ ఇవ్వరాదని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రక్రియకు సంబంధించి గురువారం జారీ చేసిన మార్గదర్శకాల్లో ఈ విషయాన్ని స్పష్టం చేసింది. 2025 మే 31 నాటికి ఒకే సచివాలయంలో ఐదేళ్ళ సర్వీస్ పూర్తి చేసిన వారికి బదిలీ తప్పనిసరి.స్థానచలనం కల్పించిన ఉద్యోగుల వివరాలు హెచ్‌ఆర్‌ఎంఎస్ పోర్టల్‌లో జులై 10లోగా అప్‌డేట్ చేయాలి. బదిలీల తర్వాత సచివాలయాల్లో నిర్థేశించిన దానికంటే అధికంగా ఉన్న ఉద్యోగులు తదుపరి ఆదేశాలు వెలువడే వరకు ఆయా చోట్లే కొనసాగనున్నారు. దీనికి సంబంధించి ప్రభుత్వం కలెక్టర్లకే పూర్తి అధికారాలు కల్పించింది. ఈ నెల 30లోగా ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించింది. బదిలీల్లో వీరికి ప్రాధాన్యం ఇస్తారు,వారు అంధులు,మానసిక వికలాంగులైన పిల్లల తల్లిదండ్రులు, గిరిజన ప్రాంతాల్లో రెండేళ్ళకు పైగా పనిచేసిన వారు,40శాతానికి పైగా అంగవైకల్యం ఉన్నవారు, కేన్సర్,ఓపెన్‌హార్ట్ సర్జరీ, న్యూరో సర్జరీ, కిడ్నీ మార్పిడి సమస్యలున్నవారు, కారుణ్య నియామకాల క్రింద ఉద్యోగాలు పొందినవారు, భార్యాభర్తలిద్దరూ ఉద్యోగులైతే వీలైనంతవరకు సమీప ప్రాంతాల్లో వారిని నియమించాలి. వీరందరికీ >>2



## మర్రిపాడు జాతీయ రహదారి పై భారీగా నగదు పట్టివేత

2లో



## ముగ్గురి ప్రాణం తీసిన కారు

### బంగారుపాళ్యం మండలంలో దుర్ఘటన

**బంగారుపాళ్యం, జూన్ 13 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం చెన్నై-బెంగళూరు జాతీయ రహదారి తిమ్మోజిపలిల్లి గ్రామ సమీపంలో శుక్రవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి చెందగా, నలురుగు గాయపడ్డారు. మృతుల్లో పలమనేరు పాతపేట ఆర్‌కె వీధికి చెందిన సయ్యద్ దిలీప్(54), బంగారుపాళ్యం మండలం తిమ్మోజిపల్లి గ్రామంకు చెందిన వి.రాజేంద్రనాయుడు(53), తిమ్మోజిపల్లి దళితవాడకు చెందిన సాదరయ్య(32)లు మృతి చెందాడు. అలాగే ఈ ప్రమాదంలో మరో నలురుగు గాయపడగా ఇందులో ఒకరి పరిస్థితి విషమంగా వుంది. బంగారుపాళ్యం సర్కిల్ ఇన్స్‌పెక్టర్ కత్తి శ్రీనివాసులు వెల్లడించిన వివరాల మేరకు పలమనేరు >>2

# నేతన్నలకు వేతనాలు పెంపు



### ప్రాసెసింగ్ ఛార్జీలు కూడా పెంచుతున్నాం: మంత్రి సవిత

**విజయవాడ జూన్ 13,ప్రభాతవార్తప్రతినిధి:** వేలాది మంది నేతన్నలకు లబ్దిచేకూర్చే విధంగా వేతనాలు, ప్రాసెసింగ్ చార్జీలను పెంచే కీలక నిర్ణయాన్ని ప్రభుత్వం తీసుకున్నట్లు రాష్ట్ర బి.సి., ఇ.డబ్ల్యు.ఎస్. సంక్షేమం, చేనేత మరియు టెక్స్‌టైల్స్ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయం పబ్లిసిటీ సెల్లో ఆమె పాత్రికేయులతో మాట్లాడుతూ సాంప్రదాయ చేనేత రంగాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ కీలక నిర్ణయాన్ని తీసుకోవడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో దాదాపుగా 1,036 చేనేత సహకార సంఘాలున్నాయని, వాటిలో 89 వేల మగ్గం నేత కార్మికులు ఉన్నారన్నారు. వీరందరికీ ఆర్థికంగా ఊతం ఇచ్చే విధంగా, వారి జీవనోపాధి మెరుగుపడే విధంగా వేతనాలు, ప్రాసెసింగ్ ఛార్జీలను గణనీయంగా పెంచడం జరిగిందన్నారు. ఆప్కోకు ఉత్పత్తులను సరఫరా చేసే ప్రాథమిక చేనేత కార్మికుల సహకార సంఘాలు కింద పనిచేసే నేత కార్మికులకు వేతనాలు,ఛార్జీల పెంపు వర్తిస్తుందన్నారు. బ్లీచింగ్ ఛార్జీలు బండిల్‌కు రూ.129 నుంచి రూ.148లకు (15 ), డైయింగ్ ఛార్జీలు బండిల్‌కు రూ.362 నుంచి రూ.434లకు (20 ), బెడ్‌షీట్ నేత మజూరి రూ.83 నుంచి రూ.100లకు (20 ) టవల్ నేత మజూరి రూ.31 నుంచి రూ.40లకు (30 ) పెంచడం జరిగిందని ఆమె తెలిపారు. ఫలితంగా ఒక్కో నేతన్నకు నెలకు అదనంగా రూ.3 వేల ఆదాయం రానున్నదన్నారు. ఈ విధంగా వేతనాలు, ప్రాసెసింగ్ ఛార్జీల పెంపుదలతో నేతన్నలకు ఆర్థిక భరోసా కలగడమే కాకుండా నేతన్నల సంక్షేమం, అభివృద్ధిపై కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందన్నారు. దేశం,రాష్ట్రంలోను గ్రామీణ ఉపాధిలో >>2




విమాన ప్రమాదంలో మరణించిన మాజీ సిఎం రూపానీ కుటుంబ సభ్యులను శుక్రవారం పరామర్శించిన ప్రధాని మోదీ. ఆసుపత్రిలో ఓ క్షతగాత్రుడిని పరామర్శిస్తున్న ప్రధాని మోదీ

# మాజీ సిఎం రూపానీ కుటుంబాన్ని పరామర్శించిన ప్రధాని మోదీ

**అహ్మదాబాద్,జూన్13:** అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాదంలో గుజరాత్ మాజీ సిఎం విజయ్ రూపానీ ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన కుటుంబాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శుక్రవారంపరామర్శించారు. భర్త మరణవార్త తెలుసుకున్న లండన్‌లో ఉన్న విజయ్ రూపానీ భార్య అంజలి రూపానీ శుక్రవారం ఉదయం అహ్మదాబాద్ చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన నివాసానికి వెళ్లిన ప్రధాని మోదీ.. రూపానీ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. లండన్‌లో ఉన్న కూతుర్ని కలిసేందుకు గుజరాత్ మాజీ సిఎం డ్రీమ్‌లైనర్ విమానం ఎక్కారు. గతవారమే ఆయన భార్య అంజలి రూపానీ లండన్ బయల్దేరి వెళ్లారు. అయితే కొన్ని పనుల కారణంగా విజయ్ రూపానీ ఇండియాలోనే ఉండాల్సి వచ్చింది. పనులు ముగించుకొని విజయ్ రూపానీ కూడా గురువారం లండన్ వెళ్తున్న ఎయిర్ ఇండియా ఫ్లైట్ ఎక్కారు. విమానం టేకాఫ్ అయిన నిమిషాల వ్యవధిలోనే అది కూలిపోయింది. ఈ ఘటనలో విజయ్ రూపానీ ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు ప్రకటించిన సంగతి తెలిసిందే. కుటుంబాన్ని కలిసేందుకని విమానం ఎక్కిన విజయ్‌రూపానీ మృత్యువు ఒక్కసారిగా కబళించడంతో ఆ కుటుంబం విషాదంలో మునిగిపోయింది. 2016 ఆగస్టు నుంచి 2021 సెప్టెంబర్ వరకు గుజరాత్ సీఎంగా రూపానీ బాధ్యతలు నిర్వర్తించారు.

# విశ్వనగరంగా అమరావతి

>> నిర్మించాల్సి వస్తోంది. ప్రపంచబ్యాంకు, ఎఐఐబి నుండి రూ.15 వేల కోట్లు, హడ్కో నుండి 11 వేల కోట్లు, బ్యాంకుల కన్సార్టియం నుండి మరికొంత రుణాన్ని తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం దశలవారిగా రాజధాని పనులను చేపట్టడానికి కసరత్తు చేస్తోంది. తరచు సీఆర్డీఏ సమావేశాన్ని నిర్వహిస్తూ రాజధాని నిర్మాణ పనులుపై సమీక్షిస్తూ కీలక కార్యచరణ చేపడుతున్నారు.ఇప్పటికే అసెంబ్లీ, హైకోర్టు భవనాల టెండర్లకు ఆమోదం తెలిపిన అథారిటీ, ఎల్ వన్‌గా నిలిచిన సంస్థలకు లెటర్ ఆఫ్ యాక్సెప్టెన్స్ ఇచ్చేందుకు ఆమోదముద్ర వేసింది. అసెంబ్లీ బేస్‌మెంట్+ జీ+ 3+ వ్యూయింగ్ ప్లాట్ ఫాంలు + పనోరమిక్ వ్యూ (బిల్టప్ ఏరియా 11.22 లక్షల చదరపు అడుగులు, ఎత్తు 250 మీటర్లు) అసెంబ్లీ నిర్మాణానికి టెండర్లలో ఎల్ వన్‌గా నిలిచిన సంస్థకు లిఖిత ఇచ్చేందుకు అథారిటీ ఆమోదం తెలిపింది. హైకోర్టు బేస్‌మెంట్ + జీ + 7 అంతస్తుల్లో నిర్మాణం, బిల్టప్ ఏరియా 20.32 లక్షల చదరపు అడుగులు ఎత్తు 55 మీటర్లు కాగా, ఎల్ వన్‌గా నిలిచిన సంస్థకు ఎల్‌ఓఏ ఇచ్చేందుకు ఆమోదం తెలిపింది. అసెంబ్లీ నిర్మాణ కాంట్రాక్టును 617 కోట్లతో ఎల్ అండ్ టీ, హైకోర్టును 786 కోట్లతో ఎన్‌సీసీ సంస్థలు దక్కించుకున్నాయి .ఈ నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఉండవల్లి నివాసంలో సీఆర్డీఏ అథారిటీ 49వ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు పలు అంశాలను ప్రస్తావించారు.సీఆర్డీఏ సమావేశంలో గత నిర్ణయాలు,వాటి కార్యచరణ ఇతరంశాలపై అధికారులనుంచి సమాచారం తెలుసుకున్నారు.ఈ సందర్భంలో గ్రీన్ అండ్ బ్లూ సిటీ నిర్మాణంపై నిపుణులతో మాట్లాడామని మంత్రి నారాయణ ముఖ్యమంత్రి చంద్రబాబుకు వివరించారు. ఉత్తరప్రదేశ్ పర్యటనలో రివర్ బండ్, సాలిడ్ వేస్ట్ ప్లాంట్‌లు ఎలా ఉన్నాయనేది అధ్యయనం చేశామని అన్నారు. యూపీ అధికారులు ఏపీకి వచ్చి సాలిడ్ వేస్ట్ ప్లాంట్‌లపై అధ్యయనం చేయనున్నారని మంత్రి నారాయణ తెలిపారు. గ్రీన్ అండ్ బ్లూ సిటీ నిర్మాణంపై నిపుణులతో చర్చించినట్లు వివరించారు. ఇంకా యూపీ పర్యటనలో ఘనవ్యర్థాల నిర్వహణపై పలు అంశాలు చూశాము. వారు మన రాష్ట్రానికి వచ్చి ప్లాంట్లు స్టడీ చేస్తామని యూపీ అధికారులు చెప్పారు సీడ్ యాక్సెస్ రోడ్డును హైవే16తో కలిపేందుకు టెండర్ పిలవాలని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.1,450 ఎకరాల్లో వసతులకు రూ.1,052 కోట్లతో టెండర్లకు ఆమోదించారు.ఇక ఇప్పటికే ప్రభుత్వం భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని అమరావతికి చుట్టు పక్కల ఉన్న ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల్లో పలుచోట్ల వినోద, క్రీడలు, తదితర వాటికి హబ్‌లుగా తీర్చిదిద్దేందుకు సీఆర్డీఏ సన్నద్ధమవుతోంది. ఎక్కువ విస్తీర్ణంలో అటవీ భూములు తీసుకునేందుకు సీఆర్డీఏ ప్రయత్నాలను ప్రారంభించింది. మళ్లింపు (డైవర్షన్) విధానంలో ఈ భూములను తీసుకుని ఇతర ప్రాంతాల్లో ఇంతే విస్తీర్ణంలో బదలాయించేందుకు దృష్టి సారించిందన్న విషయం సమావేశంలో ప్రస్తావనకు వచ్చింది. రాజధాని ప్రాంతంలోని వివిధ అటవీ బ్లాక్‌లలో పలు కార్యకలాపాలు చేపట్టేందుకు సీఆర్డీఏ నిర్ణయించింది. ఉమ్మడి జిల్లాల్లో సుమారు 10,357 ఎకరాల అటవీ భూమి ఇతర అవసరాల రీత్యా మళ్లించనున్నారు. డీనోటిఫికేషన్ కంటే డైవర్షన్ విధానం మేలన్న నిర్ణయానికి వచ్చారు. దీని కోసం సీఆర్డీఏ అధికారులు ఏలూరు, గుంటూరు, పల్నాడు, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల అటవీ అధికారుల నుంచి వివరాలను తీసుకున్నారు. ఎన్టీఆర్ జిల్లాలోని గుడిమెట్ల, కొత్తూరు, చంద్రగూడెం, దాసుళ్లపాలెం, టి.గన్నవరం,తోలుకోడు, వెల్వడం, కొండపల్లి, జంగాలపల్లి. కృష్ణా జిల్లోలోని మెట్లపల్లి, ఏలూరు జిల్లాలోని కాత్రేనిపాడు, వట్టిగుడిపాడు నుంచి 5,090.52 ఎకరాలు తీసుకోనున్నారు. గుంటూరు, పల్నాడులో కర్లపూడి, కొండవీడు, మోతడక, నిడుముక్కల, పెదమద్దూరు, వెంకటాయపాలెం ఎక్స్‌టెన్షన్1, 4, 5, 7, 8 బ్లాక్‌ల్లో 5,267.28 ఎకరాల భూమి అవసరమని అధికారులు గుర్తించారు. ఈ భూములకు సంబంధించి గతంలో సర్వే చేసిన వివరాలు, పటాలను సీఆర్డీఏ అధికారులు తీసుకున్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సురేష కుమార్ తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

# సొంత మండలాల్లో పోస్టింగ్ లేదు..

>> రిక్వెస్ట్ ట్రాన్స్‌ఫర్లుగా పరిగణించి భత్యాలు వర్తింపచేయాలి. +ఐటీడీఏల్లో మొదట ఖాళీలు నింపాలి.అంతర్గత వెనుకబడిప ప్రాంతాల్లో ఖాళీల భర్తీకి ప్రాధాన్యమివ్వాలి.ఐటీడీఏ ప్రాంతాల నుంచి బదిలీ అయిన వారి స్థానంలోకి వేరొకరు వచ్చి చేరాకే రిలీవ్ చేయాలి.హేతుబద్ధీకరణ,బదిలీలు ఒకేసారి జరుగుతాయి.గ్రామ,వార్డు సచివాలయాల ఉద్యోగుల హేతుబద్దీకరణ,బదిలీలను ప్రభుత్వం ఒకేసారి చేపట్టింది. హేతుబద్ధీకరణకు సంబంధించిన జీవోలు (నంబర్లు 1,3,4) అనుసరించి బదిలీలు చేయాలని కలెక్టర్లకు సూచించింది. జనాభా పరంగా సచివాలయాలను ప్రభుత్వం పలు కేటగిరిలుగా విభజించింది. 'ఏ' కేటగిరి సచివాలయాల్లో ఆరుగురు,'బీ'లో ఏడుగురు,'సి'సీలో ఎనిమిది మంది ఉద్యోగులను ఉంచాలని సూచించింది. జనాభా పరంగా సచివాలయాలను ప్రభుత్వం పలు కేటగిరిలుగా విభజించింది. 'ఏ' కేటగిరి సచివాలయాల్లో ఆరుగురు,'బీ'లో ఏడుగురు,'సీ'లో ఎనిమిది మంది ఉద్యోగులను ఉంచాలని నిర్ణయించింది. వీరికి స్పెసిఫిక్ పర్పస్ (టెక్నికల్),జనరల్ పర్పస్ ఫంక్షనరీలుగా గుర్తించింది. ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలను బదిలీల్లో కలెక్టర్లు పాటించనున్నారు. హేతుబద్దీకరణ,బదిలీల ప్రక్రియ పూర్తయ్యాక సచివాలయాల్లో మిగులు ఉద్యోగులను ఇతర ప్రభుత్వ శాఖలకు డిప్యుటేషన్‌లపై పంపనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 13 వేల నుండి 15 వేల మంది మిగులు ఉద్యోగులు ఉంటారని అంచనా. వీరందర్నీ ప్రస్తుతానికి అవే సచివాలయాల్లో కొనసాగిస్తారు. ఇతర ప్రభుత్వ శాఖల్లో అవసరాల మేరకు వీరిని దశలవారీగా డిప్యుటేషన్లపై పంపాలని నిర్ణయించారు. గత వైకాపా ప్రభుత్వం ఒక్కో సచివాలయంలో 8 నుండి 12 ఉద్యోగులను నియమించింది. హేతు బద్ధీకరణలో ఆ సంఖ్యను 6 నుండి 8కి కూటమి ప్రభుత్వం తగ్గించింది.

## తుని మున్సిపాలిటీలో 26లక్షల నగదు గోల్‌మాల్
# జూనియర్ అసిస్టెంట్ సస్పెన్షన్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో జూన్ 13 ప్రభాతవార్త:** తుని మున్సిపాలిటీలో 26 లక్షల నగదు గోల్మాల్ ఘటన వెలుగు చూసింది. ఈ గోల్మాల్ వ్యవహారంలో మున్సిపల్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులను నిర్వహిస్తున్న ఎం. సునీత నిధులను దుర్వినియోగం చేసినట్లు వచ్చిన ఆరోపణపై మున్సిపల్ కమిషనర్ ఎ.వెంకట్రావు ఆమెను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వివిధ భాగాలలో పన్నుల రూపంలో వసులైన నగదుతో పాటు, చిట్టా వసూళ్లను సైతం సునీత బ్యాంకులో పిడిఖాతాలలో జమ చేయాల్సి ఉండగా, గత ఏడాది డిసెంబర్ 10వ తేదీ నుండి ఈ ఏడాది ఫిబ్రవరి 6వతేదీ వరకు జమైన సొమ్మును 26లక్షల 20వేల 75 రూపాయల నగదును జమ చేయకుండా తప్పుడు లెక్కలతో బురిడీ కొట్టించినట్లుగా తేలింది. ఎట్టకేలకు ఉన్నతాధికారులు రంగంలోకి దిగి రికార్డులను క్షుణంగా పరిశీలించగా నిధులు గోల్‌మాల్ వ్యవహారం బయటపడినట్లు మున్సిపల్ ఆఫీస్ వర్గాలు గుసగుసలాడుకుంటున్నాయి. ఈ వ్యవహారంపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు.పురపాలక శాఖ ఆర్డి నాగ నరసింహారావు ఆదేశాలతో అధికారుల బృందం గోల్ మాల్ ఘటనపై దర్యాప్తు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

# మర్రిపాడు జాతీయ రహదారి పై భారీగా నగదు పట్టివేత

**మర్రిపాడు (నెల్లూరు), జూన్ 13, ప్రభాతవార్త :** మండలంలోని జిల్లా సరిహద్దు వద్ద గుర్తుతెలియని కారు కలకలం స్థానికుల సమాచారంతో బాట సింగనపల్లి సమీపంలోని జాతీయ రహదారిపై MP 09 ZJ 1076 రిజిస్ట్రేషన్ కియా కారును స్వాధీన పరుచుకున్న పోలీసులు కారులో భారీ ఎత్తున నగదు తరలిస్తూకారు వదిలి నగదుతో పరారైన డ్రైవర్,మరో వ్యక్తి గుజరాత్ కు చెందిన ఓ వ్యాపార వేత్త ఇచ్చిన పిర్యాదుతుతో రంగంలోకి దిగిన పోలీసులు నలుగురు అనుమానితులను అదుపులోకి తీసుకుని రహస్యంగా విచారిస్తున్నట్లు సమాచారం ఈ ఘటనతో ఒక్క సారిగా యాక్టివ్ అయిన జిల్లా పోలీసు యంత్రాంగం మర్రిపాడు (మం) బాటా సింగనపల్లి సమయపంలో 565 జాతీయ రహదారిపై నిన్న ఉదయం నుండి ఆగి ఉన్న కారు. స్థానికుల సమాచారంతో సంఘటన స్థలానికి చేరుకొని కారును పరిశీలించి అనుమానాస్పద కారుగా గుర్తించి పోలీసు స్టేషన్‌కు తరలించారు. మధ్యప్రదేశ్ రాష్ట్ర రిజిస్ట్రేషన్‌గా గుర్తించిన పోలీసులు కారులో భారీగా నగదు తరలించినట్లు సమాచారం రావడంతో పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. కారు వదిలేసి పారిపోయిన నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు స్టేషన్‌కు తరలించారు. పోలీసులు నిందితుల నుండి భారీగా నగదును స్వాధీనం చేసుకున్నట్లు అనుమానం. వివరాలను పోలీసులు గోప్యంగా ఉంచారు.

# కేంద్ర సర్వీసులకు ఇద్దరు సీనియర్ ఐఎఎస్ అధికారులు

**విజయవాడ,జూన్13,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రానికి చెందిన ఇద్దరు సీనియర్ ఐఏఎస్ అధికారులు కేంద్ర సర్వీసులకు వెళ్తున్నారు. 2010 బ్యాచ్‌కు చెందిన ఆర్థిక శాఖలో అదనపు కార్యదర్శిగా ఉన్న జె. నివాస్‌ను జనగణన కార్యకలాపాల డైరెక్టర్‌గా నియమితులయ్యారు. అలాగే 2011 బ్యాచ్ కు చెందిన రిజిస్ట్రేషన్ స్టాంపుల శాఖ ఐజీగా ఉన్న ఎం. హరి నారాయణన్, ఢిల్లీలోని తాగునీరు, పారిశుద్ధ్య శాఖలో డైరెక్టర్‌గా నియమితులయ్యారు. వీరు ఇరువురినీ వెంటనే రిలీవ్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత శాఖలకు ఆదేశాలు జారీ చేసింది. జె. నివాస్ వెళ్లడంతో ఖాళీ అయిన ఆర్థిక శాఖ అదనపు కార్యదర్శి నియామకానికి చర్యలు తీసుకోవాలని ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శిని సీఎస్ విజయానంద్ ఆదేశించారు. ప్రస్తుతం వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్‌గా ఉన్న వీరపాండియన్‌కు రిజిస్ట్రేషన్ స్టాంపుల శాఖ ఐజీగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ సీఎస్ విజయానంద్ ఆదేశాలిచ్చారు.

# మరో నాలుగురోజులు భారీ వర్షాలు

**విజయవాడ,జూన్13,ప్రభాతవార్తప్రతినిధి:** ఉత్తర కోస్తాంధ్రను ఆనుకుని ఉన్న దక్షిణ ఒడిషా మీదుగా సముద్ర మట్టానికి 5.8 కిలో మీటర్ల ఎత్తు వరకూ ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని విపత్తల నిర్వహణ సంస్థ తెలిపింది. దీని నుంచి ఛత్తీస్‌గఢ్, మరాఠ్వాడ, ఇంటీరియల్ కర్ణాటక వరకూ ద్రోణి విస్తరించి ఉందని ఒక ప్రకటనలో పేర్కొంది. వీటి ప్రభావంతో రానున్న నాలుగు రోజులు రాష్ట్రంలో అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. శుక్రవారం ఎన్టీఆర్ ,పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, కృష్ణా,గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నంద్యాల, అనంతపురం జిల్లాల్లో కొన్ని చోట్ల పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని సంస్థ పేర్కొంది. మిగిలిన జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. శనివారం.. అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, కాకినాడ, బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాల్లో కొన్ని చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడిచింది. పార్వతీపురం మన్యం, విశాఖ పట్నం, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్‌టిఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నంద్యాల, వైఎస్ఆర్ కడప జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.

## 16 కల్లా ఉపాధ్యాయుల బదిలీ

>> మంది పిల్లలు ఉన్న తల్లిదండ్రులు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తూ వీడి యోలు, స్క్రీన్ షాట్ మెసేజ్‌లు పెడుతున్నారని తెలిపారు. తల్లి దండ్రుల ఫీడ్ బ్యాక్ చాలా ఆనందం కలిగిస్తోందన్నారు. గతంలో పని చేసిన విద్యాశాఖ మంత్రికి కనీసం బేసిక్స్ తెలియవు. యూడైస్‌లో ప్రీప్రైమరీ, ఎల్ కేజీ, యూకేజీ పిల్లలు ఉంటారు. ఈ సిస్టమ్ వారికి వర్తించదు. గత ప్రభుత్వం (గ్రాస్ ఎన్ రోల్ మెంట్ రేషియో(జీఈఆర్) చూపించేందుకు 18ఏళ్ల కంటే ఎక్కువ వయసున్న వారిని తీసుకువచ్చి ఏకంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువు తున్నారని వారిని ఎన్‌రోల్ చేయడం జరిగింది. పక్క రాష్ట్రంలో చదువుతున్న పిల్లలను తీసుకువచ్చి ఆంధ్ర రాష్ట్రంలో చదువు తున్నారని చూపించడం జరిగింది. నా వద్ద అన్ని ఆధారాలు ఉన్నాయి. విద్యార్థులను డ్రాప్ బాక్స్‌లో పెట్టారు. మొత్తం పరిశీలిస్తే దొంగలెక్కలు ఉన్నాయని తేలింది. ఒక విద్యాశాఖ మంత్రికి ఎంత మంది పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నారో తెలుసుకునేందుకు నాకు వంద రోజులు పట్టింది. గతంలో విద్యాశాఖను ఏవిధంగా నడిపించారో నాకు తెలియదు. ఏదో నెంబర్లు ఉన్నా యంటే వారెందుకు అమ్మఒడి ఇవ్వలేదు? అర్హులు ఎంతమంది ఉన్నారో వారందరికీ ఇచ్చేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. మొత్తం లిస్ట్ జీఎస్ డబ్ల్యూఎస్‌లో పెడతాం.సాయం అందకపోతే ఎందుకు రాలేదో మనమిత్రకు వెళ్లి తెలుసుకో వచ్చు. కరెక్ట్ చేసుకునే అవకాశం కల్పిస్తున్నామని అన్నారు.

## ముగ్గురి ప్రాణం తీసిన కారు

>> పాతపేటకు చెందిన సయ్యద్ దిలీప్‌కు శుక్రవారం ఉదయం గుండెపోటు రావడంతో అతని అల్లుడు సయ్యద్ అలీ తన కారులో చికిత్స నిమిత్తం చిత్తూరుకు పయనమయ్యాడు. ఆ సమయంలో వీరితో పాటు సయ్యద్ దిలీప్ భార్య ముబినా, కుమార్తె ఫాతిమా, మనుమరాలు సహద్‌లు బయలుదేరారు. చిత్తూరుకు వస్తున్న వీరి కారు అతివేగంగా తిమ్మోజిపల్లి వద్ద సర్వీసు రోడ్డు ప్రక్కన నిల్చోని వున్న రాజేంద్రనాయుడు, సాదరయ్యలను ఢీకొంది. ఆ సమయంలో కారును అదుపు చేయలేకపోవడంతో సమీప మామిడి తోటలోకి కారు దూసుకెళ్ళి పల్టీలు కొట్టింది. ఈ సంఘటనలో రాజేంద్రనాయుడు అక్కడికక్కడే మృతి చెందాడు. కారు వెనుక సీటులో సయ్యద్ దిలీప్ సైతం మృత్యువాత పడ్డాడు. తీవ్రంగా గాయపడిన సాదరయ్య, ముబినా, ఫాతిమా, సహద్, సాహిద్ అలీలను చికిత్స నిమిత్తం 108 వాహనంలో బంగారుపాళ్యం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అనంతరం మెరుగైన వైద్యం కోసం చిత్తూరు ప్రభుత్వఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ సాదరయ్య మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్స్‌పెక్టర్ కత్తి శ్రీనివాసులు తెలిపారు.

# పెను విషాదం

>> నింపారు. ఆయన వెంట గుజరాత్ సిఎం భూపేంద్ర పటేల్, కేంద్ర విమానయాన మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, రాష్ట్రహోంమంత్రి హర్షసంఘవి తదితరులు ఉన్నారు. ఇది ఊహించని పెను విషాదమని, బాధిత కుటుంబాల బాధను తాను అర్థంచేసుకోగలనంటూ విచారం వ్యక్తంచేసారు. ఆప్తులను కోల్పోయిన బాధ దీర్ఘకాలం వెంటాడుతుందని, ఆ వేదనను మాటల్లో చెప్పలేమన్నారు. విషాద సమయంలో తన ఆలోచనలన్నీ బాధిత కుటుంబాలగురించేనన్నారు. ఆ తర్వాత అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టులో మోడీ ప్రమాదంపై సమీక్ష నిర్వహించారు. ఇదేరోజు ఎయిరిండియా ఎండి సిఇఒ క్యాంప్‌బెల్ విల్సన్‌కూడా ప్రమాదస్థలాన్ని సందర్శించి ప్రమాదం తీరును పరిశీలించారు. ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శించారు. బ్రిటిష్ హైకమిషన్ అధికారులు కూడా అహ్మదాబాద్‌కు చేరుకుని సమీక్షచేసారు. మరోవైపు ప్రమాదస్థలంలో జాగిలాల సాయంతో మృతదేహాలను గుర్తించి వెలికితీసేపనిలో సిబ్బంది నిమగ్నం అయ్యారు.

**ఎలా బతికానోకూడా తెలియదు..మోడీకి బాధితుడి వివరణ:** కాగా చికిత్సపొందుతున్న విశ్వాస్‌కుమార్‌తో మోడీ మాట్లాడారు. నమ్మలేకుండా ఉందని, ఎలా బతికానో కూడా తెలియడంలేదని చెప్పాడు. విమానంలో 11ఎ సీటులోక ఊర్చున్న రమేష్ ఎమర్జెన్సీ విండోనుంచి దూకి ప్రాణాలు రక్షించుకున్నారంటూ తొలుత పోలీసులు చెప్పారు. ఆతని సోదరుడు ధీరేంద్ర సోమ్‌భాయ్‌కూడా అదే స్టేట్‌మెంట్ ఇచ్చారు. అయితే రమేష్ మాత్రం జరిగింది అదికాదని స్పష్టతఇచ్చారు. అంతా క్షణాల్లో జరిగిపోయిందని, తమ విమానం నేలకూలుతుందన్న విషయం తనకు అర్థమయిందని, ఆవెంటనే విమానం కిందకువచ్చి ముక్కలయి పేలిపోయిందని ప్రమాదక్షణాలు గుర్తుచేసుకున్నాడు.38 ఏళ్ల బ్రిటిష్ ఇండియన్ అయిన రమేష్ అద్భుతం జరిగిందని ప్రమాద సమయంలో విమానం రెండుముక్కలయిందని,తనసీటు ఎగిరి కొంచెం దూరంలోపడిపోయిందని ఈక్రమంలోనే తనకు గాయాలయ్యాయని చివరకు ప్రాణాలతో బయటపడ్డానని రమేష్ ప్రధానికి వివరించారు.

# దొరికిన బ్లాక్ బాక్స్

>> అధికారులు విశ్లేషిస్తున్నారు. ఇప్పుడు బ్లాక్ బాక్స్ లభ్యం కావడంతో ప్రమాదానికి ఖచ్చిత మైన కారణాలు తెలిసే అవకాశం ఉంది. విమాన ప్రమాదాల్లో బ్లాక్ బాక్స్ కీలకం అవు తుంది. ఇది ఆరెంజ్ కలర్‌లో ఉంటుంది. విమానం, హెలికాప్టర్ల ప్రమాదం జరిగేకంటే కనీసం రెండు గంటల ముందు ఏం జరిగిందన్న వివరాలను ఈ బ్లాక్‌బాక్స్ స్టోర్ చేసుకుంటుంది. విమానాలు క్రాష్ అయినా ఇందులోని సమా చారం తొలగిపోదు. ప్రమాదానికి గల కారణం, ప్రమాదానికి ముందు ఏం జరిగింది.. తదితర సమాచారం అంతా ఈ బ్లాక్ బాక్సులో నిక్షిప్తమై ఉంటుంది. ఈ సమాచారం ద్వారా ప్రమాదానికి గల కారణాలను విశ్లేషిస్తారు.

# బోయింగ్ డ్రీమ్‌లైనర్లు నిలిపివేసే యోచన

**న్యూఢిల్లీ:** అహ్మదాబాద్ ఎయిరిండియా విమాన ప్రమాద దుర్ఘటన నేపథ్యంలో కేంద్రం కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. భద్రతా సమీక్ష జరిపేంత వరకూ బోయింగ్ డ్రీమ్‌లైనర్ 787 విమానాలను తాత్కాలికంగా నిలిపివేయాలని భావిస్తున్నట్లు సమాచారం. ఇందు కోసం భారత్, అమెరికా ఏజెన్సీల మధ్య సంప్రదింపులు జరుగుతున్నట్టు అధికార వర్గాలు తెలిపాయి. అహ్మదాబాద్ దుర్ఘటనపై ప్రస్తుతం దర్యాప్తు జరుగుతున్నందున అది పూర్తి కాగానే 7878 విమాన సేవలు కొనసాగించాలా, వద్దా? అనే దానిపై కేంద్రం ఒక నిర్ణయం తీసుకుంటుందని తెలుస్తోంది. అహ్మదాబాద్‌లో గురువారం బోయింగ్ 7878 విమానం కుప్పకూలిన ఘటనలో విమానంలోని 242 మంది ప్రయాణికుల్లో 241 మంది మృతిచెందగా, ఒక్కరు మాత్రమే ప్రాణాలతో బయటపడ్డారు. మధ్యాహ్నం 1.30 గంటలకు టేకాఫ్ అయిన వెంటనే అనూహ్యంగా బీజే మెడికల్‌కాలేజీ డాక్టర్ల రెజిడెన్షియల్ క్వార్టర్‌లోకి విమానం దూసుకుపోయింది. ఆ తర్వాత మంటల్లో చిక్కుకుంది. ఇంజన్లలో ముందుకు లాగే శక్తి కోల్పోవడం, పక్షి ఢీకొనడం వంటివి విమానం కూలిపోవడానికి కారణం కావచ్చని అనుమానిస్తున్నారు. బోయింగ్ డ్రీమ్‌లైనర్ 787 విమానం అత్యాధునిక నేవిగేషన్ వ్యవస్థలు కలిగి ఉండి ఇంధనాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకుంటుందనే పేరుంది. 2011 అక్టోబర్‌లో ఈ డ్రైమ్‌లైనర్ సేవలు మొదలైనప్పటి నుంచి గత 14 ఏళ్లలో 100 కోట్ల మంది ప్రయాణికులను సురక్షితంగా చేరవేసిందని, ఏవియేషన్ చరిత్రలో ఏ డ్రీమ్‌లైనర్ కూడా ఇంత వేగంగా రికార్డు సాధించలేదని బోయింగ్ వెబ్‌సైట్ చెబుతోంది. ఈ మోడల్ ప్రవేశపెట్టినప్పటి నుంచి 2,500 వరకూ 787 ల అమ్మకాలను బోయింగ్ జరుపగా, ఎయిర్ ఇండియా 47 విమానాలను కొనుగోలుచేసింది. కాగా, అహ్మదాబాద్‌లో విమానంకుప్పకూలిన ఘటనపై ఉన్నత స్థాయి దర్యాప్తునకు కేంద్రం ఆదేశించినట్టు పౌరవిమానయానమంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు.

## గాయపడిన మరో ఐదుగురు మెడికోల మృతి

**న్యూఢిల్లీ:** అహ్మదాబాద్‌లో గురువారం ఘోర విమాన ప్రమాదం చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. ఈ దుర్ఘటనలో విమానంలో ప్రయాణిస్తున్న 241 మందితో పాటు, విమానంకూలిన ప్రదేశంలోని నివాస భవ నాల్లో ఉన్న ఐదుగురు పౌరులుకూడా మరణించారు. ఈ విషాద ఘటనపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర విచారం వ్యక్తంచేశారు. భారత్‌కు ఈ క్లిష్ట సమయంలో అండగా నిలుస్తామని, అవసరమైన సహాయం అందించేందుకు అమె రికా సిద్ధంగా ఉందని ఆయన ప్రకటించారు. విమాన శకలాలు, కాలిపోయిన వస్తువులు ఘటనా స్థలంలో చెల్లాచెదురుగా పడి ఉన్నాయి. ఇప్పటికే జిజె వైద్యకళాశాల హాస్టల్‌భవనంపై పడటంతో సీనియర్‌డాక్టర్లు, రెసిడెంట్ డాక్టర్లు పలువురు మృతిచెందారు. ముందురోజు 20 మందికి పైగా మృతిచెందగా శుక్రవారం తాజాగా మరో ఐదుగురు మృతిచెందారని అధికారులు ధృవీకరించారు.

# నేతన్నలకు వేతనాలు పెంపు

>>వ్యవసాయం తర్వాత చేనేత రంగంపైనే ఎక్కువ మంది ఆధారపడి ఉన్నారన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం నేతన్నల సంక్షేమానికి పెద్ద పీఠ వేయడం జరిగిందన్నారు. అధికారంలోకి రాగానే నేతన్నలకు చేదోడుగా ఉండేందుకై ఎగ్జిబిషన్లు, విక్రయదారులు, కొనుగోలు దారుల సమావేశాలు నిర్వహించడం జరిగిందని, ఆధునిక డిజైన్లపై నేతన్నలకు శిక్షణ కార్యక్రమాలను కూడా నిర్వహించడం జరిగిందని ఆమె తెలిపారు. అదే విధంగా ఎన్నికల సమయంలో చేనేతలకు 50 సంవత్సరాలకే ఫించను ఇస్తామని ఇచ్చిన హామీని నిలపెట్టుకోవడం జరిగిందని, ప్రతి నెలా రూ.4 వేల చొప్పున దాదాపు 92,274 మంది నేతన్నలకు ఫించను అందజేయడం జరుగుచున్నదన్నారు. నేతన్న మగ్గాలకు ఉచితంగా విద్యుత్ను అందజేయడం జరుగుచున్నదని, మర మగ్గాలకు 500 యూనిట్లు, చేతి మగ్గాలకు 200 యూనిట్లు, పవర్ లూమ్‌లకు 500 యూనిట్లు ఉచితంగా అందజేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. గృహ నిర్మాణ పథకం క్రింద కూడా నేతన్నలకు రూ.50 వేలు అదనంగా అందజేయడం జరుగుచున్నదన్నారు.

**చేనేత, హస్తకళల నూతన డిజైన్ల పోటీలు:**.రాష్ట్రంలోని నేత కార్మికులతో పాటు హస్తకళాకారుల ప్రతిభను వెలికితీసే ఉద్దేశంతో నూతన డిజైన్ల కోసం పోటీలు నిర్వహించబోతున్నామని మంత్రి తెలిపారు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్ ఆంధ్రప్రదేశ్ సహకారంతో ఆప్కో, లేపాక్షి ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ నెల 17 నుంచి 30 రోజుల పాటు నూతన డిజైన్లను కళాకారుల నుంచి స్వీకరిస్తున్నామన్నారు. పలు కేటగిరీల్లో ఉత్తమ డిజైన్లను ఎంపిక చేసి విజేతలకు రూ.5 లక్షల నగదు బహుమతులు అందజేయనున్నామని ఆమె తెలిపారు.

**నాయీ బ్రాహ్మణుల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం :** నాయీ బ్రాహ్మణుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత స్పష్టం చేశారు. గురువారం తాడేపల్లిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి సవితను నాయీ బ్రహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ రుద్ర కోటి సదాశివం కలిసి పలుసమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ,నాయీ బ్రాహ్మణుల అభివృద్ధికి సీఎం చంద్రబాబు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. రూ.1000కోట్లతో ఆదరణ పథకం పునరుద్ధరించామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 80% రాయితీతో రైతులకు డ్రోన్లు

>> మనుషులతో అయితే 100 లీటర్ల దాకా పడుతుంది. డ్రోన్ నేరుగా మొక్క మీదకు స్ప్రే చేస్తుంది. దీనివల్ల మందు వృథా కాదు. మనుషులు చల్లితే వృథా ఎక్కువగా ఉంటుంది. డ్రోన్‌తో మందు పిచికారీ చేస్తే ఎకరాకు రూ.350వసూలు చేస్తారు. అదే మనుషులైతే ఇద్దరు కూలీలు అవసరమవుతారు. రైతులకు ఇచ్చే డ్రోన్ 12లీటర్ల ట్యాంకుతో కలిపి దాని బరువు 29 కేజీలు. ఈ డ్రోన్‌తో రోజుకు 10 ఎకరాల్లో మందు పిచికారీ చేయగలదు.డ్రోన్‌తో మందులు స్ప్రేచేయిస్తే ఆరోగ్య సమస్యరావు.మనుషుల చల్లితే ముక్కు,నోట్లోకి మందువెళ్ళి,దీర్ఘకాలం లోపల వ్యాధులకు గురయ్యే ప్రమాదం ఉంది. ఊపిరితిత్తులు, శ్వాసకోశ,జీర్ణాశయ వ్యాధులు సోకే అవకాశం ఉందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

# ప్రమాదస్థలంలో చెక్కుచెదరని 'భగవద్గీత' పుస్తకం లభ్యం!



**అహ్మదాబాద్,జూన్ 13:** గుజరాత్‌లో ఏవియేషన్ చరిత్రలోనే కనీవినీ ఎరుగని విధంగా జరిగిన బోయింగ్ ప్రమాదంలో మొత్తం భస్మీపటలం అయినప్పటికీ ఆ ప్రమాద స్థలంలో ఒక భగవద్గీత పుస్తకం మాత్రం చెక్కుచెదరకుండా నిలిచింది. ఈ పవిత్ర గ్రంథం చెక్కు చెదరకుండా ఉండడం, లోపలి పేజీలుకూడా కాలిపోకుండా సురక్షితంగా నిలవడంపై అందరూ ఆశ్చర్యపోతున్నారు. ప్రస్తుతం ఆన్‌లైన్‌లో విస్తృతంగా ఈ దృశ్యం వైరల్ అవుతోంది. ప్రమాదస్థలంలో గాలిస్తున్న సిబ్బంది ఒకరు గీత పుస్తకం పేజీలను తిప్పి చూపిస్తున్నారు. ఈసంఘటన గీత సందేశం యొక్క శాశ్వత పవిత్రతను సూచిస్తున్నదని, కష్టసమయాల్లో అర్థంచేసుకునేందుకు కష్టాల్లో ఉన్న వారు గీత పారాయణం చేస్తారని నెటిజన్లు విస్తృతంగా స్పందించారు. హిందూ తత్వశాస్త్రంలో భగవద్గీతకు కేంద్రస్థానం ఉంది. విధి నైతికత జీవితం మరణం యొక్క స్వభావంపై ప్రతిబింబాలను అందిస్తుంది. ప్రమాదం సందర్భంలో కొంతమంది ఈ పుస్తకాన్ని చదువుకుని ఉంటారని తెలుస్తోంది. ఈవిడియో ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్‌పై షేర్‌చేసిన కొన్నినిమిషాలకే 5.77 లక్షలమంది చూసారు.

## వారం - వర్జ్యం

తేది : 14-06-2025, శనివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
జ్యేష్ఠ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు, కృష్ణ పక్షం
తదియ మ.3.44
ఉత్తరాషాఢ రా.12.20
వర్జ్యం తె.4.26-7.15
దు.తె.5.35-7.15
శుభసమయం :ఉ.5.15-5.45
రాహుకాలం – ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. కుటుంబంలో శుభ కార్యాల ప్రస్తావనవుంటుంది.

**వృషభం:** కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. ఉద్యోగులలో ఇంక్రిమెంట్లు పొందుతారు.

**మిథునం:** దీర్ఘకాలిక సమస్యల నుండి బయటపడతారు. మానసిక ప్రశాంతత పొందుతారు. ఆరోగ్యంపట్ల జాగ్రత్త అవసరం.

**కర్కాటకం :** బంధువులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు. కొత్త కార్యక్రమాలకు శ్రీకారంచుడతారు.

**సింహం:** కళా, రాజకీయ రంగాల వారు సన్మానాలు, సత్కారాలు పొందుతారు.

**కన్య :** దీర్ఘకాలిక కోర్టుకేసుల నుండి బయటపడతారు. వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు.

**తుల :** ప్రముఖులతో ముఖ్య విషయాలపై ఉత్తర ప్రత్యుత్తరాలు సాగిస్తారు. అనుకోని విధంగా డబ్బు చేతికందుతుంది.

**వృశ్చికం:** సోదరుల నుండి విలువైన సమాచారం అందుకొంటారు. గృహం, వాహనాల కొనుగోలు యత్నాలు నిదానంగా ఫలిస్తాయి.

**ధనుస్సు:** దీర్ఘకాలిక సమస్యల నుండి బయటపడతారు. రుణవత్తిడులు తొలుగుతాయి.

**మకరం:** ఆర్థికపరమైన ఇబ్బందులు తొలుగుతాయి. ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న అవకాశం మీ చెంతకువస్తుంది.

**కుంభం:** అన్ని పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్విఘ్నంగా జరుగుతాయి.

**మీనం :** వృత్తి, వ్యాపారాలలో ఆటుపోట్లు ఎదురై చికాకులు పెడతాయి. కీలక నిర్ణయాలలో తొందరపాటు వద్దు.

– శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## రాయలసీమ రైల్వే డివిజన్ పర్యటనకు దక్షిణ కోస్తా రైల్వే జీఎం సందీప్ మాధూర్



**గుంతకల్లు రైల్వే,జూన్ 13,ప్రభాతవార్త** నవ్యాంధ్రప్రదేశ్‌లో కొత్తగా ఏర్పాటు కానున్న దక్షిణ కోస్తా రైల్వే జోన్ తొలి జనరల్ మేనేజర్‌గా బాధ్యతలు చేపట్టిన సందీప్ మాధూర్ తన తొలి అధికారిక పర్యటనను రాయలసీమలోని గుంతకల్లు రైల్వే డివిజన్ నుండి శ్రీకారం చుట్టారు. ఈ నెల 15న ఆదివారం తెల్లవారుజామున 3.35గంటలకు విశాఖపట్నం నుంచి తిరుపతికు నెంబర్ 17481బిలాస్‌పూర్ ఎక్స్‌ప్రెస్ రైలులో బయలుదేరి తిరుపతికి రాత్రి 10.30గంటలకు చేరుకుంటారు. తిరుగు ప్రయాణంలో తిరుపతి నుంచి విజయవాడకు సోమవారం సాయంత్రం 5.15గంటలకు బెంగళూరు నుంచి కాకినాడ వెళ్లే నెంబర్ 17209శేషాద్రి ఎక్స్‌ప్రెస్ రైలులో బయలుదేరి విజయవాడ వెళతారు. ఈ నేపథ్యంలో ప్రపంచ ప్రఖ్యాత పుణ్యక్షేత్రమైన తిరుపతికి దక్షిణ కోస్తా రైల్వే జోన్ జీఎం పర్యటన ఖరారు కావడంతో గుంతకల్లు రైల్వే డివిజనల్ అధికార యంత్రాంగం తిరుపతిలో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిస్తున్న రైల్వే స్టేషన్ పనుల వివరాలతో పాటు గుంతకల్లు రైల్వే డివిజన్ భౌగోళిక స్వరూపం,సరిహద్దులు, డివిజన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను, మౌలిక సదుపాయాల కల్పన పనులను, సరుకు రవాణాకు సంబంధించిన లోడింగ్ పాయింట్లు, రైళ్ల రాకపోకల వివరాలు డివిజన్‌కు సంబంధించిన సమగ్ర సమాచార నివేదికను జనరల్ మేనేజర్ సందీప్ మాధూర్‌కు అందచేసే నిమిత్తం ప్రత్యేకంగా రూపొందిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.

# 20వేల నుండి లక్షదాటిన భక్తులు !



- వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్-3 నిర్మాణంతోనే వెలుపల క్యూలైన్ల నియంత్రణ

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** 1990వ సంవత్సరంవరకు రోజుకు 20వేలమంది భక్తులు మాత్రమే తిరుమలకు చేరుకునేవారు. ఇలా వచ్చిన వీరికందరికీ ఆలయంలోపల ఆనందనిలయంలో కొలువైన శ్రీవేంకటేశ్వరస్వామిని మరీ దగ్గరగా వీక్షించేలా కులశేఖరపడివరకు అనుమతించేవారు. 1992వ సంవత్సరంలో తిరుమలకు వచ్చే భక్తుల సంఖ్య రోజువారీగా 30వేలకు చేరింది. దీంతో అదే సంవత్సరం ఆలయం లోపల రాములవారిమేడవరకు (లఘుదర్శనం) మాత్రమే అనుమతించి దేవుని దర్శనం చేయించేవారు. ఇలా 2000వ సంవత్సరంలో ఈ రద్దీ కాస్త పెరిగి రోజుకు 60వేలమంది వరకు వచ్చేవారు. ఉన్న వైకుంఠమ్ 1 క్యూకాంప్లెక్స్ నిండిపోయి భక్తులు అసౌకర్యానికి గురయ్యేవారు. దీన్ని తెలుసుకున్న అప్పటి రాష్ట్రప్రభుత్వం, టిటిడి పాలకమండలి అదనంగా మరో వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ అవసరాన్ని గుర్తించింది. తిరుమలకు వచ్చే భక్తుల సంఖ్య మరింతగా పెరగడంతో 2000 సంవత్సరంలో వైకుంఠమ్ 2 కాంప్లెక్స్ నిర్మించి క్రౌడ్‌మేనేజ్ చేశారు. అక్కడ నుండి ప్రతి ఏటా తిరుమలేశుని దర్శనానికి వచ్చే భక్తుల సంఖ్య విపరీతంగా పెరిగింది. ప్రస్తుతం శ్రీవారి భక్తులు రోజువారీగా అనూహ్యంగా లక్షమంది దాటడంతో ఔటర్ రింగురోడ్డు శిలాతోరణంవరకు కిలోమీటర్ల క్యూలైన్లలో భక్తులు ఎండకు,వానకు,చలికి ఇబ్బందులు పడాల్సివస్తోంది. సాధారణ రోజుల్లోనే లక్షమందివరకు భక్తులు తిరుమలకు వస్తున్నారు. ఇక వారాంతం, ప్రత్యేక పర్వదినాలు, విశేషరోజుల్లో 1.50లక్షల మంది వరకు భక్తులు చేరుకుంటున్నారు. సాధారణరోజుల్లోనే లక్షమందివరకు భక్తులు కొండపైకి వస్తే వైకుంఠమ్ 1, వైకుంఠమ్ 2 క్యూకాంప్లెక్స్‌లలో 62కంపార్టుమెంట్లు నిండిపోతున్నాయి. ఒక్కోకంపార్టుమెంట్‌లో 400మంది లెక్కన 25వేలమంది వరకు భక్తులు కూర్చునేందుకు సౌకర్యంగా ఉంటుంది. ప్రస్తుతం తిరుమలలో 40వేలమంది భక్తులు వస్తేనే వైకుంఠమ్ -1,2 క్యూకాంప్లెక్స్‌లు నిండిపోయి నారాయణగిరిషెడ్లు నిండి ఆలయం వెలుపల మూడుకిలోమీటర్ల దూరం భక్తుల లైన్లు వ్యాపిస్తున్నాయి. గంటకు 4,500మంది భక్తులకు మహాలఘువిధానం (ఆలయంలోపల జయవిజయులవరకే)లో అనుమతిస్తున్నా 90వేలమందికి మాత్రమే దర్శనం చేయించగలుగుతున్నారు. కోట్లాదిమంది హిందువుల ఆరాధ్యదైవమ్... ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం కోసం రోజురోజుకూ,ఏడాదికేడాది భక్తుల సంఖ్య అనూహ్యంగా రెట్టింపవుతున్న నేపథ్యంలో వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్‌లు సాధారణరోజుల్లోనే నిండిపోతున్నాయి. వైకుంఠమ్ కాంప్లెక్స్‌లు నిండితేనే భక్తులకు కష్టాలు మొదలవుతాయి. ఎండకు,వానకు ,చలికి ఇబ్బందులు పడటం తప్పడంలేదు. ఇప్పటికీ టిటిడి పాలకమండలి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి వెలుపల క్యూలన్లలో భక్తులకు సకల సౌకర్యాలు కల్పించారు. దీంతో భక్తులు కొంతవరకు సంతోషంగా నిరీక్షిస్తున్నారు. అయితే తిరుమలేశుని దర్శనార్థం దేశవిదేశాల నుంచి కొండకు వస్తున్న భక్తుల సంఖ్య పెరిగిపోతూనే ఉంది. నెలవారీగా 23లక్షలమంది వరకు భక్తులు దర్శనం చేసుకుంటుండటం జరుగుతుంది. లక్షమంది భక్తులకు మరింత సులభంగా దేవుని దర్శనం చేయించడం గగనంగా మారింది. వచ్చిన ప్రతి భక్తునికి సంతృప్తికర దర్శనమ్ కల్పించే మాట ఎలా ఉన్నా ఇష్టదైవాన్ని దర్శించుకున్న భక్తులు సంతోషంగా తిరిగి వెళ్ళాలని తిరుమల తిరుపతి దేవస్థానమ్ అధికారులు ఆకాంక్షించడం పరిపాటి. అంతేగాక మహాలఘు దర్శనం కూడా లఘుదర్శనం చేయించే భాగ్యం కలుగుతుందనే సూచనలు వినిపిస్తున్నాయి. సులభంగా భక్తులు ఆలయంలోనికి చేరుకునేందుకు వీలుగా 2014వ సంవత్సరంలోనే వైకుంఠమ్ 1కు సమీపంలో ఏటిసి వద్ద ప్రత్యేక ప్రవేశ దర్శనాల కాంప్లెక్స్‌ను, కాలినడక భక్తులకు దివ్యదర్శనం కాంప్లెక్స్‌కు అప్పటి టిటిడి ఇఒ డాక్టర్ సాంబశివరావు,జెఇఒ కెఎస్ శ్రీనివాసరాజులు ముందుచూపుతో నిర్మించి అందుబాటులోకి తీసుకువచ్చారు. ఏడుకొండలపై 50వేలమంది భక్తులు సంఖ్య పెరిగితేనే క్యూలైన్లు తిరుమల వెలుపల కిలోమీటర్లుదూరం విస్తరిస్తున్నాయి.

# తిరుమల సమాచారం

## టిటిడి ట్రస్ట్‌లకు ఇద్దరు దాతల విరాళాలు



**తిరుమల,జూన్ 13ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు ట్రస్ట్‌లు, పథకాలకు భక్తులైన దాతలు తమవంతుగా విరాళాలందించి అవసరమైన వారికి సేవలందించేందుకు ముందుకు వస్తున్నారు. ఇందులో భాగంగా పేదవారికి ఉచితంగా అవసరమైన శస్త్రచికిత్సలు, గుండె ఆపరేషన్లు ఇతరత్రా మెరుగైన వైద్యసేవలందించేందుకు వీలుగా టిటిడి అమలుచేస్తున్న ఎస్వీప్రాణదానట్రస్ట్‌కు, బాలాజీ ఆరోగ్యవరప్రసాదినికి ఇద్దరు దాతలు శుక్రవారం 20.50లక్షలు రూపాయలు డిడిలను అందించారు. విజయవాడలోని ఫార్చ్యూయన్‌ఫైన్ జ్యువెలర్స్ కోమటి సునీల్ ఎస్వీప్రాణదానట్రస్ట్‌కు 10.50లక్షలు రూపాయలు డిడిలు, తాడేపల్లిగూడెంకు చెందిన మాతురు పంచాక్షరి బాలాజీ ఆరోగ్యవరప్రసాదినికి 10,00,116రూపాయలు డిడిని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి అందజేశారు. దాతలను ఆయన అభినందించారు.

## 'లడ్డూ'ప్రసాదంపై ఆరోపణలు నమ్మొద్దు

- నాణ్యతతో రుచి, శుచిగా లడ్డూలు తయారీ



**తిరుమల,జూన్ 13ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం తరువాత అంతటి పవిత్రమైన లడ్డూ ప్రసాదం ఎంతో భక్తితో రుచిగా,శుచిగా తయారుచేసి విక్రయిస్తున్నట్లు టిటిడి స్పష్టం చేసింది. అయితే తెలంగాణా రాష్ట్రంలోని రంగారెడ్డి జిల్లాకు చెందిన నవీన్‌కుమార్ అనే వ్యక్తి తిరుమల లడ్డూప్రసాదంపై సామాజిక మాధ్యమాల్లో దుష్ప్రచారం చేస్తున్నాడని తీవ్రంగా పేర్కొంది. జూన్ 8వతేదీ స్వామివారిలడ్డూప్రసాదం తినే సమయంలో నోటిలో గాయమైందని ఆరోపణలు చేశాడు. వెంటనే స్పందించిన టిటిడి అధికారులు అతనిని అంబులెన్స్‌లో తిరుమలలో అశ్వనీఆస్పత్రికి తీసుకెళ్ళి వైద్యపరీక్షలు చేశారు.ఆ తరువాత తిరుపతి స్విమ్స్ఆస్పత్రిలో కూడా వైద్యపరీక్షలు నిర్వహించామని తెలిపింది. ప్రసాదం తినేసమయంలో నాలుకను తానే కొరుక్కోవడంతో నాలుకక్రింద భాగంలో చిన్నపాటి గాయమైనట్లు రిపోర్టు వెలువడింది. దీనిపై టిటిడి నుండి నష్టపరిహారం పొందాలనే దురుద్దేశ్యంతో లడ్డూప్రసాదంపై సామాజిక మాధ్యమంలో అసత్యఆరోపణలు చేస్తున్నట్లు టిటిడి గుర్తించింది. దీన్ని తీవ్రంగా ఖండించి, భక్తులు గందరగోళానికి గురిచేయడం జరుగుతుందని టిటిడి తెలిపింది. భక్తులు లడ్డూప్రసాదంపై ఆరోపణలు, అపోహాలు నమ్మవద్దని, ఎంతో శుచిగా రుచిగా తయారుచేస్తున్నారని వెల్లడించింది. ప్రస్తుతం అత్యాధునిక యంత్రాలతో లడ్డూ ప్రసాదం తయారీలో నాణ్యతలో ,శుచిలో రాజీఉండదని టిటిడి వివరించింది. లడ్డూల నాణ్యత, దిట్టంలో భాగంగా నెయ్యి, జీడిపప్పు, ఎండుద్రాక్ష,యాలకులు,పచ్చకర్పూరంమిశ్రమం కూడా శుచిగానే వాడకం వుంటుంది. లడ్డూల నాణ్యతపై ప్రస్తుత పాలకమండలి, టిటిడి ఉన్నతాదికారులు తరచూ పర్యవేక్షణ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణా భక్తుడి ఆరోపణలు దురుద్దేశ్యంతోనని టిటిడి స్పష్టం చేసింది.

## శ్రీవారికి మొక్కులు తీర్చుకున్న కేంద్ర హామీలకమిటీ



**తిరుమల,జూన్ 13ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్రప్రభుత్వ హామీల కమిటీ ఛైర్మన్ డాక్టర్ ఎం.తంబిదురై ,సభ్యులు, రాజస్థాన్ హోంమంత్రి జవహర్‌సింగ్‌బేదమ క్రీడా మంత్రి కెకె బిష్ణోయ్ అనుచరులతో కలసి శుక్రవారం ఉదయం ఏడుకొండల వేంకటేశ్వర స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదా శీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# భౌగోళిక వారసత్వ జాబితాలో బెలూం గుహలకు గుర్తింపు : మంత్రి కందుల దుర్గేష్

**విజయవాడ,జూన్13,ప్రభాతవార్తప్రతినిధి:** భౌగోళిక వారసత్వ జాబితాలో ప్రఖ్యాత బెలూం గుహలకు గుర్తింపు దక్కడంపై పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ హర్షం వ్యక్తం చేశారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన నంద్యాల జిల్లా కొలిమిగుండ్లలోని బెలూం గుహలకు జీఎస్ఐ ప్రత్యేక గుర్తింపునివ్వడం సంతోషకరమన్నారు. పురాతన సంస్కృతీ నిలయాలు ఈ బెలూం గుహలని వెల్లడించారు. జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ప్రకటనతో పర్యాటకంగా మరింత ప్రాచుర్యం లభిస్తుందని తెలిపారు. ప్రపంచంలో రెండోది, దేశంలోనే పొడవైన అంతర్భాగ గుహలుగా ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన బెలూం గుహలకు గుర్తింపు వచ్చింది. నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండలంలో కొలువుదీరిన వీటిని భౌగోళిక వారసత్వ ప్రదేశంగా జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ప్రకటించింది. సుమారు 23 ఎకరాల భూమి లోపల ఏర్పడిన వీటిని క్రీ.పూ.450 ఏళ్ల కిందట నివాస స్థలాలుగా వినియోగించినట్లు చరిత్ర చెబుతోంది. హెచ్‌బీ ఫూటే అనే ఆంగ్లేయుడు 1884లో వీటిని కనుగొన్నారు. తర్వాత 198284 మధ్యలో హెచ్‌డీ గేబర్ అనే జర్మనీ దేశస్థుడు తన సహచరులతో కలిసి 3 వేల 225 మీటర్ల వరకు శోధించి పటాన్ని తయారు చేశారు. 1988లో ఆంధ్రప్రదేశ్ పురాతత్వ శాఖ రక్షిత స్థలంగా ప్రకటించింది. 1999లో పర్యాటక శాఖ తమ ఆధీనంలోకి తీసుకొని అభివృద్ధి చేస్తోంది.బెలూం గుహలో 40 మెట్లు దిగిన తర్వాత 10 మీటర్ల లోతులో మొదలై 30 మీటర్ల లోతు వరకు సొరంగాలు ఉన్నాయి. ఇక్కడ కొన్నిచోట్ల ఇరుకుగా, మరికొన్ని చోట్ల విశాలంగా గదుల మాదిరిగా ఉంటుంది. కొన్నిచోట్ల స్టాల్‌క్‌ లైట్లు, స్మాల్ గేట్లు అని పిలిచే స్ఫటికాకృతులు ఏర్పడి ఉన్నాయి.కృత్రిమ శిలల ఆకృతులను బట్టి కొన్ని ప్రదేశాలకు వెయ్యి పడగలు, కోటి లింగాలు, ఐరావతం, ఊడలమర్రి, మాయామందిరం వంటి పేర్లు పెట్టారు. గాన ధ్యాన మందిరం, మండపం ఉన్నాయి. ఈ బెలూం గుహల చివరి వరకూ వెళ్తే పాతాళగంగ అనే నీటి మడుగుతోపాటు అక్కడే రాతిలో ఉన్న శివలింగం దర్శనమిస్తాయి ఏడాది పొడవునా 33 డిగ్రీల ఉష్ణోగ్రత : గుహల లోపల ఏడాది పొడవునా 33 డిగ్రీల స్థిరమైన ఉష్ణోగ్రత ఉండటమే కాకుండా గాలిలో తేమ శాతం ఎక్కువగా ఉంటుంది. ఈ గుహలోని నీటికి సమీప గ్రామంలోని ఓ శివాలయం పక్కనే ఉన్న రాతి బావిలోని నీటికి సంబంధం ఉంది. 30 కిలో మీటర్ల దూరంలో తాడిపత్రి వద్దనున్న పెన్నా నది నీటిమట్టం కూడా దీనిపై ప్రభావం చూపుతోంది. జీఎస్ఐ జాబితాలో చోటు దక్కడం వల్ల బెలూం గుహలు మరింత అభివృద్ధికి నోచుకోనున్నాయన్నారు. ప్రపంచలో రెండోది, దేశంలోనే పొడవైన అంతర్భాగ గుహలుగా బెలూం గుహలు ప్రసిద్ధి చెందాయని వ్యాఖ్యానించారు. దేశ పర్యాటక ప్రదేశాల్లో రాష్ట్రంలోని బెలూం గుహలకు స్థానం దక్కుతుందని అన్నారు. విదేశీ పర్యాటకులను ఆకట్టుకునేలా మరింత ప్రచారం కల్పిస్తామని తెలిపారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో పర్యాటక రంగం అభివృద్ధి తెందుతోందని వెల్లడించారు.బెలూం గుహలకు భౌగోళిక వారసత్వ ప్రాంతంగా గుర్తింపు లభించిన నేపథ్యంలో గుహల వద్ద యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మంత్రి తెలిపారు.

## 'హంస' ఆఫీస్ బేరర్ల ధ్రువపత్రాలు గుర్తించొద్దు

- వైద్య ఆరోగ్య శాఖ ఆదేశం

**విజయవాడ,జూన్13,ప్రభాతవార్తప్రతినిధి:** సాధారణ బదిలీల్లో ఏపీ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీస్ అసోసియేషన్(హంస) నుంచి ఆఫీస్ బేరర్లుగా పేర్కొంటూ అందచేసిన ధృవపత్రాలను పరిగణనలోకి తీసుకోవద్దని వైద్య ఆరోగ్య శాఖ ఆదేశించింది. ప్రజారోగ్య శాఖ పరిధిలో ఉన్న ఈ సంఘం సభ్యత్వ నమోదు జాబితాలో ఉద్యోగ విరమణ చేసిన వారు,పొరుగు సేవల సిబ్బంది,చనిపోయిన వారి పేర్లు ఉన్నాయి. సంస్థాగత ఎన్నికలు,ఆర్థిక వ్యవహారాల్లో అవకతవకలు చోటు చేసుకున్నట్లు విచారణలో తేలింది. ఈ నేపథ్యంలో 'హంస' సంఘం గుర్తింపును తాత్కాలికంగా రద్దు చేసి,లోతుగా విచారణ చేసేందుకు మరో కమిటీని ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి సిఫార్సు చేశారు. మరోవైపు...ఈ సంఘం తరపున ఆఫీస్ బేరర్లుగా ఉన్నామంటూ ప్రజారోగ్య శాఖ ప్రధాన కార్యాలయం,26 జిల్లాల్లో కలిపి 249 మంది బదిలీల్లో భాగంగా అధికారులకు దృవపత్రాలు సమర్పించారు. ఈ బదిలీల వరకు గుర్తించొద్దని జిల్లాలకు ఆదేశాలు పంపినట్లు ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ వెల్లడించారు.

## చర్లపల్లి-తిరుపతి మధ్య తిరిగే ప్రత్యేక రైళ్లు జూలై వరకు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే,జూన్ 13,ప్రభాతవార్త** సీమాంధ్ర మీదుగా చర్లపల్లి–తిరుపతి–చర్లపల్లి మధ్య రెండు వేర్వేరు మార్గాలలో తిరుగుతున్న ప్రత్యేక రైలు సర్వీసులను ప్రయాణీకుల సౌకర్యార్థం జూలై ఆఖరు వరకు పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ప్రతి బుధవారం చర్లపల్లి నుంచి తిరుపతికి బయలుదేరే నెంబర్ 07251ఎక్స్‌ప్రెస్‌ను జూలై 2నుంచి 30వరకు పొడిగించగా, తిరుగు ప్రయాణంలో ప్రతి గురువారం తిరుపతి నుంచి చర్లపల్లికి బయలుదేరే నెంబర్ 07252ఎక్స్‌ప్రెస్‌ను జూలై 3నుంచి 31వరకు పొడిగించారు. ఈ రైళ్లు ఖాజీపేట,విజయవాడ,గూడూరు, రేణిగుంట మీదుగా తిరుగుతాయి. అలాగే ప్రతి శుక్ర,ఆదివారాల్లో చర్లపల్లి నుంచి తిరుపతికి బయలుదేరే నెంబర్ 07017ఎక్స్‌ప్రెస్ జూలై 4నుంచి 27వరకు, తిరుగు ప్రయాణంలో ప్రతి సోమ,శనివారాల్లో తిరుపతి నుంచి చర్లపల్లికి బయలుదేరే నెంబర్ 07018ఎక్స్‌ప్రెస్‌ను జూలై 5నుంచి 28వరకు వరకు పొడిగించారు. ఈ సర్వీసులు కాచిగూడ, మహబూబ్‌నగర్, కర్నూలు,డోన్,గుత్తి,కడప,రేణిగుంట మీదుగా రాకపోకలు సాగిస్తాయి.

## దశాబ్దకాలం క్రిందటి విధానం పునరుద్ధరణ!

# తిరుమలలో కాటేజీల వద్దకు ఆర్టీసి ఉచిత బస్సు

**తిరుమల,జూన్ 13ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం తిరుమలకు వచ్చేభక్తుల సౌలభ్యంకోసం కొండపైన సిఆర్ఓ, ఆర్టీసి బస్టాండు,ఆలయం ముందుభాగం, ఎంబిసి, పద్మావతివిచారణ కార్యాలయం ప్రాంతాల నుండి భక్తులు గదులకు చేరుకోవడానికి ఉచితంగా ఆర్టీసి బస్సుల్లో ప్రయాణించే విధానం టిటిడి పునరుద్దరించేందుకు సిద్దమైంది. అన్ని ప్రాంతాలనుండి కాటేజీల వద్దకుగానీ, వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్‌లవరకు, వెలుపల క్యూలైన్లవరకు భక్తులను సులభంగా చేరవేసేందుకు వీలు కల్పిస్తూ టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి మంచి నిర్ణయం తీసుకున్నారు. ఈ విధానం గతంలోనే 2019కి ముందు కరోన వైరస్ వ్యాప్తిచేందేవరకు అమలులో ఉండేది. 2014లో తిరుమలలో టిటిడి ఇఒగా డాక్టర్ దోండపాటి సాంబశివరావు, తిరుమల జెఇఒ కెఎస్ శ్రీనివాసరాజు పాలనలో భక్తులను చేరవేసుందుకు ఆర్టీసి బస్సులను తిరుమల బాలాజీ బస్టాండ్ నుండి కాటేజీల ప్రాంతాల్లో



తిరుగుతూ గమ్యస్థానంలో దించేవారు. దీనివల్ల యాత్రికులు, భక్తులు తాము వెళ్ళాల్సిన కాటేజీలకు, విచారణ కార్యాలయాలకు నేరుగా చేరుకునేవారు. ట్యాక్సీల దోపిడీనుండి విముక్తికలిగింది. తిరుపతి నుండి తిరుమలకు చేరుకునే తిరుమల,పుత్తూరు, శ్రీకాళహస్తి, చిత్తూరు 1,2,కుప్పం, మదనపల్లి, పలమనేరు, నెల్లూరు, గూడూరు, వెంటకగిరి, సత్యవేడు ఆర్టీసి డిపోల బస్సులు తిరుమలలో కాటేజీల చుట్టూ తిరిగి భక్తులను దించడం ,తిరిగి అక్కడ నుండే ఎక్కించుకోవడం జరిగేది. దీనివల్ల భక్తులకు కూడా ఎలాంటి ఇబ్బందులు, తలనొప్పులు ఉండేదికాదు. అయితే 2019లో కరోన వైరస్ వ్యాప్తితో ఇవన్నీ రద్దయ్యాయి. ఆ తరువాత ఇప్పటివరకు తిరుమలలో ఉచిత ఆర్టీసి బస్సులు భక్తుల కోసం ఏర్పాటుకాలేదు. ప్రస్తుతం తిరుమలలో జిఎన్‌సి టోల్‌గేట్ వద్ద నుండి ఆలయం వరకు పలుకాటేజీల చుట్టూ తిరుగుతూ టిటిడి ధర్మరథాలు (ఉచితబస్సులు) నడుస్తున్నాయి. ఈ బస్సులు పూర్తిగా ఎలక్ట్రిక్(విద్యుత్)తో నడిచేవి ఉన్నాయి. ఇవన్నీ కూడా భక్తుల రద్దీకి సరిపోవడంలేదు. తక్కువ సంఖ్యలో ధర్మరథాలతో భక్తులు అసౌకర్యానికి గురవుతున్నారు. ఈ సమయంలో తప్పనిసరిగా యాత్రికులు కాటేజీల వద్దకు చేరుకోవాలన్నా, కల్యాణకట్ట, సిఆర్ఓ, పద్మావతి,ఎంబిసి విచారణ కార్యాలయల వద్దకు ప్రైవేటు ట్యాక్సీలపై ఆధారపడక తప్పడంలేదు. ట్యాక్సీడ్రైవర్లు భక్తులను దోచేస్తున్నారనేది టిటిడికి అందుతున్న ఫిర్యాదులు. రోజువారీగా తెలుగురాష్ట్రాల నుండేగాక తమిళనాడు, కర్నాటక, కేరళ, మహారాష్ట్ర, ఇతర రాష్ట్రాల నుండి 80వేలమంది భక్తులు తిరుమలకు చేరుకుంటుంటే వీరిలో 20వేలమంది వరకు యాత్రికుల తమ సొంత వాహనాల్లో వస్తున్నారు.

# ప్రేమ విఫలమైందంటూ పంట పొలాల్లో చిందులు వేసిన యువతి

## ఆమెతో సహా అక్కడున్న వారిని స్టేషన్‌కు తరలించిన పోలీసులు

**విజయవాడ,జూన్13, పభాతవార్తప్రతినిధి:** తప్పతాగిన స్థితిలో కృష్ణా జిల్లాలో ఒక యువతి నానా హంగామా చేసింది.తన ప్రేమ విఫలమైందంటూ పంటపొలాల్లో చిందులు వేస్తూ కేకలు వేసింది.అతి ప్రయాస మీద ఆమెను ఒక యువకుడు పోలీసులకు తద్వారా తల్లిదండ్రులకు అప్పగించాడు.పామర్రు నియోజకవర్గానికి చెందిన ఒక యువతి రోజూ స్వగ్రామం నుంచి బస్సులో గుడ్లవల్లేరు వస్తూ అక్కడ ఒక కాలేజీలో చదువుతోంది. నాలుగు రోజుల క్రితం మచిలీపట్నం చిలకలపూడి బీచ్‌లో నిర్వహించిన మసులా ఫెస్టివల్‌కు వెళ్ళింది.ఆమెకు అక్కడ గుడివాడ మండలానికి చెందిన ఒక యువకుడి పరిచయం అయ్యాడు. ఈ క్రమంలో గురువారం సాయంత్రం కాలేజీ ముగిసిన తర్వాత సదరు విద్యార్థిని ఆ యువకుడికి ఫోన్ చేసింది.


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

**అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన**

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8 (6) ప్రకారం జారీ చేయడమైనది.

టు,
ఋణగ్రహీత చిరునామా: శ్రీమతి ధూళిపాళ్ళ రాజ్యలక్ష్మి, భర్త : నంబూరి శ్రీనివాస హేమంత్ కుమార్, ఫ్లాట్ నెం.205, ధర్మశాస్త్ర మార్వెల్, కళ్యాణ్ జ్యూయలరీ దగ్గర, బాలాజీ నగర్, కూకట్‌పల్లి, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం – 500072. వేరొక చిరునామా: శ్రీమతి ధూళిపాళ్ళ రాజ్యలక్ష్మి, భర్త : నంబూరి శ్రీనివాస హేమంత్ కుమార్, ఫ్లాట్ నెం.505, శ్రీ బాలాజీ ఎస్టేట్స్, అశోక్ నగర్ దగ్గర, గవరవరం, సెయింట్ అన్నాస్ కాలేజ్ రోడ్డు ఎదురుగా, ఏలూరు, ఏలూరు జిల్లా – 534002 మరియు ఆఫీస్ చిరునామా: శ్రీమతి ధూళిపాళ్ళ రాజ్యలక్ష్మి, LENSYS TECHNOLOGIES PVT LTD, ఎంప్లాయి కోడ్ : 1187, డోర్ నెం.8-2-293/821231/ఏటిసి, రోడ్డు నెం.12, బంజారా హిల్స్, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం – 500034.
సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (54 ఆఫ్ 2002) లోని సెక్షన్ 13(12) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి తేది.31-12-2024న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా తేది.31-12-2024 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.26,92,248/- (అక్షరాల ఇరవై ఆరు లక్షల తొంభై రెండు వేల రెండు వందల నలభై ఎనిమిది రూపాయలు మాత్రమే) (ఏవైనా చెల్లింపులు ఉన్నచో తీసివేయబడును) + తేది.01.01.2025 నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది.05.05.2025న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును తేది.06-05-2025న (వార్త : పశ్చిమగోదావరి జిల్లా & మన తెలంగాణ : హైదరాబాద్ ఎడిషన్ (తెలుగు) మరియు ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ : తాడేపల్లిగూడెం + హైదరాబాద్ ఎడిషన్స్ (ఇంగ్లీష్)) దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తేది.31-12-2024 నాటి డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేదీ నుండి 30 రోజులలోగా చెల్లించవలెను, లేని యెడల బ్యాంక్‌నకు తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులను విక్రయించుటకు ఇ-వేలం/బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం నుండి ఆహ్వానించబడును.

**స్థిరాస్తి వివరములు**

పశ్చిమగోదావరి జిల్లా, పెదపాడు మండలం, వట్లూరు సబ్–రిజిస్ట్రీ, తాళ్ళమూడి రెవెన్యూ గ్రామం, అప్పన్నవీడు గ్రామ పంచాయితీ, డోర్ నెం.2-186 దగ్గర, ఆర్.ఎస్.నెం.70/1 లోని 600 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 34.81 చ॥గ॥ల అవిభాజ్యపు వాటా విస్తీర్ణంతో గల "శ్రీ నివాసం" నివాస భవనం నాల్గవ అంతస్తు నందు 1278 చ॥అ॥లు (కార్ పార్కింగ్ ఏరియాతో సహా) ప్లింత్ ఏరియాతో గల అసంపూరిత నివాస రెండు బెడ్ రూమ్‌ల ఫ్లాట్ నెం.401 యావత్తు ఆస్తి శ్రీమతి ధూళిపాళ్ళ రాజ్యలక్ష్మి, భర్త : నంబూరి శ్రీనివాస హేమంత్ కుమార్ (రిజిష్టర్డు సేల్ డాక్యుమెంట్ నెం.1155/2021, తేది.17.04.2021 ప్రకారం) పేరున కలదు. స్థలమునకు హద్దులు: తూర్పు: రోడ్డు, పడమర : వల్లభనేని బుల్లి వీర రాఘవయ్య గారి స్థలం కొంతమేర మరియు గూడపాటి కనక దుర్గాంబ గారి స్థలం కొంతమేర, దక్షిణం : వల్లభనేని రామశేషయ్య గారి స్థలం, ఉత్తరం: ఇదే సర్వే నెంబర్‌లో మిగిలిన స్థలం అనగా 174.4 చ॥గ॥లు., ఫ్లాట్‌కు హద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర : ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఉమ్మడి వరండా.

తేది: 14-05-2025 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: విశాఖపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా


# కొమ్మినేని విడుదలకు 'సుప్రీం' ఆదేశం

## మరోసారి అలాంటి వ్యాఖ్యలను ప్రోత్సహించవద్దని హెచ్చరిక

విజయవాడ.జూన్13,ప్రభాతవార్తప్రతినిధి: అమరావతి మహిళలపై ఓ ఛానల్‌లో అనుచిత వ్యాఖ్యల కేసులో అరెస్టై రిమాండ్‌లో ఉన్న సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావును విడుదల చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. కొమ్మినేని దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన సుప్రీం ధర్మాసనం విడుదలకు సంబంధించిన అన్ని నిబంధనలు ట్రయల్ కోర్టు ఇస్తుందని స్పష్టం చేసింది. ఇంకోసారి ఇలాంటి వ్యాఖ్యలు చేయొద్దని, వాటిని ప్రోత్సహించేలా ప్రవర్తించవద్దని, భవిష్యత్‌లో జాగ్రత్తగా ఉండాలని న్యాయమూర్తులు జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ మన్మోహన్ ధర్మాసనం కొమ్మినేనిని హెచ్చరించారు అమరావతి మహిళలపై అనుచిత వ్యాఖ్యల కేసులో అరెస్టయిన జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావుకు జూన్ 24 వరకు మంగళగిరి కోర్టు రిమాండ్ విధించింది.అసభ్య వ్యాఖ్యలపై మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ కంభంపాటి శిరీష ఇచ్చిన ఫిర్యాదుతో తుళ్లూరు పోలీసులు కేసు నమోదు చేశారు. ఏ1గా కృష్ణంరాజు, ఏ2గా కొమ్మినేని శ్రీనివాసరావు, ఏ3గా టీవీ యాజమాన్యాన్ని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో కొమ్మినేనిని అరెస్టు చేసి గుంటూరు నల్లపాడు తరలించారు. మంగళగిరి న్యాయస్థానంలో హాజరుపర్చారు. ఛానల్‌లో జరిగిన చర్చకు సంబంధించిన వీడియోలను న్యాయమూర్తి ఎదుట ప్రదర్శించారు. రిమాండ్ విధించాలని పోలీసులు కోర్టుకు విజ్ఞప్తి చేశారు. అయితే కొమ్మినేనిపై పెట్టిన ఎస్సీ, ఎస్టీ వేధింపుల నిరోధక చట్టం సెక్షన్లను న్యాయమూర్తి తొలగించారు.

## ఇంధన, ఎఐ రంగాలపై అమరావతిలో డబ్ల్యూఇఎఫ్ కేంద్రం

**విజయవాడ,జూన్13,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ ఆర్థిక వేదిక 'డబ్ల్యూఈఎఫ్)కి చెందిన నాలుగో పారి శ్రామిక విప్లవ కేంద్రం నెట్ వర్క్ (సీ4ఐఆర్)తో కలిసి రాజధాని అమరావతిలో 'ఆంధ్రప్రదేశ్ సెంటర్ ఫర్ ఎనర్జీ అండ్ సైబర్ రెజిలియెన్స్' పేరుతో ప్రత్యేక కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయనుంది. భారతదేశంలో ఏర్పాటయ్యే మొదటి థిమాటిక్ సీ4ఐఆర్) సెంటర్ ఇదే అవుతుంది. డబ్ల్యూఈఎఫ్‌కి చెందిన సెంటర్ ఫర్ ఎనర్జీ అండ్ మెటీరియల్స్‌తో కలిసి ఆధునిక ఇంధన రంగం,హరిత పరిశ్రమలపై కృషి చేయడం,డబ్ల్యూఈఎఫ్‌కి చెందిన సెంటర్ ఫర్ సైబర్ సెక్యూరిటీతో కలిసి...ఏఐ ఆధారిత డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్,సైబర్ సెక్యూరిటీపై పనిచేయడం. ఈ కేంద్రం ఏర్పాటు వెనుక ముఖ్యోద్దేశం. ఆయా రంగాల్లో ఆంధ్రప్రదేశ్‌కి ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెచ్చేందుకు,గ్రీన్ ఎనర్జీ,ఏఐ డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో పెట్టుబడులు ఆకర్షించేందుకు,అంతర్జాతీయ విధాన నిర్ణాయక,నవకల్పనల వేదికలపై ఆంధ్రప్రదేశ్‌కు స్థానం లభించేలా చూడటం ఈ కేంద్రం ప్రధాన లక్ష్యాలు. రాష్ట్ర ఐటీ,మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి దీనికి ఛైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తారు. డబ్ల్యూఈఎఫ్ తరపున సీనియర్ ఎగ్జిక్యూటివ్ కోఛైర్‌గా వ్యవహరిస్తారు. ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మెంబర్ సెక్రటరీగా ఉంటారు.

ప్రకృతి అంతా త్యాగంతో, ప్రేమతో మనల్ని సేవిస్తుండగా, మనం ప్రకృతి పట్ల, సాటి ప్రాణుల పట్ల, ఎలా ఉంటున్నామో ఆలోచించాలి.

-ఎమ్. షాగిన్యాన్

# మాటలకందని విషాదం

విమానయాన చరిత్రలోనే అత్యంత విషాద కరమైన దుర్ఘటనను తలచుకుంటేనే మనసును కలచివేస్తుంది. ఇంతటి విషాదాన్ని మునుపెన్నడూ మన దేశం ఎరుగదు. విమాన ప్రమాదానికి కారణాలేవైనా, కారణాలెన్నున్నా, దర్యాప్తుకు వీలైన అన్ని కోణాలు సాంకేతిక లోపమేనని ధృవీకరిస్తోంది. ఎన్నో విమానాలు నడిపి దాదాపు 8200కిలోమీటర్లు ప్రయాణించిన పైలెట్ సైతం ప్రమాదాన్ని తప్పించలేని పరిస్థితిలో అశువులు బాసాడు. విధి లిఖితం కాకపోతే మరేమిటి!? విమానంలో ఎంతో ఉత్సాహంతో విదేశంలో పని ముగించుకుని తమ గమ్యస్థానాలకు చేరుకుంటామని ఎదురు చూసే విదేశీ ప్రయాణికులకు మృత్యువు ఎదురొచ్చింది. స్వదేశం నుంచి విదేశాల్లో ఉన్న కుమార్తెను చూసి రావాలనుకున్న గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ రూపానీ వంటి వారిని అకాల మృత్యువు కబళించింది. విమానంలో ఉన్న వారంతా తిరిగి రాని లోకాలకు వెళ్లిపోయారు. సిబ్బంది, పైలెట్‌లు ప్రయాణీకులు పరిసర జనావాసాల్లో వెరసి 269 మంది ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. మసిబారిన మృతదేహాలను వారి అస్థికలను గుర్తించాలన్నా డిఎన్ఏ పరీక్షల వల్లనే సాధ్యం. ఎయిరిండియాకు చెందిన బోయింగ్ 787 డ్రీమ్ లైనర్ విమానం ఎఐ 171 అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి లండన్‌లోని గాంట్విక్ విమానాశ్రయానికి మధ్యాహ్నం 1.38 నిమిషాలకు విమానం టేకాఫ్ అవుతున్న సమయంలో అదుపు తప్పి అహ్మదాబాద్‌లోని మేఘానీ నగర్‌లోని బిజె వైద్య హాస్టల్ భవనాల్లోకి చొచ్చుకునిపోయింది. అహ్మదాబాద్ విమానాశ్రయ చరిత్రలో ఇది రెండో పెద్ద ప్రమాదం. 1988 అక్టోబర్ 19 న ఇండియా ఎయిర్లైన్స్ విమానం విమానాశ్రయంలో లాండింగ్ అవుతుండగా కుప్పకూలి అందులోని 13 మంది ప్రయాణికులు బలయ్యారు. తాజా ప్రమాదంలో బ్రిటన్ పౌరుడు విశ్వాస్ కుమార్ రమేష్ మృత్యుంజయునిగా బతికి బయట పడ్డారు. 11నెం. సీట్లో ఎమర్జెన్సీ డోర్ వద్దకూర్చోవడమే అతని అదృష్టం కావచ్చు. ఇంతటి విషాదంలో ఇదొక అద్భుతం. అంతర్జాతీయ విమానయాన భద్రతా సంస్థల నివేదిక ప్రకారం ప్రపంచ వ్యాప్త విమాన ప్రమాదాల్లో 35శాతం టేకాఫ్ సమయంలో కానీ, ఆ వెంటనే కానీ జరుగుతుంటాయి. మిగిలిన సందర్భాల్లో ప్రమాదాలు బహు తక్కువే. చనిపోయిన వారిలో 169 మంది భారతీయులు, 53 మంది బ్రిటన్ పౌరులు, 7 గురు పోర్చుగీసు వాసులు, ఒక కెనడియన్ ఉన్నారు. విమానం ఢీకొట్టిన బి జె వైద్యకళాశాల హాస్టల్ విద్యార్థులు సిబ్బంది 150మందికిపైగా ఉన్నారు. విమానం టేకాఫ్ అయిన 59 సెకన్లలోనే కుప్పకూలింది. విమానం అక్కడి నుంచే ప్రయాణం ప్రారంభించడంతో, సుదీర్ఘ ప్రయాణానికి అవసరమైన 1.25 లక్షల లీటర్ల ఇంధనం ట్యాంక్ నిండా ఉంది. అదేఇంత పెద్ద ప్రమాద విస్ఫోటానికి కారణమైంది. అసలు కారణంతెలియాలంటే బ్లాక్ బాక్స్ విశ్లేషణ జరగాల్సిందే. ప్రమాద సమయంలో వైద్య కళాశాల హాస్టల్ మెస్‌లో భోజనానికి ఉపక్రమించిన తరుణంలో 'రేపటి డాక్టర్ల' కల చెదిరిపోయింది. వారి కుటుంబాలన్నీ విషాదంలో మునిగిపోయాయి. వారిని ఓదార్చడం ఎవరివల్ల కావడం లేదు. అత్యాధునిక సాంకేతిక వ్యవస్థతో ఎంతో సురక్షితంగా భావించే బోయింగ్ క్రాఫ్ట్ కుప్పకూలడం ఆశ్చర్యమే మరి. అత్యంత ప్రమాదకర పరిస్థితుల్లో ఇచ్చిన 'మేడే కాల్'కు స్పందించేలోగానే విమానం భస్మీపటలమయ్యింది. డ్రీమ్ లైనర్ అనగానే 290 మంది ప్రయాణికుల సామర్థ్యం కలది. ఏకబిగిన 13,530 కిలోమీటర్లు ప్రయాణించగలదు. ఖండాంతర ప్రయాణానికి ఎంతో పటిష్టమైనదన్న అభిప్రాయం పైలెట్లందరిలోనూ వ్యక్తమౌతోంది. రెండు ఇంజన్లు పని చేయకపోవడమే ఈ దుర్ఘటనకు కారణమని కొందరు విశ్లేషిస్తున్నారు. నిర్దిష్ట పదజాలాన్ని ఉపయోగించి మాట్లాడే రేడియో కమ్యూనికేషన్ వ్యవస్థ కూడా ఈ ప్రమాదాల నుంచి కాపాడలేకపోవడం చెప్పుకోవాలి. టేకాఫ్ సజావుగానే జరిగింది. కానీ గేర్లను పైకి తీసుకునేలోపల రెండు ఇంజిన్లు క్రియా శీలకతను కోల్పోయి ఉండొచ్చునని మాజీ సీనియర్ పైలెట్ కెప్టెన్ సౌరభ్ భట్నాగార్ ఈప్రమాదాన్ని విశ్లేషిస్తున్నారు. డివిఆర్ రికార్డర్, బ్లాక్ బాక్స్‌లే అసలు కారణాలను నిర్ధారించాలి. ప్రధాని నరేంద్రమోడీ విగత జీవుల మధ్య ఈ ప్రమాదస్థలిని చూసి చలించిపోయారు. దిగ్భ్రాంతి చెందిరు. ఊహించని ప్రమాదం జరగడంతో ప్రపంచవ్యాప్త నిపుణులు ప్రమాద కారణాలపై విశ్లేషణలు చేపట్టారు. కెప్టెన్ కూడా సుదీర్ఘదూరం విమానం నడిపిన అనుభవం ఉన్నవాడే. ప్రమాదాన్ని పసికట్టగలిగిన వాడే. వీటన్నిటినీ క్రోడీకరించు కుంటే ఈ ప్రమాదం సాంకేతిక వైఫల్యమనే నమ్మాలి. ఇదే విమానంలో 6నెలల నాడు సాంకేతిక లోపాలు తలెత్తాయని, వాటిని సజావుగాపూర్తి చేసినట్లు యాజమాన్యం చెబుతోంది. 13 ఏళ్లుగాఈ విమానం ఎన్నో ప్రయాణాలు చేసింది. ఎందరినో గమ్యస్థానాలకు చేర్చింది. మానవ మేధ, కృత్రిమ మేధ కలగలిపితే సాధించలేనిదేదీ లేదని రుజువవుతున్న తరుణంలో ఇలాంటి ప్రమాదాలు విస్మయమే. విమాన ప్రమాదాల నివారణకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక అవసరం. ఈ ప్రమాదం బోయింగ్ విమానాల భవితవ్యంపై నీలి నీడలు ఏర్పడుతున్నాయన్న విమర్శలు ఉన్నాయి. బోయింగ్ నిర్మాణంలో నాణ్యత నియంత్రణ, ఉత్పత్తి ప్రక్రియల విషయమై మరోసారి ఆలోచించుకోవాల్సిన అగత్యం ఏర్పడింది. తమ విమానాలు బయలుదేరేముందే వాటి సమర్థతను నిర్ధారించే అంశాలన్నిటిలోనూ ఆధునిక మేళకువలు పాటించాలి.

ప్రతి ఒక్కరికీ తనని గురించి బహుకొద్దిగా మాత్రమే తెలుస్తుంది. మనిషికి తనని తాను తెలుసుకోవడం చాలా కష్టమైన పని.



సిసిరో

ప్రపంచాన్ని అర్థం చేసుకోవాలనే కోరిక, దాన్ని మార్చాలనే ఆకాంక్ష మానవ ప్రగతికి ప్రధాన ప్రేరకాలు.



బెర్ట్రండ్ రస్సెల్

# దేవుళ్ల భూములకు శఠగోపం!

**ఇప్పటికైనా పాలకులు శ్రద్ధ తీసుకొని దేవుళ్లఆస్తులు కాపాడడంలో మాటల్లో కాకుండా చేతల్లో చూపితే దేవుళ్లకు ఎంతో సేవ చేసినవారవుతారు. అలాగే దేవాలయ ధర్మకర్తలను నియమించేటప్పుడు వ్యక్తిగత చరిత్రను, సేవాధర్మనిరతిని పరిగణనలోకి తీసుకోవాలి. దేవాలయ ఆస్తులను పరిరక్షించే ఉద్యమంలో భాగస్వాములను అవుతామన్న విశ్వాసం ఉన్నవారిని ధర్మ కర్తలుగా నియమిస్తే కొంతవరకైనా ఈ ఆస్తులకు రక్షణ ఏర్పడుతుంది. ఇందులో నిర్లక్ష్యం చేస్తే, ఇదే పరిస్థితి కొనసాగితే ఈ నిర్వాహకం చూసి తాము భక్తితో సమర్పించుకుంటున్న కానుకలు సద్వినియోగం కావడం లేదని ప్రజలు విశ్వసిస్తే పరిస్థితి ఎటువైపు దారితీస్తుందో పాలకులు మనసుపెట్టి ఆలోచించాలి.**

దామెర్ల సాయిబాబ

భారతీయ సంస్కృతిలో మారుపేరుగా భక్తివిశ్వాసాలకు నిలయాలుగా ప్రజాదరణ పొంది ఒకనాడు దేదీప్యమానంగా వెలుగొందిన దేవాలయాలు రానురాను నేడు దీనావస్థకు చేరుకుంటున్నాయి. అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్నట్లు వేలాదికోట్ల రూపాయల ఆస్తిపాస్తులున్నా నిత్య పూజలకు కూడా నోచుకోలేక కనీసం దీపం పెట్టే దిక్కులేక కళావిహీనంగా ఎన్నో ఆలయాలు జీర్ణావస్థకు చేరుకుంటున్నాయి. రాజకీయ అవసరాల కోసం దేవుడిని, దేవాలయాలను, దైవభక్తిని దుర్వినియోగం చేసే దుష్టసంప్రదాయం ఆరంభమైనప్పటి నుంచి దేవాలయాల వ్యవస్థ పతనం ప్రారంభమైందనే చెప్పొచ్చు. పవిత్రమైన హిందూ దేవాలయ వ్యవస్థలో రాజకీయ జోక్యం పెరిగిపోతున్న కొద్దీ, దేవుళ్లకు, భక్తులకు కష్టాలు పెరిగిపోతున్నాయి. ఎన్నోసార్లు ఈ విషయంలో హిందూధర్మాచార్యుల సభ ఆందోళన వ్యక్తం చేసింది. దేవాలయాలపై వచ్చే ఆదాయం దైవప్రచారానికి, ధార్మిక కార్యక్రమాలకు మాత్రమే వినియోగించాలని కొందరు పీఠాధిపతులు, మఠాధిపతులు ఎన్నోసార్లు విజ్ఞప్తులు చేశారు. అంతేకాక దేవాలయ ఆస్తులను కాపాడేందుకు ఒక ఉద్యమం చేపట్టే అవసరం వస్తుందని కూడా పెద్దలు వక్కాణించారు. కానీ ఎవరు ఎంత అరిచి గీ పెట్టినా, ఎన్ని హెచ్చరికలు చేసినా దేవుళ్ల ఆస్తులను దుర్వినియోగాన్ని నివారించలేకపోతున్నారు. ఒర్లి, ఒర్లి వారుపోతారు. వండుకతిని వీరు పోతారన్నట్లుగా ఉంది పరిస్థితి. గతంలో ఎన్నోవిదేశీ దాడులను ఎదుర్కొని, మరెన్నో ఆటుపోట్లను తట్టుకున్న దేవుళ్లు ఇప్పుడు స్వజనుల దోపిడీని, దుర్మార్గాలను నిర్మూలించలేకపోతున్నారేమోననిపిస్తున్నది. జీతభత్యాలపై ఉన్న శ్రద్ధ దేవుళ్ల ఆస్తులపై ఉండడంలేదు. రెవెన్యూ చట్టాల్లో తరుచుగా వస్తున్న మార్పులు, చేర్పులు ఈ దేవాలయ భూములను ఆక్రమించేవారికి కల్పతరువుగా మారుతున్నాయి. అసలు దేవాలయాల భూములకు, భవనాలు ఎన్ని ఉన్నాయి? ఎవరి ఆధీనంలో ఉన్నాయి? వాటిపై రావాల్సిన ఆదాయం ఎంత? ఎంత వస్తున్నది? సబ్‌లీజ్‌ల పేరుతో మధ్యవర్తులు ఎంత భోంచేస్తున్నారు? తదితర వివరాలు దేవాదాయ శాఖ వద్ద స్పష్టంగా లేవనే చెప్పొచ్చు. కొన్ని తెలిసినా, రకరకాల కారణాలతో నోరు విప్పరు. అంతెందుకు తెలంగాణ రాజధాని హైదరాబాద్ నగర పరిధిలో దేవుళ్లకు ఉన్న ఆస్తులు ఎన్ని? వాటిపై వస్తున్న ఆదాయం గురించి తెలుసుకుంటే విస్తుపోవాల్సి వస్తుంది. ప్రభుత్వం చెప్పే లెక్కల ప్రకారం తెలుగురాష్ట్రాల్లో దాదాపు మూడులక్షల డెబ్బైవేల ఎకరాలకు పైగా దేవాలయ భూములున్నట్లు అనధికార అంచనా. ఇందులో తెలంగాణ రాష్ట్రంలో ఎనభైవేల ఎకరాలకుపైగా భూములున్నాయి. గతంలో ఈ భూములకు రికార్డులు ఎంతో పకడ్బందీగా నిర్వహించేవారు. ఆదాయం, ఖర్చులు తదితర వివరాలు అన్నీ నమోదు చేయడమేకాక జమాబంది రూపంలో తనిఖీలు నిర్వహించేవారు. ఇప్పుడు ఆ రికార్డులు ఏమయ్యాయో? ఏ మేరకు రాస్తున్నారో? ప్రశ్నార్థకమే. దేవాలయ భూములకు సంబంధించి నిజాంకాలం నుండే కాదుఅంతకు ముందు నుంచి కూడా ఒక నిర్దిష్టపద్ధతిలో నమోదయ్యేవి. 1349 ఫసలీ నుంచి తెలంగాణలో మొత్తం దేవాలయ భూములు వాటిపై వస్తున్న ఆదాయం తదితర అంశాలు నమోదు చేసేవారు. ఆదాయం, ఖర్చులకు సంబంధించి ఆర్డీఓ స్థాయి అధికారితో జమాబందిలో లోతుగా పరిశీలించేవారు. దేవుని సొమ్ము ఏమాత్రం భోంచేసినట్లు తేలినా, భూములు ఆక్రమించినట్లు బయటపడినా తీవ్రంగా శిక్షలు ఉండేవి. అప్పటివరకు అమలులో ఉన్న మద్రాసు యాక్టును ఆంధ్రప్రదేశ్ అవతరణ అనంతరం కూడా కొంతకాలంకొనసాగించారు. పి.వి నర్సింహారావు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తెలంగాణ, ఆంధ్ర దేవాలయ శాఖలనుకలిపివేశారు. అప్పటివరకు అంతో ఇంతో రెండురాష్ట్రాల్లో విరివిగా రికార్డులుండేవి. రానురాను భూములు అన్యాక్రాంతం కావడం, దీనికి సంక్షేమం పేరుతో వివిధ కార్యక్రమాలకు ప్రభుత్వం ఇష్టానుసారంగా దేవుళ్ల భూములను కేటాయించడంతో పరిస్థితి అదుపు తప్పింది. దీర్ఘకాలపు లీజుల పేరుతో కొన్ని, మరికొన్ని సాగు పేరుతో ఇలా రకరకాల దేవుని భూములు అన్యాక్రాంతమయ్యాయి. అన్యాక్రాంతమైన దేవాలయ భూములను స్వాధీనం చేసుకుని కాపాడడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ గట్టిగానే చెబుతున్నారు. కాని క్రియాశూన్యం. గతంలోనూ ఆ శాఖమంత్రులు, ఇలాగే చెప్పారు. కానీ ఒక్క అడుగు ముందుకు కదిలిన పాపాన పోలేదు. ఎక్కడైనా దేవాలయ భూముల గతి ఇంతే. పర్యవేక్షించేవారు పరాకుగా ఉంటే, దేవుని మాన్యాలను భోంచేసేవారు హుషారుగానే ఉంటారన్నది విదితమే. ఇక్కడా, అక్కడా అనికాదు. తెలుగు రాష్ట్రాల్లో దేవాలయాలకు సంబంధించిన వేలాది ఎకరాల భూములు అన్యాక్రాంతమైనట్లు చెబుతున్నారు. ఇకపోతే భక్తులు సమర్పించుకునే కానుకలు కొన్ని చోట్ల పక్కదారిపడుతున్నట్లు ఆరోపణలున్నాయి. దేవుల హుండీలకు కూడా కన్నాలు పడుతున్నాయి. ప్రపంచంలోనే అగ్రస్థానంలో ఉన్న తిరుమల తిరుపతి వెంకన్న కూడా ఈ అవినీతిపరుల నుంచి తప్పించుకోలేకపోతున్నారు. ఆ దేవదేవునికి సమర్పించుకుంటున్న ప్రసాదాల్లో ప్రధానంగా లడ్డూల్లో వాడే నెయ్యిలో కల్తీ జరిగినట్టు సాక్షాత్తు అధికారులే ప్రకటించడంతో భక్తులు విస్తుపోతున్నారు. భారీ ఎత్తున జరిగే ఈ కుంభకోణంలో దేశఅత్యుతన్న న్యాయస్థానం జోక్యంతో ఉన్నతస్థాయిలో దర్యాప్తు జరుగుతున్నది. నిన్నమొన్నటివరకు టిటిడీలో కీలకపాత్ర వహించిన అధికారగణంపై విమర్శలు చుట్టుముట్టుతున్నాయి. మరికొందరు ధర్మకర్తలపైకూడా ఈఆరోపణల పరంపర కొనసాగుతున్నది. వాస్తవంగా ధర్మనిష్టాపరులు, నీతికి, నిజాయితీకి నిలువుటద్దంలా ఉండేవారు పాలనామండలిలో ధర్మకర్తలుగాఉంటే ఇంత భారీ ఎత్తున అవకతవకలకు అవకాశం ఉండకపోవచ్చుననే అభిప్రాయాలను తోసిపుచ్చలేం. అధికారులతో ఇలాంటి ప్రమాదం ఉంటుందనే దేవుళ్ల ఆస్తులను కాపాడేందుకు భక్తులు సమర్పించుకునే ప్రతిపైసాను సద్వినియోగం చేసేందుకు ఎంతో ముందు చూపుతో మనపెద్దలు ధర్మకర్తల వ్యవస్థను ఏనాడో ఏర్పాటు చేశారు. ఎలాంటి జీతభత్యాలు లేకుండా లాభాపేక్షకు తావులేకుండా దేవుని సేవలో తరించిపోవాలనే ఆశయాలున్నవారిని భూ విరాళాలు సమర్పించుకున్నవారిని ధర్మకర్తలుగా నియమించేవారు. నీతి, నియమనిష్టలతో, భక్తి విశ్వాసాలతో, సత్ప్రవర్తనలతో ప్రజలకు ఎంతో ఆదర్శంగా, అనుకరణీయంగా ఉండేవారు. కానీ పంచాయతీరాజ్ వ్యవస్థ వచ్చిన తర్వాత గ్రామ రాజకీయాలు చోటు చేసుకోవడంతో ఆ ప్రభావం దేవాదాయ వ్యవస్థపై పడింది. ధర్మకర్తల మండళ్లు, రాజకీయ పునరావాస కేంద్రాలుగా మారిపోతున్నాయి. వ్యక్తిగతగుణాలు, దైవచింతన వంటి ఉత్తమ గుణాలను పరిగణనలోకి తీసుకోకుండా తమ అనుయాయులను, పార్టీ కార్యకర్తలను, ఎన్నికల్లో నిలబడలేని వారిని, నిలబడినా ప్రజలతో తిరస్కరించబడినవారిని పునరావాసంగా ధర్మకర్తల మండలిలో నింపడం ప్రారంభమైనప్పటి నుంచి దేవుళ్లకు కష్టాలు ప్రారంభమయ్యాయని చెప్పొచ్చు. ఈ పదవులను ఉపయోగించుకొని దేవుళ్ల సొమ్మును స్వాహా చేసిన పెద్దలు ఎందరోఉన్నారు. దేవుళ్లను ఉపయోగించుకొని తమ వ్యాపారాలను విస్తరించుకున్నవారు కూడా లేకపోలేదు. ఒక్క మాటలో చెప్పాలంటే వీరి సహకారం, అధికారుల తోడ్పాటు లేకుండా దేవుడి సొమ్మును అక్రమమార్గాలవైపు మళ్లించడం అంత సులభం కాదు. ఏయే కార్యక్రమాల్లో పాల్గొనాలో దేవుడి సొమ్ము ఎంతెంత భోంచేశారో ఆయా ప్రాంతాల భక్తులకు కూడా తెలియందికాదు. ఇప్పటికైనా పాలకులు శ్రద్ధ తీసుకొని దేవుళ్లఆస్తులు కాపాడడంలో మాటల్లో కాకుండా చేతల్లో చూపితే దేవుళ్లకు ఎంతో సేవ చేసినవారవుతారు. అలాగే దేవాలయ ధర్మకర్తలను నియమించేటప్పుడు వ్యక్తిగత చరిత్రను, సేవాధర్మనిరతిని పరిగణనలోకి తీసుకోవాలి. దేవాలయ ఆస్తులను పరిరక్షించే ఉద్యమంలో భాగస్వాములను అవుతామన్న విశ్వాసం ఉన్నవారిని ధర్మకర్తలుగా నియమిస్తే కొంతవరకైనా ఈ ఆస్తులకు రక్షణ ఏర్పడుతుంది. ఇందులో నిర్లక్ష్యం చేస్తే, ఇదే పరిస్థితి కొనసాగితే ఈ నిర్వాహకం చూసి తాము భక్తితో సమర్పించుకుంటున్న కానుకలు సద్వినియోగం కావడం లేదని ప్రజలు విశ్వసిస్తే పరిస్థితి ఎటువైపు దారితీస్తుందో పాలకులు మనసుపెట్టి ఆలోచించాలి. ●

## ఒక్క మాట

# ఆదాయ అసమానతలు తగ్గితేనే ఆర్థిక వృద్ధి సాధ్యం!

డాక్టర్ ఎనుగొండ నాగరాజ నాయుడు

జిడిపి పరంగా 4.187 లక్షల కోట్ల డాలర్లతో ప్రపంచ దేశాలలో నాలుగవ స్థానంలో అమెరికా, చైనా, జర్మనీ తర్వాత మన దేశం ఉన్నదని అంతర్జాతీయ ద్రవ్యనిధిసంస్థ మన దేశపు నీతి అయోగ్ తెలియజేయడం ఎంతో సంతోషం. ఐఎంఎఫ్ ప్రకారం మనదేశంలో తలసరి ఆదాయం 2013-14 లో 1438 యూఎస్ డాలర్లు ఉండగా 2025 నాటికి 2880 డాలర్లుగారెట్టింపు అయిందని తెలుస్తున్నది. ఇప్పుడు ఏ విధంగా మన ఆర్థిక వ్యవస్థ నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అని చెప్తున్నారు. బిలియనీర్ల సంఖ్య పెరిగితే దేశం ఆర్థిక అభివృద్ధి జరిగినట్లేనా?1990లలోఇద్దరే ఇద్దరు బిలియనీర్లు మనదేశంలో ఉండగా నేడు 332మంది ఉన్నారు. వీరి సంపద విలువ మన దేశస్థూల జాతీయోత్పత్తిలో సుమారు ఒకటి బై మూడు వంతు ఉన్నది. భారత్ లీబరలైజేషన్, ప్రైవేటైజేషన్, గ్లోబలైజేషన్ విధానాల వలన ప్రపంచమంతా వసుధైక కుటుంబంగా పెట్టుబడులతో ఉద్యోగ కల్పనతో, వస్తు ఉత్పత్తులతో గణనీయంగా పెరిగిమానవ శ్రేయస్సుతో ప్రపంచ దేశాలన్నీ అభివృద్ధి చెందిపోతాయని ముఖ్యంగా వెనుకబడిన దేశాలు అభివృద్ధిలో పెట్టుబడిదారుల దేశాల సరసన సమానంగా అభివృద్ధి చెందుతాయని భావించినారు. అయితే ఈ విధానాల వలన వెనుకబడిన దేశాలు అభివృద్ధి చెందిన దేశాల కనుసన్నల్లో తమ ఆర్థిక విధానాలను పెట్టుబడి విధానాలను రూపొందించుకోవాల్సి వస్తుందని ఇది నయా సామ్రాజ్యం వైపు దారితీస్తుందని గమనించలేకపోయారు. ప్రభుత్వం రంగంలో పరిశ్రమలు పనిచేయడం లేదని, నష్టాలలో ఉన్నాయని ఎల్పిజి విధానాలకు పోయారు. ఇప్పుడు ఏమైంది? ఉత్పత్తి రంగం కుదేలైంది. అనేక వస్తువులు అమెరికా నుంచి చైనా నుంచి దిగుమతి చేసుకుంటున్నాం. దేశంలో నిరుద్యోగిత, మానవ వనరుల విధ్వంసం, సహజ వనరులు పెట్టుబడిదారులవశం చేయడానికి దేశంలోవృద్ధి ప్రక్రియ అంతా పెట్టుబడిదారుల కనసన్నల్లోకి పోయింది. మన దేశం 191దేశాలలో 132వదిగా విద్యా, వైద్య జీవన ప్రమాణాలు రీత్యాఉన్నది. 193 దేశాలలో ఆయుష్ ప్రమాణం రీత్యా మనదేశం స్థానం134గా ఉన్నది. ఆకలి ఎక్కువగా ఉన్న జనాభా గల దేశాలలో 125 దేశాలలో111వ దేశం మనది. ఎల్పిజి ఫలితాల వలన ఏర్పడిన దుష్పరిణామం ఇది. తొందరలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మన దేశం అభివృద్ధి చెందుతున్నదనే పాలకులు ఎలా చెబుతున్నారో అర్థం కావడం లేదు? ఎల్పిజి ప్రారంభించిన తొలి రోజుల్లో ఇద్దరే ఇద్దరు బిలినియర్లు ఉన్న దేశంలో నేడు 332 బిలినియర్లు పెరిగినందున దేశం నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అవుతున్నదా? ప్రజలఆదాయాలు గాని ఉద్యోగితను గాని పరిగణలోకి తీసుకొనే అవసరం లేదా? అపారమైన వ్యవసాయ సంపద ఉన్న మన దేశంలో తీవ్రమైన పోషక ఆహార లోపం ఉన్నది. గ్లోబల్ హంగర్ ఇండెక్స్ ప్రకారం 127 దేశాలలో మన దేశంస్థానం 105వది. మనదేశంలో 35.5శాతం పిల్లలు పోషక ఆహార లోపంతో, 45శాతం పిల్లలు ఈ లోపంతోనే మరణాలకు గురవుతున్నారని పేర్కొంది. మానవ వనరుల అభివృద్ధిరీత్యా 130వది. ఆదాయ అసమానతల రీత్యా113వది. సామాజిక న్యాయం లేని ఆర్థికాభివృద్ధివలన ఎంత పెద్ద ఆర్థికవ్యవస్థ అయితే ఏమి ఎవరికి లాభం? నేడు మన దేశ జనాభా142 కోట్ల మందితో ప్రపంచంలో మొదటి స్థానంలోఉన్నాం. మన దేశ జనాభా ఎక్కువ శ్రామిక శక్తి కలిగి ఉన్నందువలన వారికి ఉపాధి అవకాశాలు కల్పించగలిగితే నిరుద్యోగిత, పేదరికం, ఆదాయ అసమానతలు ఉండవు. ●

# ప్రజావాక్కు



### ఎపి సార్వత్రిక విశ్వవిద్యాలయం ఏర్పాటు!

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవిభజనానంతరం హైదరాబాద్‌లోని డా. బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ సేవలు తెలంగాణాకుమాత్రమేపరిమితమైపోయాయి. ఆంధ్రప్రదేశ్‌లోనిఆ విశ్వవిద్యాలయ స్టడీసెంటర్లు కొనసాగటం లేదు. ఎంతో ముందుచూపుతో ఆనాటి ముఖ్యమంత్రి భవనం వెంకటరామిరెడ్డి 1982లో వయోజనులు, అనేక కారణాలతో మధ్యలోనే చదువు ఆపేసినవారు దూరవిద్య ద్వారా డిగ్రీ స్థాయిలో చదువుకునే విధంగా "అందరికీ చదువు" నినాదంతో ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విశ్వవిద్యాలయంను ఏర్పాటుచేశారు. ఆతరువాత ఆ విశ్వవిద్యాలయం పేరును డా. బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంగా నామకరణం చేశారు. ఒకే పేరుతో రెండు రాష్ట్రాల్లో సార్వత్రిక విశ్వవిద్యాలయం కొనసాగలేదు కనుక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విశ్వవిద్యాలయంను ప్రారంభించాలి.

-కప్పగంతు వెంకట రమణమూర్తి, సికింద్రాబాద్

### ఫీజులపై నియంత్రణ అవసరం

ఇటీవలప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజులపెరుగుదల సామాన్య ప్రజలకు తీవ్రఆందోళన కలిగిస్తోంది. ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా అనూహ్యంగా వేలల్లో ఫీజులు పెంచుతున్న స్కూళ్లు, కాలేజీలు మధ్యతరగతి కుటుంబాలను ఆర్థికంగా కుంగదీస్తున్నాయి. ఒకవిద్యార్థికి ఒక్క సంవత్సరానికి వచ్చేమొత్తం ఖర్చులక్షలరూపాయలను దాటి పోతోంది. ఇంతటితో ఆగకుండా, కంప్యూటర్ కోర్సులు, పుస్తకాలు, యూనిఫార్ములు, బ్యాగులు కూడా తమ వద్దే కొనాలని బలవంతం చేస్తున్నారు. తక్షణమే ఫీజుల నియంత్రణ కోసం కఠినమైన నిబంధనలను రూపొందించాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### యోగాకు విస్తృత ప్రచారం

జూన్21న నిర్వహించనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవానికి విస్తృత ప్రచారం కల్పించే నిమిత్తం ఎపి ప్రభుత్వం మే 21 నుంచి జూన్ 21 వరకు యోగా మాసం ప్రకటించింది. నేడు యోగ ప్రాధాన్యతను ప్రతి ఒక్కరు గుర్తిస్తున్నారు. ఆధునిక జీవనంలో ఒత్తిడినుంచి స్వాంతన చేకోరడానికి యోగ ఉత్తమ సాధనం. యోగాతో ఆరోగ్యం మానసిక ప్రశాంతత కూడా చేకూరుతాయి.

-సి. చంద్రశేఖర్ రెడ్డి, నెల్లూరు జిల్లా

### జన భార(త) మ్

ఐక్యరాజ్యసమితి నివేదిక ప్రకారం భారత జనాభా 146 కోట్లకు చేరుకుంది. అది నలభై ఏళ్లలో 170 కోట్లకు చేరుకుని, తర్వాత తగ్గడం మొదలుపెడుతుంది. ఎందుకంటే ప్రస్తుత జననాల రేటు స్థిరీకరణకు అవసరమైన 2.1కన్నా తక్కువగా 1.9గా కొనసాగుతోంది. అలా తక్కువగా కొనసాగడం ప్రపంచ వ్యాప్తంగాఉన్నసమస్య. కాబట్టి దాన్నిఅధిగమించాలా, లేదా ప్రపంచంతోనే నడుస్తూ, భారత్ కూడా అట్టే పట్టించుకోనక్కర లేదా అన్నది ఒక కోణం. ఇప్పుడు దృష్టి పెట్టాల్సినవి రెండు ముఖ్యాంశాలు ఉన్నాయి. ఒకటి జనాభాలో 68శాతం పని చేయగల వయస్సు వారు. అరవై నాలుగుసంవత్సరాల లోపు వారు. అందులో యువత కూడా గణనీయ సంఖ్యలో ఉన్నారు. సమగ్ర ప్రణాళికలు, అమలుతో వారిని ఉత్తమ మానవ వనరులుగా తీర్చిదిద్దవచ్చు. ప్రస్తుతం తీసికట్టుగా ఉన్న మానవ అభివృద్ధి సూచీల మెరుగుదల సాధించాలి.

-డా.డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం

### గాల్లో ప్రాణాలు

ఎయిర్ ఇండియా ప్లైన్ క్రేష్ విషాధాతంలో అశువులు బాసిన వారికి కండోలెసెన్స్ తెలియ జేస్తూ ముఖ్యంగా గమనించ విషయాలు ఏమిటంటే ముందుగా ఫిట్నెస్ అఫ్ ప్లైట్ ఏమిటి, దాని మైంటెనెన్స్ ఎలా ఉంది క్షుణ్ణంగా పరిశీలించి గాలిలోకి వెళ్ళాలి. చాలా సందర్భాలలో మనము విన్న మాట కొంచెం ఎయిర్ ఇండియా ఫ్లైట్స్ గురించి అసంతృప్తి మాటలే. ఫ్లైట్ కనీసపు ఎత్తుఎగరకుండా క్రేష్ అయ్యిందంటే ఇంజన్ టెక్నికల్‌గా ఫాల్ట్ ఉందా అనేది తెలియవలిసిన విషయం. విషయాలు తరువాత తెలియవలిసినవి ఎన్నిఉన్నా అవి ఆక్సిడెంట్ అయిన తరువాత. మరి ముందుగా చేయవలసిన పనుల నిర్లక్ష్యం వల్లే కదా జరిగిందని అందరూ అనేమాట. ఎన్ని జరిగినా ఇదే పరిస్థితి పోస్ట్ మారటం హడావుడిలే..

-గార్లపాటి సీతారామయ్య, హైదరాబాద్

### పెరుగుతున్న కరోనా కేసులు


కరోనాతో మరణిస్తున్నవారి సంఖ్య రోజురోజుకు పెరుగుతున్నది. ఇటీవల మొదలైన కరోనా పట్ల అంత భయం లేకున్నా ఇప్పటికీ స్వీయ రక్షణ చర్యలు అవసరం అని ఈ మరణాలు చాటుతున్నాయి. అయితే దీనికి ప్రధాన కారణం ప్రజలలో కరోనా పట్ల పెరిగిన అవగాహన. ఏది ఏమైనా కరోనా పట్ల తగు జాగ్రత్త అవసరం అని చాటుతున్న సందర్భం ఇది.

-భారత అవినాష్, జనగామ

# రక్తదానంపై అవగాహన అవసరం

రామ కిష్టయ్య సంగనభట్ల

అన్ని దానాల కంటే ముఖ్యమైనది రక్తదానం. చావుతో కొట్టుమిట్టాడుతున్న మనిషిని బతికిస్తుంది రక్తం. ఎ, ఒ, బి, బ్లడ్ గ్రూపులను కనుగొన్న కార్ల్ లేండ్ స్టీనర్ జ్ఞాపకార్థం ఆయన పుట్టిన రోజైన జూన్ 14న 'ప్రపంచ రక్త దాతల దినోత్సవము' ను ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలలో జరుపు కుంటారు. రక్తదాతలకు ధన్యవాదాలు తెలిపేందుకు, సురక్షితమైన రక్తం ఆవశ్యకతను తెలియ జేసేందుకు, రక్తదాతల నుంచి సేకరించిన రక్తాన్ని భద్రపరచే విధానాలను మెరుగు పరచుకునేందుకు 2005 లో ఈ కార్యక్రమం ప్రారంభమయింది. ఈ సందర్భంగా రక్తదానం ఎలా చేయాలి, ఎవరు రక్తదానానికి అర్హులు, రక్తాన్ని దానం చేయడం వల్ల ఆరోగ్య ప్రయోజనాలేమిటి అనే విషయాలను తెలుసుకుందాం. రక్త దానం చేయాలంటే చాలామంది ముందుకు రారు. రక్తం తగ్గితే తమ ఆరోగ్యానికి ప్రమాదమని భయపడుతుంటారు. అయితే దీనిపై ప్రతి ఒక్కరికి అవగాహన రావాలి. ఎంత రక్తం బయటికి పోతే అంత స్వచ్ఛమైన రక్తం మళ్లీ తయారవుతోంది. దీంతో మనిషి మరింత ఆరోగ్యంగా ఉంటారని నిపుణులు చెబుతున్నారు. కారల్ ల్యాండ్ స్టీనర్ అనే వైద్య శాస్త్రవేత్త 1900 సంవత్సరంలో రక్తాన్ని తొలిసారిగా వర్గీకరించాడు. తన పరిశోధనల్లో నాలుగు రక్త వర్గాలను కనుగొన్నాడు. ఆ తర్వాత వీటిని మళ్లీ ప్రతి గ్రూపులోనూ నెగిటివ్, పాజిటివ్‌గా వర్గీకరణ చేశారు. రక్తాన్ని కృత్రిమంగా తయారు చేయడానికి వీలుకాదు. శరీరంలో అత్యంత కీలకమైన ద్రవరూప కణజాలం రక్తమే. మొత్తం శరీర బరువులో ఎనిమిది శాతం బరువు రక్తానిదే. రక్తాన్ని పరిశీలించాలనుకుంటే పరీక్ష నాళికలో వేసిన కొంత సేపటికే అది మూడు పొరలుగా విడిపోతుంది. ఈ మూడింటిలో ఎక్కువ మందం ఉన్న పొర, ఎండు గడ్డిరంగులో, పారదర్శకంగా పైకి తేలుతూ కనిపిస్తుంది. దీనిని 'ప్లాస్మా' అంటారు. దీని దిగువన, అతి తక్కువ మందంతో ఉండే తెల్లటి పొర తెల్లరక్త కణాలు. అట్టడుగున దరిదాపు ప్లాస్మా లేయర్ ఉన్నంత మందంగానూ ఎర్రటిపొర ఎర్రరక్త కణాలుగా గుర్తించవచ్చు. రక్తంలో మొత్తం 4000 విభాగాలున్నా అందులో ముఖ్యమైనవి నాలుగు మాత్రమే. ఇవి ఎముక మజ్జలో ఎప్పటికప్పుడు తయారవు తుంటాయి. అయితే దాతలు ఎవరైనా సరే రక్తాన్ని దానం చేసి, మరొకరి ప్రాణాలను కాపాడొచ్చు. రోగ నివారణ కోసం, ప్రమాదాల సమయంలో, విపత్కర ఆరోగ్య పరిస్థితుల్లో బాధితుల శరీరంలో రక్తం తగినంతగా లేకపోతే మరొకరి నుంచి రక్తాన్ని ఎక్కిస్తుంటారు. ఇలాఒకరి రక్తం మరొకరికి ఇచ్చే విధానమే రక్తదానం. ఇలా రక్తదానం చేయడం కేవలం సేవ మాత్రమేకాదు, ప్రతిఒక్కరి బాధ్యత. రక్తాన్ని తీసుకొనే వ్యక్తిని 'గ్రహీత' అని, ఇచ్చేవ్యక్తిని 'దాత' అని అంటారు. 'ఒ' గ్రూప్ రక్తం కలిగిన వారిని 'విశ్వదాత' అంటారు. రక్తం రంగు చూడడానికి అంతా ఒకేలా ఎర్రగా కన్పించినా కొంత మంది రక్తం కొన్ని గ్రూపుల వారికే ఉపయోగపడుతుంది. ఎవరు ఎవరికి రక్తం దానం చేయవచ్చంటే...



...ఎబి గ్రూప్ వారు ఎబి గ్రూప్ కి, ఎ గ్రూప్‌వారు, ఎబి గ్రూపుల వారికి, బి గ్రూప్ వారు బి, ఎబి గ్రూపుల వారికి, 'ఒ' గ్రూప్ వారు ఎ, బి, ఎబి, ఒ గ్రూప్‌ల వారందరికిదానం చేయొచ్చు. అదే విధంగా ఎవరు ఎవరి నుంచి రక్తం తీసుకోవచ్చంటే ఎబి గ్రూప్ వారు అన్ని గ్రూపుల వారి నుంచి. బి గ్రూప్ వారు బి, ఒ గ్రూపుల వారి నుంచి, ఎ గ్రూప్ వారు బి, ఒ గ్రూపుల వారి నుంచి, ఒ గ్రూప్ వారు ఒ గ్రూప్ నుంచి మాత్రమే రక్తాన్ని తీసుకోవాలి. తగినంత ఆరోగ్యంగా ఉంటూ 16 నుంచి 60 సంవత్సరాల వయసు లోపల ఉన్నవారెవరైనా రక్తదాతలు కావొచ్చు. 45 కేజీల కంటే అధిక శరీర బరువు కలిగిన వారు, రక్తపోటు, నాడీ రేటు, గుండె కొట్టుకునే స్థితి, సాధారణంగా ఉన్నవారు రక్తాన్ని దానం చేయవచ్చు. ఒక వ్యక్తి ప్రతి 34 నెలలకు ఒక్కసారి రక్తాన్ని దానం చేయొచ్చు. 18 ఏళ్ల నిండిన వారు జీవిత కాలంలో 168 సార్లు రక్తదానం చేయొచ్చు. ఈ లెక్కన ప్రతి ఒక్కరూ 672 మంది ప్రాణాలు కాపాడొచ్చు. రక్తాన్ని సేకరించిన తర్వాత 35నుంచి 45 రోజుల పాటు నిల్వ చేస్తారు. ఈ రక్తాన్ని మూడు రూపాల్లో విభజిస్తారు. రెడ్ సెల్స్, ప్లాస్మా, ప్లేట్లెట్స్ అనే ఈమూడు రకాలని ముగ్గురికి వారి వారి అవసరాలను బట్టి అందిస్తారు. రక్తం అవసరమైనవారికే కాదు. దానిని దానం చేసే దాతలకూ ఆరోగ్యానికి మేలు కలుగుతుంది. రక్తదాతలకు సాటి మనుషుల ప్రాణాలు కాపాడే అవకాశం లభిస్తుంది. ఇది సాటిలేని సంతృప్తిని ఇస్తుంది. రక్తదానం చేసేవారిలో గుండెకు సంబంధించిన రోగాలు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. తరచూ రక్తదానం చేయడం వల్ల శరీరంలో ఉత్పత్తయ్యే ఇనుము శాతం పూర్తి నియంత్రణలో ఉండడమే దీనికి కారణం. రక్తదానం క్యాన్సర్ బారిన పడే అవకాశాల్ని దాదాపుగా తగ్గిస్తుంది. రక్తదానం చేసేవారికి తమ శరీరానికి సంబంధించిన అనేక రకాలైన రక్త పరీక్షలను పూర్తిగా, ఉచితంగా చేసుకునే అవకాశం దొరుకుతుంది. దీనివల్ల రక్తదానం చేసేవారు తమకు తాము ఆరోగ్య వంతులుగా ఉండడానికి తగిన జాగ్రత్తలు తీసుకునే సదుపాయం ఉంది. రక్తదానం చేయడం వల్ల శరీరంలోని కేలరీలు ఖర్చు అవుతాయి. దీంతో బరువు పెరిగే ప్రమాదం నుంచి సులభంగా తప్పించుకోవచ్చు. కొవ్వు తగ్గుతుంది. రక్తపోటు నియంత్రణలో ఉండి, శరీరం ఫిట్‌గా ఉంటుంది. ఎర్ర రక్తకణాల్లో చెడు, మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడానికి రక్తదానం చాలా ఉపయోగకరం. శరీరంలో ఇనుము స్థాయిని సమతుల్యం చేస్తుంది. రక్తంలో ఎక్కువగా ఐరన్ ఉంటే గుండెకు హానిచేస్తుంది. కార్డియో వాస్కులర్ వ్యాధులను నివారించేందుకు రక్తదానం ఉపకరిస్తుంది. మహిళల్లో వయస్సు పెరిగిన తర్వాత రుతుస్రావం పూర్తిగా నిలిచి పోయినప్పుడు (మెనోపాజ్ సమయంలో) వారి శరీరంలో నిల్వ ఉండే ఐరన్ స్థాయిని సమతుల్యం చేసుకోవడానికి రక్తదానం చేయడం చాలా మేలు కలిగిస్తుంది. ఏటా మన దేశంలో 4 కోట్ల యూనిట్ల రక్తం అవసరమవుతుంటే, అందుబాటులో ఉన్నది కేవలం 40 లక్షల యూనిట్లు మాత్రమే. మానవ రక్తానికి ఎలాంటి ప్రత్యామ్నాయం లేదు. దేశంలో ఏటాకొత్తగా 10 లక్షల మంది క్యాన్సర్‌బాధి తులుగా తేలుతున్నారు. కీమోథెరపీ చికిత్స సందర్భంగా తరచూవారికి రక్తం అవసరం ఉంటుంది. రక్తదాన ప్రక్రియ పావుగంటలో పూర్తవుతుంది. మన శరీరంలో 10 యూనిట్ల రక్తం ఉంటే, ఒక యూనిట్ రక్తాన్నిదానం చేయవచ్చు. ●

మనవి


ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ఇజ్రాయెల్ దాడులతో పశ్చిమాసియా ఉద్రిక్తం

## దౌత్యమార్గంలో పరిష్కరించుకోవాలని సూచించిన భారత్



**వాషింగ్టన్/న్యూఢిల్లీ, జూన్ 13:** ఇరాన్‌పై 'ఆపరేషన్ రైజింగ్ లయన్' పేరుతో ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో పశ్చిమాసియా రణరంగంగా మారింది. ఈ ఉద్రిక్తతలపై భారత్ స్పందిస్తూ ఆందోళన వ్యక్తం చేసింది. దౌత్యమార్గాలతో సమస్యను పరిష్కరించుకోవాలని ఈ సందర్భంగా ఇరు దేశాలకు సూచించింది. భారత విదేశాంగ శాఖ శుక్రవారం ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేసింది. ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య నెలకొన్న పరిస్థితులపై న్యూఢిల్లీ ఆందోళన వ్యక్తం చేసింది. అణు కర్మాగారాలే లక్ష్యంగా జరిపిన దాడులతో సహా అన్ని విషయాలను నిశితంగా గమనిస్తున్నామని తెలిపింది. ఉద్రిక్తతలు మరింత తీవ్రతరం కాకుండా చూసుకోవాలని ఇరు దేశాలను కోరింది. దౌత్యపరమైన మార్గాల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని సూచించింది. ఇరాన్-ఇజ్రాయెల్‌తో తమకు సన్నిహితమైన సంబంధాలు ఉన్నాయని, సమస్యను పరిష్కరించుకునేందుకు తాము మద్దతిస్తామని ఈ సందర్భంగా న్యూఢిల్లీ పేర్కొంది. ఉద్రిక్తతల నేపథ్యంలో ఆయా దేశాల్లోని భారత కమ్యూనిటీలతో అక్కడి భారత రాయబార కార్యాలయాలు సంప్రదింపులు జరుపుతున్నాయని వెల్లడించింది. అక్కడి భారత పౌరులంతా అప్రమత్తంగా ఉండాలని, స్థానిక అధికారులు చెప్పే భద్రతా ప్రమాణాలను పాటించాలని కోరింది.

**దాడులను ఖండించిన సౌదీ:** కాగా.. ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడులు జరపడాన్ని సౌదీ అరేబియా తీవ్రంగా ఖండించింది. 'ఇరాన్‌పై ఇజ్రాయెల్ జరుపుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇవి ఆ దేశ సార్వభౌమాధికారాన్ని, భద్రతను బలహీనపరుస్తాయి. టెల్‌అవీవ్ దాడులకు దిగి అంతర్జాతీయ చట్టాలు, నిబంధలను ఉల్లంఘించింది' అని సౌదీ ఓ ప్రకటనలో పేర్కొంది. ఇరాన్ న్యూక్లియర్ ప్లాంట్, సైనిక స్థావరాలే లక్ష్యంగా టెల్‌అవీవ్ వైమానిక దాడులు చేసింది. ఈ దాడుల్లో ఇరాన్ పారామిలిటరీ రెవల్యూషనరీ గార్డ్ చీఫ్ హొస్సేన్ సలామీ మృతి చెందారు. ఆ దేశ మిలిటరీ చీఫ్ మహమ్మద్ బాఘేరి కూడా మరణించారు. కాగా ఇరాన్ అణు లక్ష్యాలను దెబ్బతీసేందుకు 'ఆపరేషన్ రైజింగ్ లయన్'ను ప్రారంభించామని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు పేర్కొన్నారు.

**ఇరాన్‌పై దాడుల గురించి ముందే తెలుసు: ట్రంప్**



ఇరాన్‌పై ఇజ్రా యెల్ చేస్తున్న దాడుల గురించి తమకు ముందే తెలుసని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. అయితే, ఈ దాడుల్లో తమ ప్రమేయం లేదని స్పష్టం చేశారు. ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ దీనిపై మాట్లాడారు. ఇరాన్ అణ్వాయుధాలు కలిగి ఉండకూడదని ఆయన స్పష్టం చేశారు. దీనిపై ఆ దేశం చర్చలకు తిరిగి రావాలని తాను కోరుకుంటున్నట్లు తెలిపారు. ఇక, ఇరాన్ ఏదైనా ప్రతీకార దాడులకు పాల్పడితే దాన్ని ఎదుర్కొనేందుకు తమ సెంట్రల్ కమాండ్ సిద్ధంగా ఉందని వ్యాఖ్యానించారు. దాని నుంచి అమెరికా తనను తాను రక్షించుకోవడంతోపాటు సిద్ధంగా ఉందన్నారు.

**ఇరాన్ గొప్ప దేశం కావొచ్చు కానీ..** ఇజ్రాయెల్ దాడులకు ముందు ట్రంప్ చేసిన పోస్టు ప్రస్తుతం వైరల్‌గా మారింది. 'ఇరాన్ అణు సమస్యను దౌత్యపరమైన మార్గాలతో పరిష్క రించుకునేందుకు మేం కట్టుబడి ఉన్నాం. దీనిపై చర్చలు జరపాలని నా అధికారులను ఆదేశించాను. అది గొప్ప దేశమే కావొచ్చు. కానీ, వారు ముందుగా అణ్వాయుధాలను కలిగి ఉండాలనే ఆశను వదులుకోవాలి' అని ట్రంప్ ట్రూత్ సోషల్‌లో రాసుకొచ్చారు. ఇదిలా ఉండగా ఇజ్రాయెల్ పూర్తిగా అప్రమత్తంగా ఉందని మిలిటరీ చీఫ్ ఆఫ్ స్టాఫ్ ఇయాల్ జమీర్ తెలిపారు. పదివేల మంది సైనికులను సరిహద్దు వద్ద సిద్ధంగాఉంచా మన్నారు. తమపై దాడులు చేయడానికి ప్రయత్నించేవారు ఎవరైనా భారీ మూల్యం చెల్లించు కుంటారని ఆయన ఈసందర్భంగా హెచ్చరించారు.

ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య నెల కొన్న తాజా ఉద్రిక్తతల నేపథ్యంలో పశ్చిమా సియా మళ్లీ రణరంగంగా మారింది. ఇరాన్ న్యూక్లియర్ ప్లాంట్, సైనిక స్థావరాలే లక్ష్యంగా టెల్‌అవీవ్ వైమానిక దాడులుచేసింది. ఈ దాడు ల్లో ఇరాన్ పారామిలిటరీ రెవల్యూషనరీ గార్డ్ చీఫ్ హొస్సేన్ సలామీ మృతి చెందారు. ఆ దేశ మిలిటరీ చీఫ్‌మహమ్మద్ బాఘేరి కూడా మరణిం చారు. కాగా ఇరాన్ అణు లక్ష్యాలను దెబ్బతీసేందుకు'ఆపరేషన్ రైజింగ్ లయన్'ను ప్రారంభించామనిఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు పేర్కొన్నారు. ఆ దేశ అణు కార్యక్రమానికి గుండె లాంటి ప్రదేశాన్ని ధ్వంసం చేశామన్నారు.

# విమానం నేలను తాకగానే
## 1000 డిగ్రీల ఉష్ణోగ్రతతో మంటలు



**అహ్మదాబాద్,జూన్ 13:** గుజరాత్‌లోని అహ్మదాబాద్ ఎయిరిండియా విమానం కుప్పకూలి ప్రమాదం జరిగిన తీరు, అనంతర పరిణామాలపై మరిన్నివివరాలు వెలుగులోకి వస్తున్నాయి. విమానం కూలిపోయిన ప్రదేశంలో దాదాపు 1000 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతతో మంటలు ఎగిసిపడ్డాయని, సహాయక చర్యలు చేపట్టడం అత్యంత క్లిష్టతరంగా మారిందని అధికారులు తెలిపారు. ఈ విమానంలో సుమారు 1.25 లక్షల లీటర్ల ఇంధనం ఉందని, అది పేలి మంటలు తీవ్రంగా వ్యాపించడంతో ఎవరినీ రక్షించే అవకాశం లేకుండా పోయిందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఇప్పటికే వెల్లడించారు. ఘటనపై ఎస్‌డీఆర్‌ఎఫ్ అధికారి ఒకరు మాట్లాడుతూ, "ప్రమాద సమాచారం అందిన వెంటనే మధ్యాహ్నం 2 నుంచి 2:30 గంటల సమయంలో మా బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. అప్పటికే స్థానికులు కొందరు హాస్టల్ శిథిలాల కింద చిక్కుకున్న వారిని కాపాడారు. అయితే, మంటలు తీవ్రంగా వ్యాపించడంతో పరిస్థితి అదుపు తప్పింది" అని వివరించారు. మరో అధికారి ప్రమాద స్థలంలోని భయానక వాతావరణాన్ని వివరిస్తూ, "మేము గతంలో అనేక సహాయక చర్యల్లో పాల్గొన్నాం, కానీ ఇంతటి విపత్తును ఎప్పుడూ చూడలేదు. విమాన ఇంధన ట్యాంక్ పేలిపోవడంతో పెద్ద అగ్నిగోళంలా మారింది. క్షణాల్లోనే అక్కడి ఉష్ణోగ్రత 1000 డిగ్రీల సెల్సియస్‌కు పెరిగింది. దీంతో ఎవరూ బయటపడే మార్గం లేకుండా పోయింది. మేము పీపీఈ కిట్లు ధరించి ఘటనా స్థలానికి వెళ్లినా, వేడి తీవ్రత అధికంగా ఉండటంతో సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం కలిగింది. ఆ ప్రాంతంలోని పక్షులు, కుక్కలు కూడా తప్పించుకోలేనంత వేగంగా ఉష్ణోగ్రత పెరిగింది. ప్రమాద స్థలంలో అనేక పక్షులు, శునకాలు కాలి బూడిదయ్యాయి. ఎటు చూసినా శిథిలాలే కనిపించాయి. వాటి కింద తీవ్రంగా కాలిపోయిన ప్రయాణికుల మృతదేహాలను గుర్తించడం సవాలుగా మారిందని ఆవేదన్యక్తం చేశారు.

# ఇరాన్ గగనతలం మూసివేత: ఎయిరిండియా సర్వీసుల దారిమళ్లింపు

**న్యూఢిల్లీ,జూన్ 13:** ఇరాన్ తన గగనతలాన్ని మూసివేయడంతో అంతర్జాతీయ విమానయాన మార్గాల్లో తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీని ప్రభావంతో ఎయిర్ ఇండియాకు చెందిన పలు విమానాలు తమ ప్రయాణాలను అర్ధాంతరంగా ముగించుకోవాల్సి వచ్చింది. శుక్రవారం తెల్లవారు జామున ముంబయి నుంచి లండన్ హీత్రూకు బయలుదేరిన ఎయిర్ ఇండియా విమానం ఏఐ129, గాలిలో సుమారు మూడు గంటల పాటు ప్రయాణించిన అనంతరం తిరిగి ముంబయి చేరుకుంది. ఫ్లైట్‌రాడార్24 వివరాల ప్రకారం ఏఐ129 విమానం ఉదయం 5:39 గంటలకు ముంబయి నుంచి టేకాఫ్ అయింది. అయితే, ఇరాన్ గగనతలాన్ని మూసివేయడంతో ప్రయాణాన్ని అర్ధాంతరంగా నిలిపివేసి విమానాన్ని వెనక్కి మళ్లించక తప్పలేదని తెలిసింది. ఈ ఘటనపై ఎయిర్ ఇండియా ప్రకటన విడుదల చేసింది. ఇరాన్‌లో నెలకొన్న



పరిస్థితులు, అక్కడి గగనతలం మూసివేత కారణంగా మా పలు విమానాలు దారి మళ్లించబడుతున్నాయి లేదా బయలుదేరిన చోటుకే తిరిగి వస్తున్నాయని ఎయిర్ ఇండియా వెల్లడించింది. ప్రయాణికులు మరియు సిబ్బంది భద్రతే తమకు అత్యంత ప్రాధాన్యమని సంస్థ పేర్కొంది. ముంబయి-లండన్ సర్వీసుతో పాటు ఇతర అంతర్జాతీయ ఎయిర్ ఇండియా విమానాలపైనా ఈ ప్రభావం పడింది. లండన్ హీత్రూ నుంచి ముంబయి వస్తున్న ఏఐ130 విమానాన్ని వియన్నాకు, న్యూయార్క్ నుంచి ఢిల్లీ వస్తున్న ఏఐ102 విమానాన్ని షార్జాకు, న్యూయార్క్ నుంచి ముంబై వస్తున్న ఏఐ116 విమానాన్ని జెడ్డాకు, లండన్ హీత్రూ నుంచి ఢిల్లీ వస్తున్న ఏఐ2018 విమానాన్ని ముంబయికి దారి మళ్లించారు. ముంబయి నుంచి న్యూయార్క్‌కు వెళ్తున్న ఏఐ119, ఢిల్లీ నుంచి వాషింగ్టన్‌కు వెళ్తున్న ఏఐ103 విమానాలు కూడా తాము బయలుదేరిన విమానాశ్రయాలకే వెనుదిరిగాయి. ఈ అంతరాయం వల్ల ప్రయాణికులకు కలిగిన అసౌకర్యాన్ని తగ్గించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని ఎయిర్ ఇండియా హామీ ఇచ్చింది. ప్రయాణికులకు వసతి, టికెట్ డబ్బు వాపసు (రీఫండ్) లేదా ఎటువంటి అదనపు రుసుము లేకుండా ప్రయాణ తేదీ మార్పు (రీషెడ్యూలింగ్) వంటి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపింది. ప్రయాణికులు వీలైనంత త్వరగా తమ గమ్యస్థానాలకు చేరుకునేలా ప్రత్యామ్నాయ మార్గాలను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు సంస్థ వివరించింది.

## ఇరాన్-ఇజ్రాయెల్ ఉద్రిక్తతలతో విమానసర్వీసులకు బ్రేక్
### 3 గంటలు ప్రయాణించి వెనక్కు వచ్చేసిన ఎయిరిండియా విమానం

**ముంబయి,జూన్ 13:** అంతర్జాతీయంగా నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు విమాన సర్వీసులపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఇజ్రాయెల్ జరిపిన దాడి కారణంగా ఇరాన్ తమ గగనతలాన్ని శుక్రవారం మూసివేసింది. ఈ పరిణామంతో ముంబై నుంచి లండన్ వెళ్లాల్సిన ఎయిర్ ఇండియా విమానం ఏఐ131ను అత్యవసరంగా దారి మళ్లించాల్సి వచ్చింది. అలాగే, మొత్తం 16 విమానాలను ఎయిరిండియా దారి మళ్లించడమో, వెనక్కి పిలిపించడమో చేసినట్టు సమాచారం. షెడ్యూల్ ప్రకారం నేడు ముంబైలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి లండన్‌లోని హీత్రూ విమానాశ్రయానికి బయలుదేరిన ఎయిర్ ఇండియా విమానం సాధారణంగా ఇరాన్ గగనతలం మీదుగా ప్రయాణిస్తుంది. అయితే, ఇజ్రాయెల్ జరిపిన సైనిక చర్య నేపథ్యంలో ఇరాన్ ప్రభుత్వం అప్రమత్తమైంది. ముందు జాగ్రత్త చర్యగా తమ దేశ గగనతలాన్ని తాత్కాలికంగా మూసివేస్తున్నట్టు ప్రకటించింది.

## పుకెట్ ఢిల్లీ ఎయిరిండియా విమానం అత్యవసర ల్యాండింగ్!

**పుకెట్(థాయిలాండ్),జూన్ 13:** థాయ్‌లాండ్‌లోని పుకెట్ నుంచి ఢిల్లీకి బయలుదేరిన ఎయిర్ ఇండియా విమానంలో శుక్రవారం ఉదయం తీవ్ర కలకలం రేగింది. విమానంలో బాంబు ఉందన్న బెదిరింపు రావడంతో అప్రమత్తమైన పైలట్, విమానాన్ని వెనక్కి మళ్లించి పుకెట్ అంతర్జాతీయ విమానాశ్రయంలో అత్యవసరంగా ల్యాండ్ చేశారు. ఆ సమయంలో విమానంలో 156 మంది ప్రయాణికులు ఉన్నారు. ఏరోనాటికల్ రేడియో ఆఫ్ థాయ్‌లాండ్ అధికారుల వివరాల ప్రకారం ఎయిర్ ఇండియాకు చెందిన ఏఐ 379 విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే పైలట్‌కు బాంబు బెదిరింపు గురించి సమాచారం అందింది. దీంతో ఆయన వెంటనే పుకెట్‌కు తిరిగి వెళ్లేందుకు అనుమతి కోరారు. పుకెట్ విమానాశ్రయ అధికారులు తక్షణమే స్పందించి, ఎయిర్‌పోర్ట్ కంటింజెన్సీ ప్లాన్‌ను అమలులోకి తెచ్చారు. బాంబు బెదిరింపుల సమయంలో అనుసరించాల్సిన నిర్దేశిత అత్యవసర నిబంధనల ప్రకారం ప్రయాణికులందరినీ విమానం నుంచి దించివేసి, సురక్షిత ప్రాంతానికి తరలించారు. అనంతరం అధికారులు విమానాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ప్రాథమిక సోదాల్లో ఎలాంటి బాంబు లభ్యం కాలేదని తాజా సమాచారం ద్వారా తెలిసింది. అయితే, విమానంలో ఒక బాంబు బెదిరింపు నోటు దొరికిందని అధికారులు ధ్రువీకరించారు. ఆ నోటును ఎవరు రాశారు, దానిని ఎవరు గుర్తించారు అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. ఈ నోటును కనుగొన్న ప్రయాణికుడిని అధికారులు విచారిస్తున్నట్లు సమాచారం. గత కొంతకాలంగా భారతీయ విమానయాన సంస్థలు, విమానాశ్రయాలకు నకిలీ బాంబు బెదిరింపులు వెల్లువెత్తుతున్న విషయం తెలిసిందే. గతేడాది తొలి పది నెలల్లోనే దాదాపు 1,000 వరకు ఇలాంటి తప్పుడు కాల్స్, సందేశాలు అందాయి.

# బోయింగ్ ప్రమాదంలో ఇద్దరు ఫ్లైట్ అటెండెంట్ల దుర్మరణం

**ఇంఫాల్, జూన్ 13:** ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం మణిపూర్‌లో తీవ్ర విషాదం నింపింది. ఈ దుర్ఘటనలో ఆ రాష్ట్రానికి చెందిన ఇద్దరు ప్రతిభావంతులైన యువతులు, ఎయిర్ ఇండియాలో ఫ్లైట్ అటెండెంట్లుగా పనిచేస్తున్న నంగ్థోయ్ శర్మ కొంగ్‌బ్రైలత్‌పమ్ (21), లామ్నుంథెమ్ సింగ్‌సన్ ప్రాణాలు కోల్పోయారు. ఈ సమాచారంతో వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు విషాదంలో మునిగిపోయారు. ఇంఫాల్‌లోని డీఎం కాలేజ్ ఆఫ్ కామర్స్‌లో క్యాంపస్ రిక్రూట్‌మెంట్‌లో నంగ్థోయ్ శర్మ ఎంపికయ్యారు. ముగ్గురు ఆడపిల్లల్లో రెండోదైన నంగ్థోయ్, టీనేజ్‌లోనే ఎయిర్ ఇండియాలో ఉద్యోగం సంపాదించి కుటుంబానికి ఆసరాగా నిలిచారు. ఆమె తండ్రి నందేశ్ కుమార్ శర్మ మాట్లాడుతూ 12న ఉదయం 11:30 గంటలకు నంగ్థోయ్ తన సోదరికి చివరిసారిగా ఫోన్ చేసింది. తాను లండన్ వెళ్తున్నానని, కొన్ని రోజులు మాట్లాడలేనని చెప్పింది. జూన్ 15న తిరిగి రావాల్సి ఉంది. అదే మాకు ఆమె చివరి మాటలవుతాయని ఊహించలేదని కన్నీటిపర్యంతమయ్యారు. ఆమె కాల్ చేసిన మూడు గంటల తర్వాత విమాన ప్రమాదం గురించి ఓ బంధువు ఫోన్‌లో చెప్పడంతో నంగ్థోయ్ సోదరి తీవ్ర ఆందోళనకు గురైంది. గత వారం అరమ్‌బాయ్ టెంగ్‌గోల్ సభ్యుడి అరెస్టుకు నిరసనగా కొన్ని ప్రాంతాల్లో ఇంటర్నెట్ సేవలు నిలిచిపోవడంతో వారికి ఆన్‌లైన్ వార్తలు అందుబాటులో లేవు. నంగ్థోయ్ మొదటి సెమిస్టర్ పరీక్షలు రాసిన వెంటనే స్నేహితులతో కలిసి ఎయిర్ హోస్టెస్ ఇంటర్వ్యూకు హాజరై ఉద్యోగం సాధించిందని,



ముంబైలో మణిపూర్‌కు చెందిన ఇతర ఎయిర్ ఇండియా ఉద్యోగినులతో కలిసి ఉండేదని ఆమె తండ్రి గుర్తుచేసుకున్నారు. ఎప్పటికైనా మణిపూర్‌లో స్థిరమైన ఉద్యోగం చేస్తుందని ఆశించామని తెలిపారు.

మరో మృతురాలు లామ్నుంథెమ్ సింగ్‌సన్ కుటుంబం 2023లో జరిగిన జాతి ఘర్షణల కారణంగా ఇంఫాల్‌లోని ఓల్డ్ లంబులేన్‌లో ఉన్న తమ సర్వస్వాన్నీ వదిలేసి వచ్చింది. ప్రస్తుతం వారు కాంగ్‌పోక్పి జిల్లాలో అంతర్గతంగా నిరాశ్రయులైన వ్యక్తులుగా (ఐడీపీలు) ఓ చిన్న అద్దె ఇంట్లో నివసిస్తున్నారు. లామ్నుంథెమ్ తండ్రి కొన్నేళ్ల క్రితం మరణించగా, ఆమె తల్లి నెమ్నెయిల్‌హింగ్ సింగ్‌సన్ ముగ్గురు పిల్లలను ఒంటరిగా పెంచారు. లామ్నుంథెమ్ ఆమెకు ఏకైక కుమార్తె. ప్రమాద వార్త తెలిసినప్పటి నుంచి స్థానికులు వారి ఇంటికి చేరుకుని ధైర్యం చెబుతున్నారు. తన కుమార్తె క్షేమంగా ఉందని ఏదైనా అధికారిక సమాచారం వస్తుందేమోనని తల్లి నెమ్నెయిల్‌హింగ్ ఇంకా ఆశతో ఎదురు చూస్తున్నారు. చివరిసారిగా తన తల్లికి ఫోన్ చేసినప్పుడు, తాను డ్యూటీ మీద అహ్మదాబాద్ వెళ్తున్నట్టు లామ్నుంథెమ్ చెప్పారని కుటుంబ సభ్యులు తెలిపారు.

# బోయింగ్ ప్రమాదంపై దర్యాప్తునకు పూర్తి సహకారం
## అమెరికా రక్షణశాఖ, ఫెడరల్ ఏవియేషన్ వెల్లడి

**వాషింగ్టన్,జూన్ 13:** అహ్మదాబాద్‌లో ఎయిర్ ఇండియాకు చెందిన బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ విమానం ఘోర ప్రమాదానికి గురై 265 మందికి పైగా మరణించినప్పటికీ, ప్రస్తుతానికి బోయింగ్ 787 విమానాల రాకపోకలను నిలిపివేయడానికి తక్షణ కారణాలు ఏవీ లేవని అమెరికా అధికారులు స్పష్టం చేశారు. ఈ దుర్ఘటనపై లోతైన దర్యాప్తు కొనసాగుతోందని, భద్రతే తమ ప్రథమ ప్రాధాన్యమని వారు తెలిపారు. అమెరికా రవాణా శాఖ కార్యదర్శి సీన్ డఫీ, ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్ఏఏ) తాత్కాలిక నిర్వాహకుడు క్రిస్ రోచెల్యూ మీడియాతో మాట్లాడుతూ ప్రమాదా నికి సంబంధించిన కొన్ని వీడియో క్లిప్‌లను చూశామని, అయితే బోయింగ్ 787 విమాన నమూనాలో భద్రతా లోపాలు ఉన్నాయని చెప్పడానికి ప్రస్తుతం తమ వద్ద ఎలాంటి సమాచారం లేదని వారు పేర్కొన్నారు. నిపుణులు ప్రమాద స్థలానికి వెళ్లి క్షుణ్ణంగా పరిశీలించాల్సి ఉంది. కేవలం వీడియోలను చూసి అంచనాలకు రావడం తొందరపాటు అవుతుంది. అది సరైన పద్ధతి కాదని డఫీ అన్నారు. భారతీయ అధికారులతో పాటు విమాన తయారీ సంస్థ బోయింగ్, ఇంజన్ల తయారీ సంస్థ జీఈ ఏరోస్పేస్‌తో కలిసి ఎఫ్ఏఏ, నేషనల్ ట్రాన్స్‌పోర్టేషన్ సేఫ్టీ బోర్డ్ (ఎన్టీఎస్బీ) బృందాలు దర్యాప్తు చేస్తున్నాయని డఫీ తెలిపారు. దర్యాప్తునకు సహకరించేందుకు ఇప్పటికే ఒక అమెరికన్ బృందం భారత్‌కు బయల్దేరిందని, అవసరమైతే మరిన్ని వనరులను పంపేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన హామీ ఇచ్చారు. దర్యాప్తులో భాగంగా విమాన ప్రయాణానికి సంబంధించి ఏదైనా ప్రమాద సంకేతం మా దృష్టికి వస్తే, దాన్ని తగ్గించడానికి తక్షణ చర్యలు తీసుకుంటామని రోచెల్యూ స్పష్టం చేశారు. భద్రతే మాకు అత్యంత ముఖ్యం. ప్రయాణికుల భద్రతకు పెద్దపీట వేస్తాం. దర్యాప్తులో వెల్లడయ్యే భద్రతా సిఫార్సులను అమలు చేయడానికి వెనుకాడబోమని డఫీ దృఢంగా చెప్పారు. అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం పట్ల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ విషాద సమయంలో భారత్‌కు అన్ని విధాలా సాయం అందించడానికి అమెరికా సిద్ధంగా ఉందని ప్రకటించారు. భారత్ ఒక పెద్ద, బల మైన దేశం వారు ఈ పరిస్థితిని అధిగమిం చగలరు. మా వైపు నుంచి ఎలాంటి సహాయం కావాలన్నా తక్షణమే అందిస్తామని వారికి తెలియజేశానని ట్రంప్ వ్యాఖ్యానించారు. ప్రస్తుతానికి బోయింగ్ 787 విమాన సర్వీసులు యథావిధిగా కొనసాగుతాయని, దర్యాప్తు పూర్తయ్యే వరకు ప్రయాణికులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు తెలిపారు. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలను వెలికితీయడంలో భారత్‌కు పూర్తిగా సహకరిస్తామని అమెరికా అధికారులు పునరుద్ఘాటించారు.

# ఇండో-చైనాలమధ్య నిలిచిన విమానసర్వీసుల పునర్ధురణ



**న్యూఢిల్లీ, జూన్ 13:** భారత్, చైనాల మధ్య నిలిచిపోయిన ప్రత్యక్ష విమాన సర్వీసులు త్వరలో తిరిగి ప్రారంభమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. గత ఐదేళ్లుగా నిలిచిపోయిన ఈ సేవలను పునరుద్ధరించడం ద్వారా ఇరు దేశాల మధ్య సాధారణ సంబంధాలను నెలకొల్పడంతో పాటు ఆర్థిక కార్యకలాపాలను తిరిగి గాడిలో పెట్టే దిశగా ఇది ఒక కీలకమైన ముందడుగుగా భావిస్తున్నారు. ఇరు దేశాల విమానయాన, దౌత్య అధికారులు గత కొన్ని నెలలుగా చర్చలను ముమ్మరం చేశారు. ప్రత్యక్ష విమాన సేవలను తిరిగి ప్రారంభించడానికి అవసరమైన కార్యాచరణ, నియంత్రణాపరమైన అంశాలపై సాంకేతిక బృందాలు కృషి చేస్తున్నాయి. 2020 ప్రారంభంలో కొవిడ్19 మహమ్మారి వ్యాప్తి, గల్వాన్ లోయ ఘర్షణలతో తలెత్తిన సరిహద్దు ఉద్రిక్తతల నేపథ్యంలో భారత్, చైనాల మధ్య ప్రత్యక్ష విమాన సేవలు నిలిచిపోయిన విషయం తెలిసిందే. అంతకుముందు బీజింగ్, షాంఘై, గ్వాంగ్‌జౌ, కున్‌మింగ్ వంటి చైనా నగరాల నుంచి న్యూఢిల్లీ, ముంబయి, కోల్‌కతా వంటి భారతీయ నగరాలకు పలు విమానయాన సంస్థలు వారానికి అనేక డజన్ల కొద్దీ విమానాలను నడిపేవి. ప్రస్తుతం జరుగుతున్న చర్చలు ప్రధానంగా విమానాశ్రయాలలో స్లాట్ కేటాయింపులు, గ్రౌండ్ హ్యాండ్లింగ్ సేవలు, నవీకరించిన నియంత్రణ ప్రక్రియలు వంటి కీలక కార్యాచరణ అంశాలపై దృష్టి సారించాయి. భారత్‌లో చైనా రాయబారి జూ ఫీహాంగ్ ఇటీవల మాట్లాడుతూ, ప్రత్యక్ష విమానాల పునరుద్ధరణపై ఆశాభావం వ్యక్తం చేశారు. "భారత్‌లో నేను కలిసిన ప్రతి ఒక్కరూ ఇరు దేశాల మధ్య ప్రత్యక్ష విమానాలను ఆశిస్తున్నారు. త్వరలోనే విమానాల పునరుద్ధరణ జరుగుతుందని నేను ఆశిస్తున్నాను" అని ఆయన తెలిపారు. విమాన కార్యకలాపాలను సూత్రప్రాయంగా తిరిగి ప్రారంభించడానికి ఇరు పక్షాలు అంగీకరించాయని, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ), దాని చైనా విభాగం సాంకేతిక ఏర్పాట్లను ఖరారు చేస్తున్నాయని భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ధ్రువీకరించింది. విమానాల పునరుద్ధరణకు కచ్చితమైన కాలపరిమితిని ఇంకా ప్రకటించనప్పటికీ, ఈ ప్రక్రియను వేగవంతం చేయడానికి ఇరు దేశాలు సుముఖత వ్యక్తం చేశాయి. 2025 మొదటి నాలుగు నెలల్లోనే చైనా భారతీయ పౌరులకు 85,000 వీసాలు జారీ చేసిన విషయం తెలిసిందే. దీంతో విమానాల పునరుద్ధరణ వాణిజ్యం, పర్యాటకం, విద్యా సంబంధాలను ప్రోత్సహిస్తుందని అంచనా వేస్తున్నారు. పౌర విమానయాన కార్యదర్శి ఉమ్లున్‌మాంగ్ ఉల్నామ్ మాట్లాడుతూ, చర్చలు ఇంకా ప్రాథ మిక దశలోనే ఉన్నాయని, అయితే కనెక్టివిటీని పునరుద్ధరించడంలో పరస్పర ఆసక్తి ఉందని పేర్కొన్నారు. గత కొన్నేళ్లుగా ఎదురైన అంతరాయాలను అధిగమించి, ద్వైపాక్షిక సంబంధాలను మెరుగుపరచడంలో విమాన సర్వీసుల పునరుద్ధరణ ఒక సానుకూల పరిణామంగా పరిగణించబడుతోంది. ఇది ఇరు దేశాలకు ఆర్థిక, సామాజిక ప్రయోజనాలను అందిస్తుందని భావిస్తున్నారు.

# మాజీ సిఎంకు కలిసిరాని లక్కీనంబర్..

**అహ్మదాబాద్,జూన్ 13:** అహ్మదాబాద్ నుంచి లండన్ బయలు దేరిన ఏఐ 171 బోయింగ్ విమానం ప్రమాదానికి గురైంది. గాల్లోకి లేచిన 30 సెకన్లకే కుప్పకూలిపోయిన ఘటనలో 241 మంది ప్రాణాలు కోల్పోగా, చనిపోయిన వారిలో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ కూడా ఉన్నారు. ఇక్కడ విషాదకరమైన విషయం ఏంటంటే విజయ్ రూపానీ జీవితంలో లక్కీ నెంబర్.. అన్ లక్కీ నెంబర్‌గా మారింది. లక్కీ నెంబర్ రోజే ఆయన ప్రాణాలు కోల్పోయారు. అది కూడా దారుణమైన స్థితిలో మరణించారు. మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీకి 1206 నెంబర్ అంటే పిచ్చి. ఆ నెంబర్‌ను తన లక్కీ నెంబర్‌గా భావించేవారు. ఆ నెంబర్‌తో సంబంధం ఉన్న రోజే ముఖ్యమైన కార్యక్రమాలు మొదలుపెట్టేవారు. కార్లకు, బైకులకూ అదే నెంబర్ తీసుకున్నారు. అయితే, ఊహించని విధంగా 1206(12వ తేదీ, 6 నెల) రోజే విమాన ప్రమాదంలో చనిపోయారు. ఆయన లండన్‌లోని తన కుటుంబాన్ని కలుసుకోవడానికి విమానం ఎక్కారు. ఇక్కడ ఆశ్చర్యకరమైన




విషయం ఏంటంటే రూపానీ విమానంలో కూర్చున్న సీటు నెంబర్ కూడా 12. విమానం ఎక్కిన సమయమూ 12.10. పాపం లక్కీ నెంబర్ ఆయన్ని ప్రమాదం నుంచి కాపాడలేకపోయింది. ఆయన విమానంలో కూర్చుని ఉండగా దిగిన చివరి ఫొటో ఒకటి సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇక, ప్రమాదం జరిగిన ప్రదేశానికి భారత ప్రధాని నరేంద్ర మోదీ వెళ్లారు. అక్కడ పర్యటించారు. అనంతరం ప్రమాదంలో గాయపడ్డ వారి దగ్గరకు వెళ్లి పరామర్శించారు. వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు.

# బోయింగ్‌ప్రమాదంపై పాక్ అగ్రనేతల సంతాపం

**కరాచి,జూన్ 13:** దేశ చరిత్రలోనే అత్యంత ఘోరమైన విమాన ప్రమాదాల్లో ఒకటైనా అహ్మదాబాద్ ఎయిరిండియా విమానం కూలిన ఘటనపై ప్రపంచ దేశాలు తీవ్ర విచారాన్ని వ్యక్తం చేశాయి. మన పొరుగున ఉన్న పాకిస్తాన్ కూడా ఈ విషాదకరమైన ఘటనపై స్పందించింది. పాకిస్తాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్, మాజీ ప్రధానమంత్రి నవాజ్ షరీఫ్, పీపీపీ పార్టీ అధ్యక్షుడు బిలావల్ భుట్టో జర్దారీ సహా పలువురు నేతలు సంతాపం తెలిపారు. పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఎక్స్ వేదికగా అహ్మదాబాద్ విమాన ప్రమాద మృతులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అహ్మదాబాద్ సమీపంలో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపట్ల తాను ఎంతో బాధపడినట్లు వెల్లడించారు. ఈ ఘటనలో తమ వారిని కోల్పోయి దుఃఖిస్తున్న బాధితుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ హృదయ విదారక విషాదం వల్ల ప్రభావితం అయిన వారందరి కోసం పాకిస్తాన్ ప్రార్థనలు చేస్తోందని షెహబాజ్ షరీఫ్ తనపోస్టులో వెల్లడించారు. షెహబాజ్ షరీఫ్ సోదరుడు, పాకిస్తాన్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ కూడా ఇదే రకమైన సందేశం ఇచ్చారు. ఈ ఘటన మానవత్వానికి అతీతమైనదని అని ట్వీట్ చేశారు. అహ్మదాబాద్‌లో జరిగిన హృదయ విదారక ఎయిరిండియా విమాన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ వినాశకరమైన నష్టం సరిహద్దులను దాటి భారత్, పాకిస్తాన్ ఉమ్మడి మానవత్వాన్ని గుర్తు చేస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బాధితులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. పాకిస్తాన్ పీపుల్స్ పార్టీ అధ్యక్షుడు, మాజీ విదేశాంగ మంత్రి భిలావల్ భుట్టో జర్దారీ కూడా సానుభూతిని తెలియజేశారు. అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే 242 మంది ప్రయాణికులతో వెళ్తున్న ఎయిరిండియా విమానం కూలిపోయిన విషాదకరమైన సంఘటన గురించి వినడం బాధ కలిగించిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తున్నానని తెలిపారు. ఈ ఘటనపై అంతర్జాతీయంగా ప్రపంచ నాయకులు ప్రాణ నష్టంపై తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈ ఘటన దృశ్యాలు తమ హృదయాలు కలిచివేసాయని ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు తెలిపారు.

# ఎయిర్‌లైన్స్ ఉద్యోగినని నమ్మించి 120సార్లు ఉచిత ప్రయాణం

## చివరకు పోలీసులకు చిక్కిన ఎయిర్‌వేస్ చీటర్

**ఫ్లోరిడా, జూన్ 13:** ఫ్లోరిడాకు చెందిన ఒక వ్యక్తి విమానయాన సంస్థల సిబ్బందిగా నటిస్తూ ఆరేళ్ల వ్యవధిలో 120సార్లకుపైగా విమాన ప్రయాణాలను ఉచితంగా చేసిన ఉదంతం వెలుగులోకి వచ్చింది. టిరాన్ అలెగ్జాండర్ అనే ఈ వ్యక్తి, పైలట్ లేదా ఫ్లైట్ అటెండెంట్‌గా నమ్మించి వివిధ ఎయిర్‌లైన్స్‌ను మోసం చేసినట్టు అధికారులు గుర్తించారు. అలెగ్జాండర్ ఏకంగా ఏడు వేర్వేరు విమానయాన సంస్థలలో తాను ఉద్యోగం చేస్తున్నట్టు చెప్పుకుని 'నాన్‌రెవ్' అంటే ఉద్యోగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం పద్ధతిలో ప్రయాణించాడు. ఇందుకోసం ఒక ఎయిర్‌లైన్‌కు చెందిన అంతర్గత టికెట్ పోర్టల్‌ను ఉపయోగించి ఇతర ఎయిర్‌లైన్స్‌లో కూడా టికెట్లు బుక్ చేసుకున్నాడు. ఈ మోసపూరిత చర్యలకు పాల్పడేందుకు అలెగ్జాండర్ అసలైన విమానయాన సంస్థల ఉద్యోగుల గుర్తింపు వివరాలను సంపాదించాడు. వారి బ్యాడ్జ్ నంబర్లను కూడా దొంగిలించి తాను ఆయా సంస్థల ఉద్యోగినని నిరూపించుకునే ప్రయత్నం చేశాడు. మొత్తం మీద ఉచిత ప్రయాణాల కోసం అతడు 30వేర్వేరు సెట్ల గుర్తింపు కోడ్స్‌ను ఉపయోగించినట్టు తేలింది. ఈ మోసపూరిత బుకింగ్‌లను అలెగ్జాండర్ ప్రధానంగా స్పిరిట్ ఎయిర్‌లైన్స్ ఉద్యోగుల ట్రావెల్ పోర్టల్ ద్వారా చేసినట్టు అధికారులు గుర్తించారు. చాలా విమానయాన సంస్థలకు ఇతర సంస్థలతో పరస్పర ఒప్పందాలు ఉంటాయి. దీనివల్ల ఒక సంస్థ ఉద్యోగులు తమ అంతర్గత ట్రావెల్ బుకింగ్ సైట్ ద్వారా ఇతర ఎయిర్‌లైన్స్‌లో కూడా టికెట్లు బుక్ చేసుకోవచ్చు. వారు ఉద్యోగంలో చేరిన తేదీ, బ్యాడ్జ్ నంబర్, వారు పనిచేస్తున్న సంస్థ పేరు వంటి వివరాలను నమోదు చేసి ఉచిత విమాన ప్రయాణాలను పొందాడు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్ వివరాల ప్రకారం అలెగ్జాండర్ 2018 నుంచి 2024 వరకు ఈ మోసపూరిత కార్యకలాపాలకు పాల్పడ్డాడు. ఇతర క్యారియర్‌ల ఉద్యోగిగా నటిస్తూ అతను స్పిరిట్ ఎయిర్‌లైన్స్‌లో 34 ట్రిప్పులు చేశాడు. అలెగ్జాండర్ ఫ్లైట్ అటెండెంట్‌గా అబద్ధం చెప్పి 120 కంటే ఎక్కువ ఉచిత విమాన ప్రయాణాలు బుక్ చేసుకున్నాడని కోర్టు పత్రాలు పేర్కొన్నాయి. ఈ ఆరోపణలు రుజువైతే అలెగ్జాండర్‌కు 20 సంవత్సరాల వరకు జైలు శిక్షతో పాటు భారీగా జరిమానా విధించే అవకాశం ఉంది.

# 30న భీమవరంలో పిసిసి అధ్యక్షురాలు షర్మిల పర్యటన

## -బహిరంగ సభకు ముమ్మర ఏర్పాట్లు - నియోజకవర్గాల వారీగా హరి కుమార్ రాజు సమావేశాలు



**నరసాపురం ప్రభాతవార్త** : ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఈనెల 30వ తేదీన పశ్చిమగోదావరి జిల్లా కేంద్రం భీమవరంలో విస్తృతంగా పర్యటించేందుకు నాయకులు కార్యకర్తలు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు పాతపాటి హరికుమార్ రాజు శుక్రవారం నరసాపురం వచ్చారు. నియోజకవర్గ సమన్వయ కమిటీ కోఆర్డినేటర్ సీనియర్ న్యాయవాది పోలిశెట్టి వెంకటస్వామి బాబ్జి లా ఆఫీసులో హరికుమార్ రాజు మీడియాతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులు జరగాల్సిన అభివృద్ధి ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు రైతాంగ ఇబ్బందులు సాగునీటి సమస్యలు తాగునీటి సమస్యలు రహదారులు తదితర అంశాలపై షర్మిల మాట్లాడతారని ఆమె సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా కార్యకర్తలు పెద్ద ఎత్తున విచ్చేయాలని పార్టీ అభిమానులు ప్రజలు బహిరంగ సభకు హాజరై షర్మిల సభను జయప్రదం చేయాలని కోరారు. పోలిశెట్టి బాబ్జి మాట్లాడుతూ నియోజకవర్గాల వారీగా అందరినీ సమన్వయ పరుస్తూ నియోజకవర్గాల్లో నెలకొన్న సమస్యలను కూడా క్రోడీకరిస్తూ పార్టీ అధ్యక్షురాలు షర్మిలకు తెలియజేస్తామన్నారు.



సభను జయప్రదం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు గాది వనమయ్య న్యాయవాది పోలిశెట్టి రఘురాం పార్టీ రాష్ట్ర నాయకులు కానూరి ఉదయభాస్కర్ బుజ్జి న్యాయవాది పోలిశెట్టి రఘురాం నాగేశ్వరరావు కామన ధనుంజయ కృష్ణారావు గుబ్బల చర్ల వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# పేదల వైద్యానికి డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు

## కలెక్టర్ నాగరాణి

**భీమవరం జూన్ 13ప్రభాతవార్త** : ఎన్టీఆర్ వైద్య సేవ ఉచిత చికిత్సలకు ఏ హాస్పిటల్ అయినా డబ్బులు వసూలు చేస్తే పెద్ద మొత్తంలో అపరాధ రుసుముతో పాటు, తీవ్రమైన కఠిన చర్యలు ఉంటాయని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి హెచ్చరించారు. శుక్రవారం భీమవరం కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరము నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధ్యక్షతన నిర్వహించిన డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ సేవలకు డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలపై 17 హాస్పిటల్స్ కు సంబంధించి వచ్చిన ఫిర్యాదులను విచారించారు. లేని జబ్బులను ఉన్నట్టుగా చూపించి వైద్యం చేయడమేనా మీ పని తీవ్ర స్వరంతో గర్జించారు. పేదల ప్రాణాలతో చెలగాటమాడుతారా అని ప్రశ్నించారు. ఏ చిన్న పొరపాటు జరిగిన ఎంతటి హాస్పటల్ నైనా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. పుట్టిన పిల్లలకు కామెర్లు లేకుండానే, కామెర్ల పేరిట ఫోటో థెరపీ పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నారని, ప్రైవేట్ హాస్పిటల్స్ లో పుట్టిన ప్రతిబిడ్డ రక్త నమూనాలను సేకరించి పరీక్షించడం జరుగుతుందని, ఫోటో థెరపీ అవసరం లేకుండానే చికిత్స చేసినట్లు తెలిస్తే తీవ్రమైన చర్యలు ఉంటాయన్నారు. ప్రజలు కూడా అవగాహన కలిగి ఉండాలని, ఆలోచన ధోరణిలో మార్పు రావాలని ప్రభుత్వ ఆసుపత్రిలలో మెరుగైన వసతులతో కూడిన ప్రసూతి సేవలను ఉచితంగా అందిస్తున్నారని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఒక ఆసుపత్రి డెంగ్యూ లేకుండానే డెంగ్యూ పేరిట వైద్యంచేసి డబ్బులు వసూలు చేసేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో డి ఎం అండ్ హెచ్ ఓ ఆదేశాల మేరకు సంబంధిత రోగుల నుండి శాంపిల్స్



కలెక్షన్ చేయడం, డెంగ్యూ అనేది వాస్తవం కాదని స్పష్టం కావడంతో ఎందుకు ఇలా చేయాల్సి వచ్చిందనీ సంబంధిత హాస్పిటల్ డాక్టర్ ని గట్టిగా నిలదీశారు. డెంగ్యూ పేరిట వసూలు చేసిన మొత్తానికి మూడు రెట్లు కలిపి అపరాధ రుసుముగా వసూలు చేయాలని ఆదేశించారు. అదే ఆసుపత్రి ఇంకొక కేసు కేసు విషయంలో రూ.80 వేలు వసూలు చేసినందుకు దానికి రెట్టింపు కలిపి అపరాధ రుసుముగా వసూలు చేయాలని ఆదేశించారు. స్మైల్ డెంటల్ హాస్పిటల్ అండ్ ఫేషియల్ సర్జరీ సెంటర్ ఎన్టీఆర్ వైద్య సేవ కింద చికిత్స చేయకుండానే చికిత్స చేసినట్లు బిల్లు క్లైమ్ చేశారు అనే అభియోగంలో వాస్తవం లేదని ధ్రువీకరించారు. తప్పుడు పిర్యాదులు చేసిన కూడా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. పిర్యాదుదారుని ఆరోపణలో వాస్తవఅవాస్తవాలను పూర్తిగా తెలుసుకుని, ఆధారాలతో వార్తలు వ్రాయాలని సున్నితంగా తెలియజేశారు. ఏ విధమైన ఆరోపణలు మీ దృష్టికి వచ్చిన ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు జిల్లా కోఆర్డినేటర్ తో ధృవీకరించుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. ప్రైవేట్ హాస్పిటల్స్ కు పేదవారు ఎంతో నమ్మకంతో అప్పు చేసి ఆర్థికంగా చితుకుపోతూ వైద్యానికి వస్తున్నారని, వారి బలహీనతను ఆసరాగా చేసుకుని వైద్యం పేరిటి అప్పులు పాలు చేయవద్దని, వారికి ఉన్న జబ్బుకు మాత్రమే వైద్యం చేసి పంపాలని అన్నారు. ఈ సమావేశంలో డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ జి గీతా బాయి, డి సి హెచ్ ఎస్ డాక్టర్ పి సూర్యనారాయణ, డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ కీర్తి శ్రవణ్, వర్మ హాస్పిటల్, తణుకు యాపిల్ హాస్పిటల్, రాజర్షి హాస్పిటల్, ఆర్కే గాయత్రి హాస్పిటల్, సూరి తేజ ఆర్థోపెడిక్ అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, యూనియన్ హాస్పిటల్స్ ఆఫ్ రామలక్ష్మి హెల్త్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్, శ్రీ సూర్య నర్సింగ్ హోమ్, స్టార్ హాస్పిటల్ ఎమర్జెన్సీ అండ్ క్రిటికల్ కేర్, తేజ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ కు సంబంధించిన డాక్టర్లు, వారి ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# ఏడాదిలో 250 మందికి రూ. 3.50 కోట్లు సీఎం రిలీఫ్ ఫండ్

- దరఖాస్తు చేసుకున్న వారిలో 98 శాతం మందికి లబ్ధి
- బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే రాధాకృష్ణ

**తణుకు, జూన్ 13 ( ప్రభాత వార్త):** కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తణుకు నియోజవర్గంలో సుమారు 250 మందికి రూ. 3.50 కోట్ల మేర సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా చెక్కులు అందజేసినట్లు తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ వెల్లడించారు. గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వ హయాంలో ఎంతోమంది ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా సాయం పొందాలని దరఖాస్తులు చేసుకున్నప్పటికీ అప్పటి నేతలు వాటిని బుట్ట దాఖలు చేశారని ఆరోపించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా తణుకు పట్టణంతోపాటు రూరల్ మండలంలో 22 మందికి రూ. 20.54 లక్షలు ఆర్థిక సహాయాన్ని అందజేసినట్లు చెప్పారు. శుక్రవారం కూటమి కార్యాలయంలో బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసి మాట్లాడారు. ఎన్టీఆర్ ఆరోగ్య సేవలో లేని శాస్త్ర చికిత్సలకు సంబంధించి ఖర్చు చేసిన నిధులను సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



ఆర్థిక సాయం చేస్తున్నారని అన్నారు. ఏడాది కాలంగా సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల్లో 98 శాతం లబ్ధిదారులకు ఆర్థిక సాయం చేసినట్లు వెల్లడించారు. పేద, దిగువ, మధ్యతరగతి కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. అర్హత కలిగి ఎన్టీఆర్ ఆరోగ్య సేవలో లబ్ది పొందలేని వారి కుటుంబాలకు ఆర్థిక చేయూత అందించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో రిలీఫ్ ఫండ్ ఇస్తున్నట్లు ఎమ్మెల్యే రాధాకృష్ణ అన్నారు ,తణుకు పట్టణం 4వ వార్డ్ కి చెందిన జక్కంశెట్టి నాగమణి గారి అనారోగ్య కారణంతో బాధపడుతుంటే రూ. 10 లక్షల ఆర్థిక సాయం క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న నాగమణికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ. 10 లక్షల రియంబర్స్మెంట్ ఇప్పించడం జరిగింది అని తెలియజేశారు,ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గత వైకాపా పాలన అధోగతి

## ఏడాది కూటమి ప్రభుత్వానిది సుపరిపాలన - ఆచంట ఎమ్మెల్యే పితాని

**పెనుమంట్ర, జూన్-13, ప్రభాతవార్త:** గత ఐదేళ్ల వైసిపి పాలనలో, అరాచకం, విధ్వంసాల పాలన సాగిందని ప్రజలు జగన్ రెడ్డిని ఇంటికి పంపించి ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. శుక్రవారం పెనుమంట్ర మండలం మార్టేరు గ్రామంలో పల్లె పల్లెకు మన పితాని సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మీరు ఇచ్చిన అధికారంతో కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ ఎన్డీఏ కూటమి పాలన సుపరిపాలన అందిస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ రెండు కళ్ళుగా ముందుకు సాగుతుందని కితాబు ఇచ్చారు. ప్రజలకు జన రంజిక పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు అభినందనలు తెలిపారు. ఎన్నికల్లో ఏదైతే హామీ ఇచ్చాను సూపర్ సిక్స్ పథకాలను ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందుబాటులోకి



తీసుకొస్తున్నట్లు ప్రకటించారు జులై నెలలో అన్నదాత సుఖీభవ అమలు చేసేందుకు ముఖ్యమంత్రి కృతనిత్యంతో ఉన్నారని అన్నారు. భూ హక్కు చట్టాన్ని రద్దు చేసిన కూటమి ప్రభుత్వం వృద్ధులకు దివ్యాంగులకు మంచాన్ని పట్టిన రోగులకు పింఛన్లు పెంచి ఇచ్చామని అన్నారు. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తాం ఇస్తున్నామని తల్లికి వందనం పథకం ద్వారా ఒక్కొక్క విద్యార్థికి 15 వేల రూపాయలు బ్యాంకులో జమవుతున్నాయని వెల్లడించారు. డా. సర్వేపల్లి రాధాకృష్ణ విద్య మిత్ర, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం సూపర్ ఫైన్ బియ్యాన్ని ప్రభుత్వం అని అన్నారు. కూటమి ప్రభుత్వాన్ని అమరావతి రాజధాని నిర్మాణాన్ని జీర్ణించుకోలేని జగన్ రెడ్డి బ్యాచ్ వేశ్యుల రాజధానిగా సాక్షి మీడియాలో చర్చ వేదిక జరగడాన్ని తీవ్రంగా ఖండించారు. బే షరతుగా జగన్ రెడ్డి మహిళలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సాక్షి మీడియా ప్రచారాలను నిలుపుదల చేయాలని కోరారు. ఇళ్ల పట్టాలకు వసూళ్ల చేసిన సొమ్మును వెనక్కి ఇవ్వాలని లేకుంటే క్రిమినల్ చర్యలు తప్పవని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో దిగమర్రు -కొవ్వూరు హైవే రహదారి నిర్మాణం పూర్తి చేస్తామని, వశిష్ట గోదావరిపై పి గన్నవరం నుండి కోడేరు వరకు బ్రిడ్జి నిర్మాణం చేపడితే మార్టేరు కేంద్ర బిందువు అవుతుందన్నారు. మార్టేరు తోక పేట నుండి కొట్టాల పరవరుకు రోడ్డు నిర్మాణం చేపడుతున్నామని మార్టేరు తోక పేట వరకు సిమెంట్ రోడ్డు నిర్మిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు వెలగల బుల్లిరామి రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు గుడిమెట్ల లక్ష్మణ్ రెడ్డి కోనాల శ్రీనివాసరెడ్డి,, మండల తాసిల్దార్ వై రవికుమార్ ఎంపీడీవో ఎంఎస్ ప్రభాకర్ రావు క్లస్టర్ ఇంచార్జ్ కర్రీ అచ్యుతారామిరెడ్డి, తేతలి రాజారెడ్డి జనసేన మండల అధ్యక్షులు కోయ కార్తీక్, ఆలీ, బిజెపి మండల అధ్యక్షులు రవి, నీటి సంఘం అధ్యక్షులుఇందుకూరి వెంకట నరసింహరాజు, కడలి ఏడుకొండలు సత్తిసాయి ఆదినారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తల్లికి వందనం ఒక వరం - సీకేపాడు ఛానల్ చైర్మన్ పూర్ణ

**చాట్రాయి, జూన్ 13, ప్రభాతవార్త** : పిల్లల చదువుల కోసం తల్లికి వందనం పథకాన్ని అమలులోకి తీసుకురావటం మహిళలకు ఒక వరమని సీకే పాడు ఛానల్ చైర్మన్ మంచిన పూర్ణచంద్రరావు అన్నారు. చాట్రాయి మండలం కోటపాడు గ్రామంలో తల్లికివందనం మరియు సుపరిపాలన ఏడాది పూర్తయిన సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని విద్యార్థుల తల్లులు అందరికీ కానుకగా ఎన్నికల హామీల్లో భాగంగా 'సూపర్ 6'లో ఒకటైన 'తల్లికి వందనం' పథకం అమలు చేస్తున్నారండి ఆయన చెప్పారు. అర్హులైన విద్యార్థుల



ప్రతి తల్లి ఖాతాలో నేరుగా 'తలికి వందనం' పథకం అందుతుంది. 67 లక్షల మంది విద్యార్థుల తల్లులకు ఖాతాల్లో నగదు జమ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కోటపాడు గ్రామం లో 365 మంది లబ్ధిదారులు ఉన్నారని ఒక బిడ్డ ఉన్నా,నలుగురు ఉన్నా అందరికీ తల్లికి వందనం కూటమి ప్రభుత్వంలో మహిళల జమ చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమం లో సింగారపు స్వప్న , సోమవారపు లక్ష్మి , మంచిన ఝాన్సీ , బొంతు స్వాతి , చీకటి కవిత , పాకలపాటి నాగలక్ష్మి , జువ్వ సుకన్య తదితర నాయకులు , కార్యకర్తలు , మహిళలు , విద్యార్థులు పాల్గొన్నారు

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# రూ.2వేల కోట్ల పెట్టుబడి : పదివేల మందికి ఉపాధి కల్పన

## ఫలించిన ఎమ్మెల్యే రోషన్ కుమార్ కృషి

**జంగారెడ్డిగూడెం, ప్రభాత వార్త:** చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ ఆధ్వర్యంలో ఆయనతో ఉన్న స్నేహ సంబంధాలతో యు కె నుండి వచ్చిన విదేశీ పెట్టుబడుదారుల బృందంనకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో గురువారం జరిగిన చర్చలు ఫలించాయి. రాష్ట్రంలో రూ. 2వేల కోట్ల పెట్టుబడులు పెట్టడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో జరిగిన చర్చల్లో పెట్టుబడిదారులు బృందం రాష్ట్రంలో వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టడానికి సుముఖత వ్యక్తం చేసింది. ఈ పెట్టుబడుల ద్వారా పదివేల మందికి ఉపాధి కల్పన దిశగా చర్యలు తీసుకోనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోషన్ కుమార్ చొరవను,కృషిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



అభినందించారు.

# కాలువలు, చెరువులు, గట్లుఆక్రమణలుతొలగించాలి

## జె.సి. రాహుల్ కుమార్ రెడ్డి

**భీమవరం జూన్ 13ప్రభాతవార్త** :జిల్లాలోని కాలువలు, చెరువులు, గట్లు ఆక్రమణలను గుర్తించి తొలగించుటకు కార్య చరణ ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులు ఆదేశించారు. శుక్రవారం జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో వాచ్ డాగ్ కమిటీ సభ్యులు రెవిన్యూ డివిజన్ అధికారులతో ఆక్రమణదారుల నుండి కాలువలు, చెరువులు ట్యాంక్ గట్లు రక్షణ కోసం జిల్లాస్థాయి వాచ్ డాగ్ కమిటీ సమీక్ష సమావేశమును జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి,మాట్లాడుతూ సి సి ఎల్ ఏ చీఫ్ కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలోని చెరువులు, కాలువలు గట్లపైన గల ఆక్రమణలు గుర్తించి తొలగించుటకు కార్యచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆయన ఆదేశించారు. జిల్లాలో ఫ్యాక్టరీలు, చిన్న తరహా పరిశ్రమలు, వాణిజ్య వ్యాపారాలు, సెప్టిక్ ట్యాంకులు వలన మంచినీటి కాలువలు, చెరువులు కలుషితంమయ్యే ప్రదేశాలను గుర్తించి తొలగించాలని పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, సంబంధిత శాఖల అధికారులును ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ



మొగిలి వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఖతీబ్ కౌసర్ భానో, ఏసీబీ శ్రీలక్ష్మి, కలెక్టరేట్ ల్యాండ్ సూపర్డెంట్ సిహెచ్ రవికుమార్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఎనాలిస్ట్ తేజస్వి, భీమవరం, తాడేపల్లిగూడెం, తణుకు, పాలకొల్లు, నరసాపురం, ఆకివీడు మున్సిపల్ కమిషనర్లు, రామచంద్రారెడ్డి, ఎం ఏసుబాబు, టి.రామ్ కుమార్, బి విజయ సారథి, ఎం.జి కృష్ణమోహన్, మున్సిపల్, ఇరిగేషన్, డ్రైన్స్, డి ఈ లు, పబ్లిక్ హెల్త్, టౌన్ ప్లానింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి పాలన పట్ల సంతృప్తి- డా. రాజ్యలక్ష్మి

**నరసాపురం ప్రభాత వార్త** :కూటమి ప్రభుత్వం వచ్చి సంవత్సరం అయిన సందర్భంగా వనితా క్లబ్ ఆధ్వర్యంలో రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు, పశ్చిమ గోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు డా. రాజ్యలక్ష్మి తన నివాసంలో కేక్ కట్ చేసి ఆనందం వ్యక్తం చేశారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికలముందు రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా తెలుగుదేశం , జనసేన , బి.జె.పి కూటమిగా ఏర్పడి ఎన్నికల్లో విజయ దుందుభి మోగించి ఎన్నికల మేనిపెస్టోలో పొందుపరిచిన సంక్షేమ పథకాలను అమలు చేస్తూ కూటమి ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువయిందన్నారు డా. రాజ్యలక్ష్మి. సూపర్ సిక్స్ పథకంలో ఉన్నటువంటి ఉచిత గ్యాస్ పంపిణీ ఎప్పుడో మొదలయం దన్నారు. దివ్యాంగులకు 6000 ఫించను వస్తుందన్నారు. ఈ రోజు తల్లికి



వందనం పథకం ద్వారా అర్హులయిన ప్రతి ఒక్కరికి 13,000 వారి ఖాతాలో జమచేయడం మొదలయిందన్నారు. రాజ్యలక్ష్మి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ని నవ్యాంధ్ర ప్రదేశ్ చేసే దిశగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వని తాక్లబ్ కార్యదర్శి బండి స్వర్ణలత, సహాయ కార్యదర్శి తోట భారతి, చెన్నాలక్ష్మి, గంటా వెంకటరమణ, గంధం రాధిక, నాగమణి, కుసుమ, మాధవి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినికి ప్రోత్సాహ బహుమతి

ఆగిరిపల్లి జూన్ 13 ప్రభాతవార్త. :స్థానిక ఉన్నత పాఠశాలలో 24 25 విద్యా సంవత్సరంలో పదవ తరగతి ఫలితాల్లో 582 మార్కులు సాధించిన నక్క హేమ నాగ త్రివేణి కి 28 వేల రూపాయలు ప్రోత్సాహ బహుమతి వస్త్రాలను పాఠశాల సిబ్బంది శుక్రవారం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు పుష్పలత మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అందజేయడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులకు మరింత ప్రోత్సాహాన్ని కలుగచేయడానికి ప్రోత్సాహ బహుమతి ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థిని అభినందించారు.



# తల్లికి వందనం సంరక్షకుల ఖాతాల్లో జమ

**ఆగిరిపల్లి జూన్ 13 ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అవుతున్న సందర్భంగా ఎన్నికల హామీల మేరకు సూపర్ సిక్స్ లో కీలక హామీ" తల్లికి వందనం" కి సీఎం చంద్రబాబు గ్రీన్ సిగ్నల్ ఇవ్వగా శుక్రవారం మండల వ్యాప్తంగా చదువుకునే విద్యార్థులకు డబ్బులు సంరక్షకుల ఖాతాలో జమవుతున్నవి. మండల విద్యాధికారులైన సర్వేశ్వరరావు, ఆనంద్ కుమార్ లు మాట్లాడుతూ ఆగిరిపల్లి గ్రామంలో సుమారు 1500 మంది విద్యార్థులకు తల్లికి వందనం మంజూరు అయినాయని, సంరక్షకుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు.

# పదిమందికి సాయపడే రవిని కాలం మింగేసింది

## - ఆర్టీసీ ఉద్యోగి రావి రవికుమార్ మృతి

## చిట్టవరంలో విషాదఛాయలు - ఆర్టీసీ ఉద్యోగుల దిగ్భ్రాంతి

**నరసాపురం ప్రభాత వార్త** : మంచివాడు రా....అంటారు. పదిమందికి సాయపడే వారిని మనతో ఎక్కువ కాలం ఉండరు చూస్తే కాలానికి కూడా కంటగింపేమో. రవికుమార్ మరణం అచ్చం అలాంటిది. అతి చిన్న వయసులోనే మృత్యువాత పడ్డ రావి ఆయన స్వగ్రామం చిట్టవరం కన్నీటి పర్యంతమైంది. ఆర్టీసీ ఉద్యోగులు కూలబడిపోయారు. రవికుమార్ కష్టపడి కింద నుండి పైకి వచ్చారు. అందరికీ తలలో నాలుకలా ఉంటారు. ఏలూరు పశ్చిమ జిల్లాల్లో ఆయన తెలియని వ్యక్తులు లేరు. విద్యార్థి నాయకుడి నుండి ఆర్టీసీ ఉద్యోగి వరకు ఆయన ప్రస్థానంలో ఎన్నెన్నో స్నేహపు ఆనవాళ్లు. ఎప్పుడూ చిరునవ్వుతోనే కనబడేవారు. గుండె ఆపరేషన్ ఇటీవలే విజయవాడలో చేయించుకున్నారు. కానీ ఆరోగ్యం కుదుటపడకపోవడంతో హఠాత్తుగా కన్నుమూశారు. ఆయనకు భార్యా పిల్లలు ఉన్నారు. శనివారం చిట్టవరం గ్రామంలో అంత్యక్రియలు నిర్వహిస్తారు.



పలువురు ప్రజాప్రతినిధులు ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు సిపిఐ జిల్లా రాష్ట్రస్థాయి నాయకులు రవికుమార్ మరణం పట్ల తీరని ఆవేదన వ్యక్తం చేశారు. అందరికీ సాయపడే గొప్ప మిత్రుని కోల్పోయామని పలువురు కంటతడి పెట్టారు. సాయపడే చేతులు మిన్న అనేందుకు రవి లాంటి వారే ఎంతో గొప్ప ఉదాహరణ. వెళ్లిపోయావా మిత్రమా నీ చిరునవ్వుల జ్ఞాపకాలను మాకు వదిలి... అంటూ ఆయన స్నేహితులు వలవల కన్నీళ్లు కార్చారు.

## మాస్టర్ ప్లాన్ ప్రకారం జంగారెడ్డిగూడెంను అభివృద్ధి చేస్తా



జంగారెడ్డిగూడెం, ప్రభాతవార్త: జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీ అభివృద్ధికి రూపొందించిన మాస్టర్ ప్లాన్ ప్రకారం అభివృద్ధి చేస్తానని మున్సిపల్ చైర్ పర్సన్ బత్తిన నాగలక్ష్మి అన్నారు. మున్సిపల్ కార్యాలయం లో శుక్రవారం మాస్టర్ ప్లాన్ ను చైర్ పర్సన్ బత్తిన నాగలక్ష్మి, కమిషనర్ కె.వెంకటరమణ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు చిటికెల అచ్యుత రామయ్య,పిపిఎన్ చంద్రరావు, కనుమూరి లావణ్య, నాయకులు నౌడు గణేష్ యాదవ్,బత్తిన చిన్నా, పెసరగంటి త్రిమూర్తులు, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో తాగునీటి వాటర్ పైప్ లైన్ నిర్మాణమునకు రూ.60 లక్షలు




జంగారెడ్డిగూడెం, ప్రభాతవార్త: జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీలో రాబోయే రోజుల్లో పట్టణంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా సుమారు రూ.60లక్షలతో వాటర్ పైప్ లైన్ ను వేయటం జరుగుతుందని మున్సిపల్ చైర్ పర్సన్ బత్తిన నాగలక్ష్మి తెలిపారు. శుక్రవారం పట్టణంలో వాటర్ పైప్ లైన్ పనులను ఆమె పర్యవేక్షిస్తూ వీటిని త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ ఫణి భూషణరావు,కౌన్సిలర్లు చిటికెల అచ్యుతరామయ్య, నాయకులు బత్తిన చిన్నా, పెసర గంటి త్రిమూర్తులు,కంచుమర్తి ప్రకాష్,ఏఈ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి - తోట సీతారామలక్ష్మి.



భీమవరం జూన్ 13 ప్రభాతవార్త: భీమవరం నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో ప్రతి శుక్రవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికను నియోజకవర్గం ఇంచార్జ్ పోలిట్ బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి నిర్వహించారు. ఈసందర్భంగా తోట సీతారామలక్ష్మీ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని పరిష్కారం కానటువంటి సమస్యలను కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ భీమవరం ఎమ్మెల్యే పిఏసి చైర్మన్ పులపర్తి రామాంజనేయులు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరింప చేయించాలని టిడిపి నాయకులకు సూచించారు. ఈకార్యక్రమంలో భీమవరం పట్టణ టిడిపి అధ్యక్ష కార్యదర్శులు మద్దుల రాము,చెల్లబోయిన గోవింద్ గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ పామర్తి వెంకటరామయ్య రజక కార్పొరేషన్ డైరెక్టర్ ఉప్పులూరి చంద్రశేఖర్ కృష్ణబలిజ సాధికార కమిటీ రాష్ట్ర సభ్యుడు గంటా త్రిమూర్తులు టిడిపి నాయకులు గూడూరి సుబ్బారావు, నేదునూరి గంగాధర్ తిలక్ యలమంచిలి శ్రీనివాస్ విన్నకోట వినాయక్ కౌరు పృథ్వీశంకర్ ఎండి ఫిరోజ్ ములుగుర్తి శ్రీనివాస్ బొత్స వెంకటరమణ మద్దుల మూర్తి నక్క గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

## కను విందైన “బ్రహ్మ కమలం”



పెనుమంట్ర-ప్రభాతవార్త :మండలంలోని మార్టేరు పుంత వీధిలో చింత నారాయణ రెడ్డి ఇంటి వద్ద వికసించిన బ్రహ్మ కమలం చూపర్లను ఆకట్టుకుంటుంది.హిందూ పురాణాల ప్రకారం బ్రహ్మ కమలాన్ని దైవ పుష్పంగా భావిస్తారు. ఈ పుష్పం రాత్రిపూట వికసిస్తుంది. కాబట్టి పుష్పాన్ని చూడటం అదృష్టంగా భావిస్తారు. ఈ పుష్పం వైద్య పరంగా కూడా ఉపయోగపడుతుంది. ఈ పుష్పాన్ని ఇంట్లో ఉంచడం ద్వారా సానుకూల శక్తి వస్తుందని ప్రజలు నమ్మకం. అందుకే ఈ పుష్పాలు అత్యంత ఆరుదుగా కనిపిస్తాయి. ఈ పుష్పం సంవత్సరానికి ఒకసారి పూస్తాయని ఆయన అన్నారు.

## సామూహిక అక్షరభ్యాస కార్యక్రమం.



పోడూరు, (పెనుమంట్ర) జూన్-13, ప్రభాతవార్త: మండలంలోని జిన్నూరు గ్రామంలో బడి పిలుస్తోంది, సామంహిక అక్షరాభ్యాస కార్యక్రమం శుక్రవారం జరిగింది. ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ జమ్ము బేబీ మహాలక్ష్మి హాజరయ్యారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలను తల్లిదండ్రులు బాధ్యతతో పిల్లలను స్కూల్ పంపించాలని అన్నారు. చదువు యొక్క ఆవశ్యకతను పిల్లలు, తల్లిదండ్రులు గుర్తించాలన్నారు అంతే కాకుండా పిల్లల ఆరోగ్యం గురించి శుభ్రత, పరిశుభ్రత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దాసరి రత్నరాజు, ధనుంజనేయులు ఎంపీటీసీ తులసిరావు, జెడ్ సూరిబాబు, కడలి పద్మావతి, ఏసిడిపిఓ పి నాగేశ్వరరావు ప్రధానోపాధ్యాయులు, ఐసిడిఎస్ సూపర్వైజర్ హేమతులసి, అంగన్వాడి కార్యకర్తలు, కూటమి నాయకులు, పిల్లల పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్యార్థి మిత్ర కిట్లు పంపిణీ



జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త: రాష్ట్రంలో పాఠశాలలు తెరిచిన వెంటనే మొట్టమొదటిసారిగా ఎన్నడూ లేని విధంగా శ్రీ సర్వేపల్లి రాధా కృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్టును విద్యార్థులకు అందచేశారు. విద్యార్థుల కోసం కృషి చేస్తున్న రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబు కు ప్రత్యేకంగా చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ అభినందనలు తెలిపారు. చింతలపూడి పట్టణంలోని జిల్లా పరిషత్ సుబ్బరాజు హైస్కూల్ నందు శుక్రవారం ఎమ్మెల్యే రోషన్ కుమార్ విద్యార్థులకు విద్యార్థి మిత్ర కిట్టును అందజేశారు. విద్యార్థులు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు ధన్యవాదాలు అంటూ హర్షద్వనాలు వ్యక్తం చేశారు.

## మధ్యాహ్న భోజనం పథకాన్ని సక్రమంగా అమలు చేయాలి


చాట్రాయి, జూన్ 13, ప్రభాతవార్త ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మధ్యాహ్న భోజన పథకాన్ని సక్రమంగా ఏజెన్సీలు అమలు చేయాలని మండల విద్యాశాఖ అధికారి వి బ్రహ్మాచారి అన్నారు. మండలంలోని సి గుడిపాడు జిల్లా పరిషత్ హై స్కూల్ లో సన్న బియ్యము నాణ్యత, మరియు ఆహారం యొక్క రుచిని పరీక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ బక్కయ్య తో కలిసి వంట వారికి తగు సూచనలు చేశారు. బియ్యం కడిగేటప్పుడు ఉప్పును కూడా ఉపయోగించి పలుమార్లు కడిగి సంతృప్తి చెందిన తర్వాతనే అన్నము ఉ ండవలసిందిగా ఆయన కోరారు. అనంతరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నరసింహారావు రావుపాలెం జి.బి నందు ఆర్ఐ శ్రీనివాసరావు ప్రధానోపాధ్యాయులు పిల్లి జయరాజ్ తో కలిసి బియ్యం నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం



చేశారు. చాట్రాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు డి కృష్ణయ్యతో కలిసి వండిన ఆహారాన్ని పరిశీలించి నాణ్యతను పరిశీలించి రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు.


## చౌక దుకాణాల్లో అవకతవకలు అరికట్టాలి, ఎంపీపీ వాసురెడ్డి

పెనుమంట్ర, జూన్-13, ప్రభాతవార్త:కొత్తగా ప్రారంభించిన చౌక దుకాణాల్లో తూకంలో అవకతవకలు చోటు చేసుకుంటున్నాయని, ఇలాంటి సంఘటనలను వెంటనే అరికట్టాలని పెనుమంట్ర మండల పరిషత్ అధ్యక్షులు కర్రి వెంకట నారాయణ రెడ్డి (వాసు) అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ సర్వసభ్య సమావేశం సమావేశ మందిరంలో ఎంపీపీ వాసురెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ వాసురెడ్డి లేవనెత్తిన ఈ సమస్యపై తహసీల్దార్ వై. రవికుమార్ స్పందించారు. ఇందుకు రవికుమార్ సమాధానం ఇస్తూ సరుకులు పంపిణీలో ఎలాంటి అవకతవకలు జరుగకుండా చూస్తానని తెలిపారు. అదేవిధంగా మండలంలో అంచనాకు మించి వ్యవసాయ శాఖ రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతుల నుండి ధాన్యం కొనడం జరిగిందని అన్నారు. మండలంలో బాల్యవివాహాలు నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తహసీల్దార్ కోరారు. వ్యవసాయ శాఖ ఇంచార్జి సత్యనారాయణ



మాట్లాడుతూ మండలం లో 1,119 మంది రైతులకు రావలిసిన రూ.23.00 కోట్లు ధాన్యం బకాయిలు వచ్చే రెండు వారాల్లో రైతుల బ్యాంకు ఖాతాల్లో జ మా అవుతాయాని తెలిపారు. వైద్యం, విద్య, స్త్రీ శిశు సంక్షేమం, గృహ నిర్మాణం, తదితర శాఖల పనితీరుపై సమీక్షించారు. జెడ్పిటిసి కర్రి గౌరి సుభాషిణి రైతులకు ఇవ్వాల్సిన ధాన్యం బకాయలు ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కోరుతూ తహసీల్దార్ రవికుమార్ కు వినతి పత్రం అందించారు.

## భారీ అఖండ అన్న సమారాధన నిర్వహణ



**మొగల్తూరు జూన్ 13 (ప్రభాత వార్త)** ముత్యాలపల్లి గ్రామంలో వెలసి ఉన్న, శ్రీ బండి ముత్యాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవములు ముగింపు సందర్భంగా , శుక్రవారం ఆలయ ఈవో మోకా అరుణ్ కుమార్, మాట్లాడుతూ అమ్మవారి ఆలయ ఆవరణలో, శనివారం ఉదయం 10 గంటలనుండి భారీ అఖండ అన్న సమారాధన, జరుగుతుందని, భక్తులు పలు గ్రామాల నుండి పెద్ద ఎత్తున తరలివచ్చి అన్న సమారాధన స్వీకరించాలని, ఆయన ఒక ప్రకటనలో తెలియజేశారు

## నగర పంచాయతీ కమిషనర్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రోషన్ కుమార్



జంగారెడ్డిగూడెం, ప్రభాతవార్త : చింతలపూడి పట్టణంలో నూతనంగా ఆధునికరించిన నగర పంచాయతీ కమిషనర్ కార్యాలయాన్ని శాసన సభ్యులు సొంగా రోషన్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ , కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి




వేలేరుపాడు, జూన్ 13, ప్రభాతవార్త : వేలేరుపాడు స్థానిక సిపిఐ కార్యాలయంలో సిపిఐ మండల కౌన్సిల్ సమావేశం మడివి కామయ్య అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎండి మునీర్ మాట్లాడుతూ అనేక ఏళ్లుగా గిరిజనలు సాగు చేస్తున్న పోడు భూములకు పట్టాలు ఇచ్చి ప్రభుత్వం వారికి విత్తనాలు ఎరువులు సబ్సిడీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. తరతరాలుగా ఆదివాసీలు సాగు చేస్తున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వకుండా వారికి తీరని అన్యాయం చేయడం సమంజసం కాదన్నారు.ఎన్నో ఏళు ్లగా సాగు చేస్తున్న పోడు భూములను వదులుకోవడానికి గిరిజనులు సిద్ధంగా లేరన్నారు. అలాగే తల్లికి వందనం పథకంలో భాగంగా అందరి పిల్లలకు 15 వేలు ఇస్తానన్న మాటను నిలబెట్టుకోవాలన్నారు. విద్యుత్ వినియోగం ఎక్కువ అంటూ, నాలుగు చక్రాల వాహనం ఉందంటూ, వివిధ కారణాలు చూపిస్తూ అనేక మందికి తల్లికి వందనం అనర్హులుగా పేర్కొవటం సమంజసం కాదన్నారు. ఎన్నికల హామీలలో అవేమీ చెప్పలేదన్నారు. ప్రతి పిల్లవాడికి 15 వేలు ఇస్తానని విషయాని గుర్తు చేశారు. వెంటనే అందరికీ ఆ పథకం వర్తించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామీలో పని చసిన కూలీలకు వెంటనే నగదు చెల్లించాలన్నారు. జులై 5,6, 7 తేదీలలో చింతలపూడిలో జరిగే సిపిఐ జిల్లా మహాసభలకు వేలేరుపాడు మండలం నుండి వెయ్యి మంది తగ్గకుండా వెళ్ళాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## లయన్స్ అద్వర్యం లో వైద్య శిబిరం.



అత్తిలి – జూన్ 13 ( ప్రభాత వార్త ): అత్తిలి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తణుకు ముళ్ళపూడి మెమోరియల్ హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. 38 మందికి సాధారణ పరీక్షలు, 30 మందికి కంటి పరీక్షలు ,ముగ్గురు పిల్లలకు, ఇద్దరు గర్భిణీలకు పరీక్షలు చేసారు. 6 గురికి క్యాటరాక్టు శస్త్ర చికిత్సలు చేయాలనీ నిర్ధారించారు. 14 మందికి కళ్ళ జోళ్ళు వెయ్యాలని నిర్ణయించారు . డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ మౌనిక ,డాక్టర్ సాయి మంజు, డాక్టర్ వై వి ఎస్ ప్రసుస్మ, పి ఆర్ ఓ నాగరాజు సేవలు అందించారు. క్లబ్ అధ్యక్షుడు సింగులారిటీ చంద్రశేఖర్ ,కార్యదర్శి శీతల వెంకట నారాయణ, బండి గంగాధర్ సంకు బాబురావు ,యాతం రాంబాబు ఎన్నికయిన అధ్యక్షుడు శిరగాని నాగేశ్వరరావు, పట్నాల బాబు, వడ్డీ కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో చెడు వ్యసనాలకు అడ్డుకట్ట ఎస్సై నవీన్ కుమార్



వేలేరుపాడు, ప్రభాత వార్త : వేలేరుపాడు మండలంలోని కన్నాయి గుట్ట గ్రామాన్ని నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై పి నవీన్ కుమార్ విజిట్ చేసి అక్కడ గ్రామస్తులతో మరియు యువకులతో సమావేశం నిర్వహించారు. యువతకు చెడు వ్యసనాలు మాదకద్రవ్యాల పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. చెడు వ్యసనాలకు యువత దూరంగా ఉ ండాలంటే ఇతర కార్యక్రమాలపై మక్కువను పెంచుకోవాలి అన్నారు, అందులో క్రీడలు ముఖ్యపాత్రను పోషిస్తాయి అని, చెడు వ్యసనాలకు ఆటలతోనే అడ్డుకట్ట వేయొచ్చునని అన్నారు. తదుపరి కన్నాయి గుట్ట గ్రామ యువకులకు వాలీబాల్ కిట్లు అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## రహదారుల అభివృద్ధికి నిధులు కేటాయించండి



జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు చింతలపూడి నియోజకవర్గంలో ఆర్ అండ్ బి రహదారులు మరియు వంతెనలు నిర్మాణాలకు నిధులు మంజూరి చేయాలని చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ విజ్ఞప్తి చేశారు. సీఎం చంద్రబాబును ఎమ్మెల్యే రోషన్ కుమార్ ఆయన నివాసంలో కలిసి గతంలో మంజూరి చేసిన నిధులు ఆ పనులు పూర్తి చేయడానికి సరిపడా లేని కారణంగా ప్రతిపాదనలతో కూడిన అంచనాలను సీఎంకు సమర్పించారు. ఈ మేరకు సీఎం చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే రోషన్ కుమార్ తెలిపారు.

## అహ్మదాబాద్ ఘటన పై తోట తీవ్ర దిగ్భ్రాంతి



భీమవరం జూన్ 13 ప్రభాతవార్త :అహ్మదాబాదులో విమానం కూలిన ఘటనపై తెలుగుదేశం పార్టీ పొలిటికల్ బ్యూరో సభ్యురాలు భీమవరం నియోజవర్గ లిఇంచార్జ్ శ్రీమతి లితోట లిసీతారామలక్ష్మి గారు ఈరోజుఒక ప్రకటనలో తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. గురువారం మధ్యాహ్నం అహ్మదాబాద్ నుంచి లండన్ వెళుతున్న విమానం అకస్మాత్తుగా కూలిపోవడంతో వందలాదిమంది ప్రయాణికులతో పాటు మెడికల్ కళాశాల హాస్టల్ మెడికోలు ప్రాణాలు కోల్పోవడం చలించివేసిందని చెప్పారు. మృతుల్లో ఆంధ్రప్రదేశ్ కు చెందిన వారు ఉండడం మరింత కలచివేసింది అన్నారు. ఈ ఘటనలో మృతి చెందిన వారికి తన సంతాపాన్ని తెలియజేసి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## ఎన్నికల సంఘం శిక్షణకు జిల్లా అధికారులు




భీమవరం జూన్ 13 ప్రభాతవార్త:భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో న్యూ ఢిల్లీ నందు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలోని నియోజకవర్గాలవారీగా ఎంపిక చేసిన బూత్ లెవల్ అధికారులు, బూత్ లెవెల్ సూపర్వైజర్లు, ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు, జిల్లా ఎన్నికల అధికారులకు ఐఐఐడిఇఎం జూన్ 12, 13 తేదీలలో నిర్వహించిన రెండు రోజుల శిక్షణ కార్యక్రమానికి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల తరుపున నరసాపురం ఆర్డీవో దాసిరాజు, జిల్లా నుండి ఐదు మంది బి.ఎల్.వోలు, ఇద్దరు బిఎల్ఓ సూపర్వైజర్లు శిక్షణా కార్యక్రమానికి హాజరయ్యారు. అలాగే శిక్షణ కార్యక్రమంలో కొన్ని అంశాలను బోధించడానికి కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.శివన్నారాయణ రెడ్డి కూడా వెళ్లారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఎన్నికల అధికారులు విధులు, విధానాలు, చెయ్యదగినవి, చేయకూడనివి, ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణ, యువ ఓటర్ల నమోదు, విధుల్లో ఎదురయ్యే సమస్యల పరిష్కారం, తదితర అంశాలపై శిక్షణ ఇవ్వడం జరిగింది.

## టిడిపి శ్రేణులపై కఠిన చర్యలు తీసుకోవాలి

పెనుమంట్ర, జూన్-13 ప్రభాతవార్త :అప్రజా స్వామికంగా పత్రికా స్వేచ్ఛను హరిస్తూ సాక్షి మీడియా ఆస్తులపై దాడులు చేసిన టిడిపి శ్రేణులపై కఠిన చర్యలు తీసుకోవాలని పెనుమంట్ర జెడ్పి టిసి కర్రి గౌరి సుభాషిణి, వైకాపా మండల అధ్యక్షులు కే వెంకట నారాయణ రెడ్డి (వాసు) అన్నారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఈ మేరకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వైకాపా నాయకులు పై, చివరకు సాక్షి మీడియాపై కూడా కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం అన్యాయం అన్నారు. ఇలాంటి అప్రజస్వామిక చర్యలను ప్రతి ఒక్కరు ఖండించాలి అన్నారు. వైకాపా ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రానున్నదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండలం లోని వైకాపాకు చెందిన ఎంపీటీసీలు, సర్పంచ్, ఉప సర్పంచులు, ఆ పార్టీ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## చాట్రాయి మండలంలో ఆరు వేల మందికి తల్లికి వందనం -ఎంఈఓ బ్రహ్మాచారి

చాట్రాయి, జూన్ 13, ప్రభాతవార్త : చాట్రాయి మండలంలో 16 రెవెన్యూ గ్రామాలలో 5866 మందికి తల్లికి వందనం అర్హత పొందారని మండల విద్యాశాఖ అధికారి వి. బ్రహ్మాచారి చెప్పారు. మండలంలో సచివాలయాల వారిగా చనుబండ 1 పరిధిలో 290 మంది, చనుబండ 2 లో 355 మంది, నరసింహారావు పాలెం లో 379 మంది, చిన్నంపేటలో 401, కోటపాడు లో 365 మంది, చీపురుగూడెం లో 371 మంది, బూరుగు గూడెంలో 313 మంది, పోతనపల్లి లో 394 మంది, చాట్రాయి లో 442 మంది, చిత్తపూరు 1 లో 188 మంది, చిత్తూరు 2 లో 386 మంది, జనార్ధనవరంలో 239 మంది, తుమ్మ గూడెంలో 494 మంది, మర్లపాలెం లో 348 మంది, కొత్తగూడెంలో 382 మంది, పోలవరంలో 519 మంది మొత్తం



5866 మంది తల్లికి వందనం పైకం పొందేందుకు అర్హత సాధించారని ఆయన చెప్పారు. తల్లికి వందనం అర్హత ఉండి ఎవరికైనా పైకం పడకపోతే ఆయా సచివాలయాలలో సంప్రదించాలని లేని పక్షంలో తమ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు.

## ఓ విద్యార్థి...కూటమి మీతోనే

### లితల్లికి వందనం,విద్యార్థి మిత్ర కిట్లతో సంతోషమేనా-తెదేపా మండల అధ్యక్షులు అశోక్

వేలేరుపాడు, జూన్13, ప్రభాత వార్త: వేలేరుపాడు మండలంలో శుక్రవారం జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో నూతనంగా విధులు చేపట్టిన హెచ్ఎంని తెదేపా మండల అధ్యక్షులు అమరవరపు అశోక్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి నూతనంగా విధులు చేపట్టిన ఏడుగురు ఉపాధ్యాయులకు కూడా శుభాకాంక్షలు తెలిపి స్వాగతం పలకడం జరిగింది. అమరవరపు అశోక్ మాట్లాడుతూ ఓ విద్యార్థి కూటమీ ప్రభుత్వం మీతోనే ఉందని తల్లికి వందనం, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్లు,అదేవిధంగా డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం ఇలాగ అనేక పథకాలతో ప్రభుత్వం విద్యార్థులకు ఎంతో సహాయ సహకారాలు అందిస్తుందని మీరందరూ కూడా చదువు మీద ధ్యాస పెట్టి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు.అనంతరం విద్యార్థులకు స్కూల్ డ్రెస్ పుస్తకాలు మరియు బ్యాగులు పంపిణీ చేశారు.విద్యాశాఖ మంత్రి శ్రీ



నారా లోకేష్ చొరవ తో తీసుకువచ్చిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని సన్న బియ్యంతో ప్రారంభించడం జరిగింది .ఈ కార్యక్రమంలో హై స్కూల్ చైర్మన్ బేతి శ్రీను, కొమ్మన.వెంకటేశ్వరరావు ,పసుపులేటి లక్ష్మయ్య, కట్టం రాంబాబు, కరటూరి రాధాకృష్ణ, కుకునూరు రాంబాబు,సత్తిబాబు, సరిహద్దు వీర్రాజు, ఆకుల దొరబాబు గోపు పెంటారావు, ఎస్కే పాషా, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయవద్దు

అత్తిలి – జూన్ 13 ( ప్రభాత వార్త ):కూలీలకు సంజీవని వంటి ఉపాధి హామీ జోలికొస్తే చూస్తూ ఊరుకోబోమని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బళ్ళ చిన వీరభద్ర రావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అత్తిలి మండలం కొమ్మర గ్రామంలో ఉపాధి కూలీలు పనిచేస్తున్న ప్రాంతాన్ని శుక్రవారం నాడు సందర్శించి కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వీరభద్రరావు మాట్లాడుతూ మండుటెండలో కష్టపడి పనిచేస్తున్న గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు గత మూడు మాసాలుగా చేసిన పనికి వేతనాలు చెల్లించకపోవడంతో కూలీల ఆర్థిక పరిస్థితి మరింత దుర్భరంగా మారిందని వీరభద్రరావు ఆరోపించారు. ప్రభుత్వం స్పందించి కూలీలకు ఇబ్బందిగా ఉన్న రెండు



ఫోటోలు విధానం రద్దుచేసి పెండింగ్ లో ఉన్న వేతన బకాయిలు వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అగులూరి వెంకటలక్ష్మి. విప్పర్తి ప్రసన్న. దేవర దుర్గాప్రసాద్. మేడ ముత్యాలు. దాసరి వెంకటలక్ష్మి. బర్రె మార్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అసంపూర్ణంగా ప్రధాన పంట కాలువ మరమ్మత్తు పనులు పట్టించుకోని అధికారులు

మొగల్తూరు జూన్ 13 (ప్రభాతవార్త) ఇటీవల మొగల్తూరు పంచాయతీ పరిధి పెదపల్లవపాలెం నుండి, సీతారాంపురం వంతెన వద్ద వరకు, సుమారు నాలుగు కిలోమీటర్ల మేర, ప్రధాన పంట కాలువ మరమ్మతు పనులు, నీటి సంఘం సభ్యులు ఆధ్వర్యంలో, నీటిపారుదల శాఖ నుండి కాలువ మరమ్మతుల నిమిత్తం, 9 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయడం జరిగింది, శుక్రవారం ప్రజలు మాట్లాడుతూ ప్రధాన పంట కాలువ మరమ్మతు పనులు , అసంపూర్ణంగా ఉన్నాయని, కాలువలో ఉన్న గుర్రపు డెక్క మరియు వ్యర్థాలను తొలగించలేదని, ప్రోక్లైన్ తో మట్టి తీసి గట్టుపై వేయడంతో, వర్షం కురిస్తే కరిగి మళ్లీ కాలువ పూర్తిగా పూడిపోతుందని,



దీనివలన కాలువ వదిలినప్పుడు, నీటి ప్రవాహం తగ్గుతుందని, నీరందక ఆక్వారంగానికి మరియు వ్యవసాయ రంగానికి భారీ నష్టం కలుగుతుందని, దీనిని వెంటనే ప్రభుత్వం స్పందించి, కాలు మరమ్మతులు పూర్తిగా చేయించాలని, ప్రజలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు

# గోపీచంద్ బర్త్ డే గ్లింప్స్ రిలీజ్

**మాచో స్టార్** గోపీచంద్ ప్రస్తుతం తన కొత్త చిత్రం గోపీచంద్33లో నటిస్తున్నారు. విజనరీ సంకల్ప్ రెడ్డి దర్శకత్వంలో, శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ బ్యానర్ పై శ్రీనివాసా చిట్టూరి నిర్మిస్తున్నారు. పవన్ కుమార్ సమర్పణలో నిర్మిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో భారీ స్థాయిలో నిర్మిస్తున్న ఈ హిస్టారికల్ ఎపిక్ షూటింగ్ జరుగుతోంది.గోపీచంద్ పుట్టినరోజును పురస్కరించుకుని, మేకర్స్ అద్భుతమైన పోస్టర్, గ్లింప్స్‌ను విడుదల చేశారు. గోపీచంద్ లుక్ చూస్తే షాక్ అవ్వాల్సిందే. ఒక యోధుడిగా అద్భుతంగా ట్రాన్స్‌ఫార్మ్ అయ్యారు. పొడవాటి జుట్టు, యుద్ధగాయాలు, నుదిటిపై వీర తిలకంతో కనిపించిన ఇంటెన్స్ లుక్ ఫ్యాన్స్‌ను సర్ ప్రైజ్ చేసింది. చేతిలో ఖడ్గంతో యుద్ధరంగంలో కనిపించిన ఈ పోస్టర్ శక్తి, శౌర్యాన్ని ప్రజెంట్ చేస్తోంది. మంచుతో కప్పబడిన అద్భుతమైన పర్వత శ్రేణుల నడుమ గ్లింప్స్ ప్రారంభమవుతుంది. ఓ యోధుడు తన టెంట్ నుంచి బయటకు వస్తాడు. తాను ప్రేమగా పెంచిన గుర్రంతో మమేకమయ్యే విజువల్‌లో తన తలను గుర్రం తలపై ఆనిస్తూ, మౌనంగా ఓ వాగ్దానాన్ని చేస్తాడు. దీనికి బ్యాక్గ్రౌండ్‌లో "ధీర ధీర" సంగీతం మ్యాజికల్ అనుభూతిని కలిగిస్తుంది. ఈ విజువల్స్ మనసును తాకుతూనే పవర్‌ఫుల్‌గా, పీస్ మెడిటేటివ్ ఫీల్‌ను ఇస్తున్నాయి. ఐబి 71 (ఆకాశంలో), ఘాజి (నీటిలో), అంతరిక్షం (అంతరిక్షంలో) వంటి విభిన్న కథనాల చిత్రాలతో తన ప్రత్యేక కథనశైలి, సాంకేతిక నైపుణ్యంతో గుర్తింపు పొందిన దర్శకుడు సంకల్ప్ రెడ్డి, ఇప్పుడు మరో డిఫరెంట్ జానర్‌లోకి అడుగు పెట్టారు. సంకల్ప్ రెడ్డి ఈ సినిమాలో భారతదేశ చరిత్రలో మరిచిపోయిన ఒక కీలక ఘట్టాన్ని అద్భుతంగా మలిచారు. 7వ శతాబ్దం నేపథ్యంలో రూపొందిన ఈ సినిమా, ఇప్పటి వరకు ఎవరూ టచ్ చేయని ఒక చారిత్రక ఘటనను ఆవిష్కరిస్తూ, మరిచిపోయిన అధ్యాయానికి మళ్లీ జీవంపోస్తోంది. గోపిచంద్ ఈ సినిమాలో ఇప్పటివరకు ఎప్పుడూ చూడనివంటి విభిన్న పాత్రలో కనిపించనున్నారు. ఈ ఏప్రిల్‌లో కాశ్మీర్ అందమైన లొకేషన్లలో తొలి షెడ్యూల్ చిత్రీకరణ పూర్తయ్యింది. ఆ అద్భుత దృశ్యాలు బిగ్ స్క్రీన్‌పై గ్రేట్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇవ్వనున్నాయి. ప్రస్తుతం హైదరాబాద్‌లో భారీ స్థాయిలో రూపొందించిన సెట్లో నెక్స్ట్ షెడ్యూల్ ప్రారంభమైంది. ఈ చిత్రానికి సంబంధించి ఇతర నటీనటులు, సాంకేతిక బృందానికి సంబంధించిన వివరాలను మేకర్స్ త్వరలో వెల్లడించనున్నారు.



తారాగణం: గోపీచంద్, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: సంకల్ప్ రెడ్డి నిర్మాత: శ్రీనివాసా చిట్టూరి, బ్యానర్: శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్, సమర్పణ: పవన్ కుమార్ పీఆర్వో: వంశీశేఖర్ మార్కెటింగ్: విష్ణు తేజ్ పుట్ట.

# 'గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్ వేడుకను విజయవంతం చేయాలి: దిల్‌రాజు

**కొంత విరామం** తరువాత సినిమా నటీనటులను, సాంకేతిక నిపుణుల ప్రతిభను ప్రోత్సాహించే సంప్రదాయ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం మళ్లీ శ్రీకారం చుట్టింది. తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్‌ను ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే. 2024లో విడుదలైన ఉత్తమ చిత్రాలకు వాటిలో నటించి ఉత్తమ ప్రతిభను చూపిన నటీనటులకు, సాంకేతిక నిపుణులతో పాటు 2014 జూన్ నుండి 2024 డిసెంబర్ 31 వరకు సెన్సారు జరుపుకున్న చిత్రాల్లో కూడా ఉత్తమ చిత్రాలను ఎంపిక చేసి ఇందులో భాగంగా అవార్డ్స్ ఇవ్వనున్నారు. ఇటీవల విజేతల జాబితాను కూడా ప్రటించారు. కాగా అపూర్వ వేడుక కోసం హైదరాబాద్‌లోని హైటెక్స్ వేదిక సర్వాంగ సుందరంగా ముస్తాబవుతోంది. జూన్ 14న అంగరంగ వైభవంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ వేడుకను తెలంగాణ ప్రభుత్వం నిర్వహించడానికి సన్నాహాలు చేస్తోంది. దాదాపు కొంత విరామం తరువాత ప్రభుత్వ అందిస్తున్న తెలంగాణ గద్దర్ అవార్డులు అందుకోవడం పట్ల అవార్డుల విజేతలు, తెలుగు సినిమా ప్రముఖులు, తెలుగు సినిమా ప్రేక్షకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ ప్రతిభను గుర్తించి తగు రీతిలో సత్కరించబోతున్న తెలంగాణ ప్రభుత్వం మీద ప్రశంసల జల్లులు కురిపిస్తున్నారు. ఈ వేడుకను సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ మినిస్టర్ కోమటి రెడ్డి వెంకటరెడ్డి, ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు, అత్యంత ఘనంగా జరిపించడానికి తగు ఏర్పాటు చేయిస్తున్నారు. ఈ ప్రతిష్టాత్మక వేడుకకు తెలుగు తారాలోకమంతా తరలి రాబోతున్నారు. తప్పకుండా జూన్ 14న హైటెక్స్ వేడుక తారల తళుకులతో ప్రకాశవంతం కాబోతుంది. కాగా ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఎఫ్‌డీసీ ఛైర్మన్, ప్రముఖ నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ, ఈ నెల 14న హైటెక్స్ వేదికగా తెలంగాణ గద్దరు అవార్డుల వేడుక అంగరంగ వైభవంగా జరగనుంది. 14 సంవత్సరాల తరువాత రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న ఈ కార్యక్రమం విజయవంతం చేయాలసిన బాధ్యత సినీ పరిశ్రమపై కూడా ఉంది. ఆ రోజు కార్యక్రమానికి ఐ అండ్ పీఆర్ ద్వారా లైవ్ ప్రసారం కానుంది. ప్రపంచవ్యాప్తంగా ఈవెంట్ అందరికి రీచ్ అవ్వాలనే కృతనిశ్చయంతో ప్రభుత్వం ఉంది. సాయంత్రం ఆరు గంటలకు ఈ వేడుక ప్రారంభం కానుంది. 2014 నుంచి 2023 వరకు విడుదలైన సినిమాల్లో ప్రతి ఏడాది నుంచి మూడు ఉత్తమ చిత్రాలను ఎంపిక చేసి వాటికి ఈ వేడుకలో అవార్డులు అందిస్తున్నాం. ప్రతి సంవత్సరానికి సంబంధించి ఎంపికైన మూడు ఉత్తమ చిత్రాలకు పనిచేసిన హీరో, హీరోయిన్, దర్శకుడు, నిర్మాతలకు అందిస్తున్నాం. ఇలాంటి ఓ మంచి సాంప్రదాయాన్ని గద్దర్ ఫిల్మ్ అవార్డులతో ఇంట్రడ్యూస్ చేస్తున్నాం. 2024లో విడుదలైన ఉత్తమ చిత్రాలకు, ఉత్తమ సాంకేతిక నిపుణులకు కూడా అవార్డులు అందజేస్తున్న సంగతి తెలిసిందే. 14 సంవత్సరాల తరువాత జరుగుతున్న ఈ వేడుకను తెలుగు సినీ పరిశ్రమలోని అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరుకుంటున్నాను అన్నారు.



# 'డ్యూడ్' 80శాతం షూటింగ్ పూర్తి

**మల్టీ టాలెంటెడ్** తేజ్ నటిస్తూ కన్నడ తెలుగు మలయాళ భాషల్లో దర్శకత్వం వహిస్తున్న త్రిభాషా చిత్రం డ్యూడ్. ఫుట్ బాల్ నేపథ్యంలో బలమైన భావోద్వేగాలతో సాగే ఈ చిత్రాన్ని ఫుట్ బాల్ ప్రేమికుడైన స్వర్గీయ కన్నడ సూపర్ స్టార్ పునీత్ రాజ్ కుమార్ కు అంకితం చేస్తున్నారు. 80శాతం షూటింగ్ పూర్తి చేసుకుని, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న డ్యూడ్ చిత్రం టీజర్ త్వరలో విడుదల చేయనున్నారు. హీరో కమ్ డైరెక్టర్ తేజ్ మాట్లాడుతూ, హీరోగా, డైరెక్టర్‌గా డ్యూడ్ చిత్రం ఔట్ ఫుట్ పట్ల చాలా హ్యాపీగా ఉన్నాను. రష్ చూసుకుంటుంటేనే చాలా ఎగ్జైటింగ్‌గా ఉంది. ఎప్పుడెప్పుడు ఆడియన్స్‌తో కలిసి థియేటర్స్‌లో సినిమా చూసుకుంటామా అని చాలా ఆత్రంగా ఉంది. సినిమా ఇంత బాగా రావడానికి కారకులైన నటీనటులు, సాంకేతిక నిపుణులు అందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. త్వరలో టీజర్ రిలీజ్ చేసి, అప్పటి నుంచి ప్రచార కార్యమాలు ముమ్మరం చేస్తాం అని అన్నారు. రంగాయన రఘు ఫుట్ బాల్ కోచ్‌గా నటిస్తున్న ఈ చిత్రాన్ని ఇదే ఏడాదిలో విడుదల చేసేం దుకు సన్నాహాలు చేస్తున్నారు. తెలుగు, కన్నడ, మలయాళ భాషల్లో ఏక కాలంలో ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రంలో కీలకమైన పాత్ర పోషిస్తున్న రాఘవేంద్ర రాజ్ కుమార్, ఈ చిత్రానికి స్క్రిప్ట్ కన్సల్టెంట్‌గా కూడా వ్యవహరించడం విశేషం.



**అందానికి** మరింత అందాన్ని తెచ్చేవి.. ఆకర్షణకి మరింత ఆకర్షణ పెంచేవి కళ్లే.. అందమైన కళ్లు మాట్లాడతాయి.. పాటలు పాడతాయి.. పాఠాలు కూడా చెబుతాయి. ఆ మాటకొస్తే మాటల్లో చెప్పలేని భావాలను ఆవిష్కరించే అందమైన వాకిళ్లు కళ్లు. తళుక్కుమని మెరిసే కనుల నుంచి కరెంటు పుడుతుందనే విషయం కుర్రాళ్లందరికీ తెలుసు. అలాంటి కళ్లున్న అమ్మాయి కనిపిస్తే, కలలు కనని కళ్లు ఉండవు. అలా ఇప్పుడు కలల్లో తేలిపోతున్న కుర్రాళ్ల సంఖ్య పెరిగిపోతోంది. ఎప్పటి నుంచి అంటే, టూరిస్ట్ ఫ్యామిలీ సినిమాలో యోగలక్ష్మిని చూసినప్పటి నుంచి అనే చెప్పాలి. ఈ సినిమాలో పోలీస్ ఆఫీసర్ రాఘవన్ కూతురు కురల్ పాత్రలో ఆమె కనిపిస్తుంది. కథానాయకుడు ధర్మదాస్ పెద్ద కొడుకుతో ప్రేమలో పడుతుంది. ఈ

# 'హార్ట్ బీట్'తో యోగలక్ష్మి పాపులర్



పాత్రలో యోగలక్ష్మి కనిపించింది అక్కడక్కడే అయినా, ఆకర్షణీయమైన కళ్లతో.. పదునైనచూపులతో విన్యాసాలు చేసింది. దాంతో అసలు ఈ అమ్మాయి ఎవరూ అనేది తెలుసుకోవడానికి కుర్రాళ్లంతా సెర్చ్ చేయడంలో పడ్డారు. తమిళనాడుకు చెందిన యోగలక్ష్మి ఇంతకుముందు షార్ట్ ఫిలిమ్స్ చేసింది.. వెబ్ సిరీస్‌లు చేసింది. అయితే ఇటీవల హాట్ స్టార్‌కి వచ్చిన హార్ట్ బీట్‌తో ఆమె చాలామంది కళ్లలో పడింది. ఈ సిరీస్‌లో ఆమె నెగెటివ్ టచ్ ఉన్న పాత్రను చేసినప్పటికి, మంచి మార్కులు కొట్టేసింది. అందుకు కారణం నేరేడుపండ్ల లాంటి ఆమె కళ్లు.. అవి సంధించిన చురుకైన చూపులే అని చెప్పాలి. టూరిస్ట్ ఫ్యామిలీతో ఫాలోవర్స్‌ను పెంచుకుంటున్న ఈ బ్యూటీ, ఇకపై సినిమాలలో మరింత బిజీ అయ్యే ఛాన్స్ లేకపోలేదు.

# 'మార్గన్' మూవీ తెలుగులో విడుదల

సంగీత దర్శకుడిగా, పాటల రచయితగా, ఎడిటర్‌గా ఇలా మల్టీ టాలెంటెడ్ అయిన విజయ్ ఆంటోని ఎప్పుడూ ఆడియెన్స్‌ను కొత్త పాయింట్‌తో ఆశ్చర్యపరుస్తూనే ఉంటారు. ఆయన నటిస్తూ, నిర్మించిన నూతన చిత్రం మార్గన్. లియో జాన్ పాల్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను విజయ్ ఆంటోని ఫిలింస్ కార్పొరేషన్ నిర్మిస్తుండగా, సర్వాంత్ రామ్ క్రియేషన్స్ బానర్‌పై జె.రామాంజనేయులు సగర్వంగా సమర్పిస్తున్నారు. మర్డర్ మిస్టరీక్రైమ్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ మూవీని జూన్ 27న విడుదల చేస్తున్నారు. ఈ సినిమా ద్వారా విజయ్ ఆంటోని మేనల్లుడు అజయ్ ధీషన్ విలన్‌గా పరిచయం అవుతున్నారు. రీసెంట్‌గా రిలీజ్ చేసిన టీజర్, ట్రైలర్ ఇలా అన్నీ కూడా సినిమాపై అంచనాల్ని పెంచేశాయి. మల్టీ విజయ్ ఆంటోని హీరోగా, నిర్మాతగా, ఓ డిఫరెంట్ కాన్సెప్ట్, కొత్త పాయింట్‌ను టచ్ చేశారని ట్రైలర్ చూస్తేనే అర్థం అవుతోంది. ఇక ఇలాంటి కొత్త కాన్సెప్ట్, కంటెంట్ ఓరియెంటెడ్ చిత్రాల్ని అందించడంలో సురేష్ ప్రొడక్షన్స్ ముందుంటుందన్న సంగతి తెలిసిందే. మార్గన్ మీదున్న నమ్మకంతో సక్సెస్‌ఫుల్ ప్రొడ్యూసర్ సురేష్‌బాబు ఈ చిత్రాన్ని తెలుగులో రిలీజ్ చేసేందుకు ముందుకు వచ్చారు. జూన్ 27న ఈ చిత్రాన్ని రెండు తెలుగు రాష్ట్రాల్లో ఏసియన్ సురేష్ ఎంటర్టైన్మెంట్ భారీ ఎత్తున రిలీజ్ చేయబోతోన్నట్టుగా ప్రకటించారు. ఈ మేరకు హీరో, నిర్మాత విజయ్ ఆంటోని సురేష్ ప్రొడక్షన్స్ అధినేత సురేష్ బాబు కలిసి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.



# 'గేదెలరాజు కాకినాడ తాలూకా' ఫస్ట్‌లుక్

**చూస్తే ఒకటే నిజం** చూడకపోతే వంద అనుమానాలు అనే ఒక నిజాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నారు చిత్రయూనిట్. శుక్రవారం రఘు జన్మదినం సందర్భంగా ఫస్ట్‌లుక్‌ను విడుదలచేశారు. ఫస్ట్‌లుక్‌లో ఎంతో ఫెరోసియష్‌గా కనిపిస్తున్నారాయన. మోటూరి టాకీస్ పతాకంపై రఘుకుంచే సమర్పిస్తున్న ఈ చిత్రానికి చైతన్య మోటూరి దర్శకత్వం వహించారు. రవిఆనంద్ చిన్నిబిల్లి, రామచంద్రం, శ్రావ్య, వికాశ్, మోనిక తదితరులు నటించారు. ఈ చిత్రానికి సహ నిర్మాతలు- రవిఆనంద్ చిన్నిబిల్లి, తాడాల వీరభద్రరావు, గీతార్థ్ కుంచే ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్- కిరణ్ తాతపూడి , దివ్య మోటూరి పబ్లిసిటి డిజైనర్- ఏజే ఆర్ట్స్ అజయ్, విఎఫ్ఎక్స్- కొత్తపల్లి సునీల్, లిరిక్స్- గిరిధర్ రాగోలు, లలిత కాంతారావు ఎడిటర్- సుధీర్ ఎడ్ల, కాస్ట్యూమ్ డిజైనర్- సింధూ ధిలీషా, పిఆర్ఓ- శివ మల్లాల, మూర్తి మల్లాల ఆర్ట్- అమర్ తలారి, చీఫ్ అసోసియేట్ గౌరి శంకర్ కో డైరెక్టర్- శేఖర్ కుంపట్ల, సంగీతం- రఘు కుంచే, నిర్మాత- వాణి రవికుమార్ మోటూరి, కథ, మాటలు, స్క్రీన్‌ప్లే దర్శకత్వం-చైతన్య మోటూరి.



# సంహిత్ ఎంటర్‌టైన్‌మెంట్‌లో 'వైల్డ్ బ్రీత్'

**కంటెంట్** బాగుంటే చిన్న చిత్రాలు కూడా మంచి సక్సెస్ అందుకుంటాయని, హీరోలు అవసరం లేదని అన్నారు ప్రముఖ నటుడు శివాజీ రాజా. రేవు వంటి మంచి మూవీని నిర్మించిన ప్రొడక్షన్ హౌస్ సంహిత్ ఎంటర్ టైన్ మెంట్స్‌లో మరో ఇంట్రెస్టింగ్ మూవీ వైల్డ్ బ్రీత్‌ను యంగ్ ప్రొడ్యూసర్ పర్వతనేని రాంబాబు పుట్టినరోజు సందర్భంగా అనౌన్స్ చేశారు. ఈ చిత్రానికి హరినాథ్ పులి దర్శకత్వం వహిస్తున్నారు. డా.మురళీ చంద్ గింజుపల్లితో కలిసి పర్వతనేని రాంబాబు నిర్మిస్తున్నారు. వైల్డ్ బ్రీత్ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను హైదరాబాద్ ఫిలింఛాంబర్‌లో జరిగినకార్యక్రమంలో ప్రముఖ నటుడు శివాజీ రాజా చేతుల మీదుగా లాంచ్ చేశారు. ఈ కార్యక్రమంలో నిర్మాతలుతుమ్మలపల్లి రామసత్యనారాయణ, ప్రసన్నకుమార్ అతిథులుగా హాజర య్యారు. పలువురు పాత్రికేయ మిత్రుల సమక్షంలో వైల్డ్ బ్రీత్ సినిమా టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్ లాంచ్ కార్యక్రమం సందడిగా జరిగింది. ఈ కార్యక్రమంలో నటుడు శివాజీ రాజా మాట్లాడుతూ, నాకు ఎంతో సన్నిహితులైన మీడియా మిత్రులు ఉన్నారు. నేను కెరీర్ ప్రారంభం నుంచీ వారితో స్నేహం చేస్తున్నా. అలాంటి మీడియా మిత్రుల్లో ఒకరైన పర్వతనేని రాంబాబు నిర్మాతగా వైల్డ్ బ్రీత్ సినిమా చేస్తుండటం సంతోషంగా ఉంది. ఈ మధ్య కంటెంట్ ఉన్న చిన్న చిత్రాలెన్నో విజయాలు సాధిస్తున్నాయి. వైల్డ్ బ్రీత్ సినిమా టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్ చాలా బాగున్నాయి. పర్వతనేని రాంబాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు చెబుతూ ఆయన నిర్మాతగా ఎన్నో చిత్రాలు చేయాలని కోరుకుంటున్నా. అలాగే దర్శకుడు హరినాథ్ పులి మంచి పేరు తెచ్చుకోవాలి. స్టార్స్ వెంట పడటం కాదు కథ బాగుంటే ప్రేక్షకులు తప్పకుండా ఆదరిస్తారు అన్నారు. నిర్మాత ప్రసన్నకుమార్ మాట్లాడుతూ, పర్వతనేని రాంబాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు. ఆయన పుట్టినరోజున ఈ వైల్డ్ బ్రీత్ సినిమా ఫస్ట్ లుక్ లాంచ్ చేసుకోవడం సంతోషంగా ఉంది. మన మీడియా ఫ్రెండ్స్‌లో బీఏ రాజు నిర్మాతగా మంచి పేరు తెచ్చుకున్నారు.



# లేటెస్ట్ ఫొటో షూట్‌లో 'మాళవిక మోహనన్'

**ఇటీవల కాలంలో** సెలబ్రిటీలు సోషల్ మీడియాను ఓ సాధనంగా వాడుతున్నారనే విషయం తెలిసిందే. సోషల్ మీడియా ద్వారా అభిమానులకు ఈజీగా రీచ్ కావొచ్చనే అభిప్రాయం చాలామంది సెలబ్రిటీల్లో నెలకొంది. అయితే కొంతమంది సెలబ్రిటీలు ఈ సోషల్ మీడియా ద్వారా తమ టాలెంట్‌ను బయటపెడుతున్నారు. స్టార్ హీరోయిన్లు సైతం సోషల్ మీడియా గట్టిగానే వాడుతున్నారు. సరిగ్గా ఇప్పుడు ఇదే పని చేస్తోంది హీరోయిన్ మాళవిక మోహనన్. తమిళ ఇండస్ట్రీలో మాళవిక మోహనన్ ఇప్పుడు స్టార్ హీరోయిన్. ఆమె ప్రముఖ సినిమాటోగ్రాఫర్ కె.యు.మోహనన్ కుమార్తె. ఆమె 1993 ఆగస్టు 4న కేరళలోని పయ్యనూరులో జన్మించింది.మాళవిక మోహనన్ 2013లో మలయాళ చిత్రం పట్టం పోల్ ద్వారా సినీ ఎంట్రీ ఇచ్చింది. తమిళంతో పాటు, మలయాళం, తెలుగు, హిందీ చిత్ర పరిశ్రమలలో మాళవిక మోహనన్ హీరోయిన్‌గా నటిస్తోంది.ఆ తర్వాత ఆమె ది గ్రేట్ ఫాదర్,పేట్ట, మాస్టర్ వంటి విజయ వంతమైన చిత్రాలలో నటించి మంచి గుర్తింపు దక్కించుకుంది. ఆమె తన నటనకు గాను అనేక అవార్డులను అందుకుంది. మాళవిక మోహనన్ తెలుగులో హీరో అనే చిత్రంలో నటించింది. ఆమె ప్రభాస్ హీరోగా నటిస్తున్న రాజాడీలక్స్ సినిమాలో కూడా నటిస్తోంది. మాళవిక మోహనన్ సోషల్‌మీడియాలో యాక్టివ్‌గా ఉంటోంది.





# సీనియర్ సిటిజన్లకు ప్రత్యేక దుస్తులు



ఓ చిన్న ఆలోచన మన గమనాన్నీ, గమ్యాన్నీ మార్చేస్తుందంటారు. అలా... అమ్మ పడే ఇబ్బందిలోంచి పుట్టిన ఓ ఆలోచనే కాంచన్ గుప్తాను వ్యాపారం వైపు అడుగులు వేసేలా చేసింది. సీనియర్ సిటిలు, కదల్లేని స్థితిలో ఉన్నవారి కోపం ప్రత్యేక దుస్తులజన్ బ్రాండ్ తీసుకొచ్చింది. 'ఫ్యాషన్ దుస్తులంటే అందం మాత్రమే కాదు. ప్రత్యేక అవసరాలున్న వారికి అవి సౌకర్యాలు, స్వేచ్ఛనీ అందించా లని ఢిల్లీకి చెందిన కాంచన్. అదే ఫ్యాషన్ రంగంలో వారికి ప్రత్యేకించింది. అప్పుడు మా అమ్మకి క్యాన్సర్ నాలుగో దశ. ఇంజెక్షన్ల వల్ల చేతులు వాచెవి. అసలు పట్టు కోనిచ్చేదికాదు. దాంతో దుస్తులు మార్చుకోలేని పరిస్థితి. తన అవసరాలకు తగినట్లు దుస్తులు ఉంటాయేమోనని బయట స్టోర్లలో, ఆన్‌లైన్‌లో ఎక్కడ వెతికినా దొరికింది. విదేశాల నుంచి ఆర్డర్ చేసినా, రావడానికి నెలలకొద్దీ సమయం పడుతుంది. కానీ, అమ్మ అన్ని రోజులు బతకదు. దాంతో సొంతంగా నేనే తయారుచేద్దామని, కావాల్సిన మెటీరియల్లు సిద్ధం చేసుకున్నా. కానీ, పూర్తయ్యేలోపే అమ్మ మరణించింది. చివరిదశలో అమ్మకు దుస్తులు అందించలేకపోయానన్న బాధ నాలో ఉండిపోయింది. అదే కదల్లేని స్థితిలో ఉన్న వారికోసం ఆలోచించేలా చేసింది అంటారు కాంచన్.

అభిప్రాయాలు, సూచనలు అందాయి. వాళ్ల అవసరాలకు తగినట్లు మార్పుల చేర్పులూ చేసింది. ఇదే కాంచన్ విజయంలో కీలకమైంది. 'వయసు పెరగడమంటే..ఓ వ్యాధి కాదు. అది కాలంతోపాటు శరీరంలో వచ్చే మార్పు. అప్పుడు వారి అవసరాలకు తగిన దుస్తులు ఏంచుకునే అవకాశం ఉండాలి' అనే కాంచన్... ఎస్సీఎఫ్ఐ ఏజ్ ఫ్రెండ్లీ భారత్ ఫౌండేషన్ స్థాపించి, సీనియర్ సిటిజన్లకు వారి ఆరోగ్యం, హక్కులపై అవగాహన కల్పిస్తోంది. ఇవేకాకుండా అనేక ఇతర విషయాలపైనా వెబినార్లు కొనసాగు తున్నాయి. ప్రారంభించిన కొద్దినెలల్లోనే రూ.50 లక్షల అమ్మకాలు సాదించింది. ప్రేమ, బాధ... ఈ రెండింటి నుంచి పుట్టుకొచ్చిన పరిష్కారం విజయవంతం కాకుండా ఉంటుందా మరి!

# దివ్యాంగులకు మెరుగైన చికిత్స..

**కాంట్రాక్ట్ ఉద్యోగాలు... అయితేనేం ఉద్యోగానికి వందశాతం న్యాయం చేయాలనుకున్నారు... బాసాన ఉమాదేవి, గొట్టిముక్కల అనుపమ రాజకుమారి. ఆ ఆలోచనే అభంశుభం తెలియని దివ్యాంగులకు మెరుగైన చికిత్స అందేలా చేసింది. వీళ్లెవరు? ఏం చేస్తున్నారంటే?**


ఉమ, అనుపమ

ఆటిజం, సెరిబ్రల్‌పాల్సీ ఉన్న పిల్లల్ని సరైన దశలో గుర్తించి... చికిత్స ఇస్తే సమస్య నుంచి కొంత బయటపడొచ్చు. కనీసం వాళ్ల నిత్యకృత్యాలు చేసుకునేలానైనా శిక్షణ ఇవ్వొచ్చు. ఇందుకు దేశవ్యాప్తంగా చాలా కేంద్రాలు ఉన్నాయి. అవన్నీ ఖర్చుతో కూడుకున్నవి. ప్రభుత్వం 'సమగ్ర శిక్ష' కార్యక్రమం ఆధ్వర్యంలో భవిత కేంద్రాలను నిర్వహిస్తోంది. కానీ తల్లిదండ్రుల్లో అవగాహన కొరవడి... పిల్లల్ని ఇంటికే పరిమితం చేస్తున్నారు. అలాంటి వారందరికి మా కేంద్రం గురించి అవగాహన కల్పించాలనుకున్నాం. గాజువాకలోని వడ్లపూడిలో ఉంది. రోజూ 32 మంది పిల్లలు చికిత్స కోసం ఇక్కడికి వచ్చేవాళ్లు. వారందరికీ కావాల్సిన సౌకర్యాలు ఇక్కడ లేవు. అందుకే ముందు ఈ సమస్యను పరిష్కరించా లనుకున్నాం. అంటారు. ఉమాదేవి. పదేళ్లుగా ఇదే కేంద్రం ఐఈఆర్పి(ఇనూజివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్)గా పనిచేస్తున్నారు:



**అక్కడే తెలుసుకున్నా....**

అక్కడే తెలుసుకున్నా... 'మేం ముగ్గురం అక్క చెల్లెళ్లం. పెద్ద అక్క కూడా ఇదే రంగంలో ఉన్నారు. దాంతో ఇంటర్‌ప్పటి నుంచి నుంచీ నేనూ ఇలాంటి ఎన్జీఓలతో కలిసి పని చేయడం మొదలుపెట్టా. ఈ సబ్జెక్టులోనే ఏ బీడీ పూర్తిచేశా. విశాఖలోని ఓ స్వచ్ఛంద సంస్థ నిర్వహించే ఇదే తరహా స్కూల్లో 20ఏళ్లు పనిచేశా. అక్కడకు విదేశాల నుంచి నిపుణులు వచ్చేవారు. వారు అనుసరించే పలు చికిత్సల గురించి చెప్పేవారు. శాండ్, హైడ్రో థెరపీలు అక్కడ నేర్చుకున్నవే. వీటివల్ల చాలా ప్రయోజనం ఉంటుంది. తరువాత 'సమగ్ర శిక్షలో అవకాశం ఉందని తెలుసుకుని గాజువాక వచ్చాను. ఇక్కడ కూడా ఈ చికిత్సలను ప్రారంభించాలను కున్నా. ప్రాజెక్ట్ ఆఫీసర్ ఆఫీసర్‌కి అదే విషయాన్ని చెప్పా. నిధుల కొరత వల్ల సమయం పడుతుందన్నారు.

దాతల సహాయంతో ముందుకెళ్లాలనుకున్నాం. స్పందన చేయూత ఫౌండేషన్ సహాయం కోరాం. వీళ్ల అప్పుడప్పుడూ వచ్చి, సేవాకార్య క్రమాలు చేసి వెళుతుండేవారు. పరిస్థితిని అర్థం చేసుకుని, వాళ్లే కొన్ని ఫౌండేషన్లు, దాతల సహాయం తీసుకుని... రూ.18 లక్షలతో అదనపు భవనం, థెరపీకి అవసరమైన నిర్మాణాలను కట్టించి ఇచ్చారనే ఉమాదేవి ఇంతటితో ఆగిపోలేదు. తోటి ఉద్యోగిని అనుపమా రాజకుమారితో కలిసి... చుట్టుపక్కల కంపెనీల సాయంతో కేంద్రానికి కావాల్సిన సౌకర్యాలన్నీ సమకూరుస్తున్నారు. అంతేకాదు, ఇక్కడికి వచ్చే తల్లులు ఖాళీగా ఉండకూడదని... కుట్టుమెషీన్లు ఏర్పాటుచేసి టైలరింగ్‌లో శిక్షణ ఇప్పిస్తున్నారు. ప్రస్తుతం వడ్లపూడి భవిత వైద్య చికిత్సకు వచ్చే పిల్లల సంఖ్య పెరిగింది. వీళ్లిస్తోన్న థెరపీల వల్ల మంచి ఫలితాలు వస్తున్నాయి. □

## మొక్కలకు బేకింగ్ సోడా!



ఇంటి బాల్కనీల్లోనూ, వరండాల్లోనూ మొక్కలను పెంచేటప్పుడు సేంద్రియ మందులూ, కీటకనాశినిలకోసం చూస్తుంటాం కదా! ఇది మీ వంటింట్లోనే దొరుకుతుంది. అదేనండీ వంటసోడా దీన్ని నీటిలో కలిపి అందిస్తే... సోడియం, కార్బన్ వంటి సూక్ష్మ పోషకాలను మొక్కలకు అందిస్తుంది. అంతేకాదు, ఆకులపై శిలీంద్రాలు ఏర్పడినా మట్టిలో పంగస్ చేరినా సమస్య తగ్గుతుంది.

## తెలుసుకుందాం..



ప్రతిమా పూరి.. ఇండియన్ టెలివిజన్ చరిత్రలో న్యూస్ రీడర్‌గా పనిచేసిన తొలి మహిళ. 1965లో దూర్‌దర్శన్ లో ఐదు నిమిషాల న్యూస్ బెలిటెన్‌ను చదివి తన కెరియర్‌ను ప్రారంభించారీమె.


# అందమైన ఆర్గాంజా ఫ్యాషన్



పట్టు పరికిణీలో ఆడపడుచులు బుట్ట బొమ్మలా ఉన్నా.. లెహంగాలు తెచ్చే అందమే వేరు. అందులోనూ రంగు రంగుల పూల డిజైన్లతో, తక్కువ బరువుతో ఉండే ఆర్గాంజా లెహంగాలు భలే లుక్ ఇస్తాయి. అందుకే ఆ తరం, ఈ తరం అనే తేడా లేకుండా కాలేజీ అమ్మాయిల నుంచి నడివయసు వాళ్లవరకూ వీటిని వేసుకుని మురిసిపోతున్నారు. ఎంబ్రాయిడరీ, క్రిస్టల్, మిర్రర్, క్రష్‌డ్, శాటిన్.. అంటూ రకరకాల లెహంగాలు అతివల మనసు దోచేస్తున్నాయిప్పుడు. అల్లంత దూరాన ఉన్నా కూడా.. ఆకాశంలో తారల్లా మెరిసిపోతున్నారు. ఒకప్పుడు పెళ్లిళ్లూ, వేడుకలంటేబ్రైడ్, బోల్డ్ రంగులే. కానీ, ప్రస్తుతం మ్యూటెడ్, పేస్టల్ షేడ్స్ ఇష్టపడే వారి సంఖ్య పెరుగుతోంది. అందుకే ఈ పూల ఆర్గాంజా లెహంగా ఒక్కటన్నా ఉండాల్సిందే అనుకుంటున్నారంతా. ఇక ఫ్యాషన్ ప్రియుల సంగతి చెప్పనక్కర్లేదు. వాళ్ల వార్డ్‌రోబ్‌లో అయితే, ఆర్గాంజా లెహంగా తప్పక ఉండాల్సిందే. అందుకే హల్దీ, మెహందీ, సంగీత్‌లకు మోడ్రన్‌గా కనిపించాలనుకుంటే ఫ్లోరల్ డిజైన్‌లను ఎంచుకుంటున్నారు ముద్దుగుమ్మలు. ఏ రిసెప్షనో, స్నేహితురాలి పెళ్లికో అయితే, కొంచెం గ్రాండ్‌గా బ్లౌజ్‌కూ, స్కర్ట్ బోర్డర్‌కూ జరీ, సీక్విన్స్ ఎంబ్రాయిడరీ లాంటివి చేయించి.. పెళ్లి కళ అంతా మాదే అనేస్తున్నారు. పైగా సందర్భమేదైనా ఫ్యాషనబుల్‌గా, హుందాగా ఉండడంతోపాటు సౌకర్యంగానూ ఉంటాయివి. వీటి మీదకు మరీ హెవీ జ్యుయోలరీ అవసరం కూడా ఉండదు. కాబట్టి, మెడలో ఓ చిన్న చోకర్ వేసుకుని జుట్టు వదిలేస్తే చాలు. సింపుల్ లుక్‌లో మెరిసిపోతారంతే. పైగా వేసవి, వర్షాకాలాల్లో ఎలాంటి చిరాకు లేకుండా హాయిగా, తేలిగ్గా ఉండి గాల్లో తేలుతున్న ఫీలింగ్‌నీ కలిగిస్తాయి మీరూ ప్రయత్నిస్తారా మరి!









# ఇడ్లీ ఏటీఎమ్ !



వేడివేడి ఇడ్లీలు తిన్నప్పుడు ఉండే మజానే వేరు. ఇంట్లో చేసుకుంటే తప్ప బయట వేడివేడిగా తినడం కొద్దిగా కష్టమే. అందులోనూ ఏ రానరతిపూటో తినాలనుకుంటే మరీ కష్టం. ఆ ఇబ్బంది లేకుండా ఇక నుంచి అర్ధరాత్రి కూడా వేడివేడి పొగలు కక్కే ఇడ్లీలను తినొచ్చు. అదెలా అంటారా? ఇడ్లీ ఏటిఎమ్‌కెళ్లి బటన్ నొక్కితే చాలు. మీరెన్ని కోరుకుంటే అన్ని అప్పటికప్పుడు వండిన రుచికరమైన వేడి ఇడ్లీలు.. చట్నీతో కలిసి అందుతాయి. బాగుంది కదా! ఈ ఏర్పాటు బెంగళూరుకు చెందిన ఫ్రెష్‌హాట్ రోబోటిక్స్ అనే స్టార్టప్ సంస్థ ఈ ఇడ్లీ ఎటిఎమ్‌ని లేదా ఇడ్లీ బాట్‌ని. ప్రారంభించింది. 2016లో శరణ్‌హితమత్ అనే ఆయన ఆరోగ్యం బాగోలేని తన కూతురుకి తినిపించడం కోసం ఇడ్లీలు కొందామని ఊరంతా తిరిగినా ఎక్కడా దొరకలేదట. మరోసారి స్నేహితుడు సరేష్ చంద్రశేఖర్‌తో కలిసి బయటకు వెళ్లినప్పుడు చల్లారి పోయి గట్టిగా రాళ్లలా మారిన ఇడ్లీలు పలకరించాయట. దీనికి అప్పటికప్పుడు తయారు చేసే మెషీన్ ఇడ్లీలే మార్గమని చెప్పి ఇద్దరూ కలిసి ఈ ఇడ్లీ బాట్‌ని తయారుచేశారు. మెనూలో ఆర్డర్ ఇస్తే ఒక నిమిషంలో ఇడ్లీలని ఇచ్చేస్తుంది. ఒకేసారి 72 ఇడ్లీలను పన్నెండు నిమిషాల్లో తయారుచేయగలదు. త్వరలో దోసబాట్, రైస్ బాట్ కూడా చేయాలనుకుంటున్నారు వీళ్లు. □

**చెలి చిట్కా**

బూడిద గుమ్మడి కాయగాని లేదా కొబ్బరికాయగాని పసుపురాసి బొట్టు పెట్టి వీధిగుమ్మం ముందు వేలాడగట్టిన ఆ ఇంటి వారికి నరఘోష దృష్టి దోషం తగలదు.

## ఆరోగ్య భాగ్యం

# పొగాకు జీవితాన్ని హరిస్తుంది-2



**డాక్టర్ కె.ఉమాదేవి**
**తిరుపతి**

ప్రతి 10 మందిలో 8 మంది వివిధ కేన్సర్స్‌తో మరణిస్తున్నారు. కేన్సర్‌తో మరణించేవారిలో 30శాతం మేరకు ఊపిరితిత్తుల కేన్సర్‌తో మరణిస్తున్నారు. దీంతోపాటు గర్భాశయ కేన్సర్, మూత్రాశయం, కిడ్నీ, కాలేయం, పాంక్రియాటిక్ కేన్సర్లు, లింఫోమా, మల, ప్రేగు కేన్సర్, అన్నవాహిక, స్వంపేటిక, నోరు గొంతు, కడుపు కేన్సర్స్ 48.3% కేసుల్లో కన్పిస్తాయి. ఇవేగాకుండా శ్వాసకోశ వ్యాధులైన ఆస్తా, బ్రాంకైటిస్, సిఒపిడి, ఎంఫెసీమా, న్యూమోనియా, సంతానోత్పత్తి సమస్యలు ఇన్సులిన్ నిరోధకత, చిగుళ్ళ వ్యాధి, ఎముకల సాంద్రతని కోల్పోవడం, దృష్టి సమస్యలు, గ్లకోమా, మాక్యులాల్ డిజెనరేషన్ వంటి కంటి సమస్యలు, టైప్-2 డయాబెటిస్ వ్యాధులు 41.1% మందిలో కన్పించడం విశేషం. పొగ తాగే అలవాటు లేని వారికంటే పొగతాగేవారికి గుండెపోటు వచ్చే అవకాశాలు 70% ఎక్కువగా ఉంటాయి. 50 సంవత్సరాల లోపు గుండెపోటుతో మరణించేవారిలో ఎక్కువ శాతం ధూమపానం అలవాటున్నవారే. రోజూ తాగే సిగరెట్ మోతాదుకు, వివిధ వ్యాధులకు సంబంధం ఉందని తేటతెల్లం అవుతుంది. అంతే గాకుండా పొగత్రాగడం వల్ల కాళ్ళు చేతులలో రక్తనాళాలు మూసుకుపోయి రక్త ప్రసరణ లేకపోవడం వల్ల మానని గాయాలు ఏర్పడి, గాయాలు మానక గాంగ్రీన్ వచ్చి కాళ్ళు చేతుల్లో కొంత భాగాన్ని తీసివేసే బర్జర్స్ వ్యాధి వస్తుంది. ఇవే గాకుండా గ్యాస్ట్రిక్ అల్సర్స్, జీర్ణశయ వ్యాధులు, ఇరిటబుల్ బవల్ సింద్రోమ్, గ్యాస్ట్రయిటిస్ వంటి అనేక జీర్ణాశయ వ్యాధులు వస్తాయి. దీనికి పొగత్రాగడం మానివేయడమే సరైన మార్గమని చెప్పవచ్చు. కేవలం పొగ త్రాగే వారికీ వ్యాధులు వస్తాయనుకోవడం పొరపాటు. మన పరిసరాలలో పొగ తాగేవారుండే మనం కూడా పొగ త్రాగుతున్నట్లే లెక్క. బహిరంగ ప్రదేశాలు, ఇళ్ళు, హోటళ్ళు, సినిమా హాళ్ళు మొదలైన ప్రాంతాల్లో ధూమపాన ప్రియులు వదిలే పొగ కారణంగా పర్యావరణ కాలుష్యానికి భంగం వాటిల్లడంతో బహిరంగ ప్రదేశాల్లో పొగ త్రాగడం నిషేదింపబడింది. దీని వల్ల పొగ తాగనివారికి కూడా వివిధ వ్యాధులు రావడాన్ని 'పాసివ్ స్మోకింగ్' అంటారు. ఇంట్లో పొగ త్రాగడం వల్ల ముఖ్యంగా పిల్లలు, కుటుంబ సభ్యులు తరుచు శ్వాసకోశ సమస్యలతో బాధపడడమే కాకుండా ఊపిరితిత్తుల కేన్సర్‌తో 1-3% మంది బాధపడే అవకాశముందని చెప్పడంలో అతిశయోక్తి లేదు. 2020 లెక్కల ప్రకారం ప్రపంచ జనాభాలో 22.3% పొగత్రాగే వారుంటే, అందులో 36.7% పురుషులు 7.8%స్త్రీలున్నారు. 32 దేశాల్లో పొగాకు వినియోగదారులు మానడానికి కృషి చేస్తున్నారు. ప్రతి సిగరెట్ జీవితానికి దాదాపు 10-15 సార్లు కాల్చేయడంతో 20 నిమిషాలు పడుతుంది. అది శరీరంలోకి ప్రవేశించిన 10 సెకన్లలో మెదడుకి చేరి అడ్రినలిన్‌ని విడుదల చేయడంతో ఆనందం, శక్తి వచ్చినట్లు, ఒత్తిడి నుండి రిలీఫ్ వచ్చినట్లుంటుంది. మరికొందరు స్టేటస్ కోసం, ప్యాషన్ కోసం అలవాటు చేసుకుంటే 80-90 నికోటిన్‌కి బానిసలవుతారు. అలసటగా, ఉత్సాహంగా లేనట్లుండ డం, హృదయ స్పందన రేటు తగ్గడం ఆకలి లేకపోవడం, బరువు పెరగడం, పోస్ట్ ట్రమాటిక్ స్ట్రెస్ డిజార్డర్స్ ఏర్పడడం, బావోద్వేగాల్లో మార్పులు ఏర్పడతాయి. పొగ తాగే అలవాటు ఉండి, వెంటనే మానివేయడం వల్ల కొద్ది నెలలకే మరణించిన వారి సంఖ్య అధికంగా ఉంది. కనుక పొగ తాగేవారు వెంటనే మానివేయక, క్రమేణా సిగరెట్ల సంఖ్య తగ్గిస్తూ, పీల్చిన పొగని లోపలికి పోకుండా బైటికి వదిలేస్తూ మానివేయాలి.

పొగ త్రాగే వారిలో 10-12 సంవత్సరాల ఆయుస్సు తగ్గుతుంది. నికోటిన్ వ్యసనం నుండి విముక్తి అనేది మీరు మీకు ఇవ్వగల గొప్ప బహుమతి. ధూమపానం మానేయడానికి మీకు సంకల్పశక్తి అవసరం లేదు. మీకు కొంచెం అవగాహన అవసరం అంతే. అందుకే పొగాకు నిషేదించిన మొదటి రాష్ట్రం కేరళ ముందుంటే, పొగాకు రహిత రాష్ట్రంగా హిమచలప్రదేశ్ ఉండడం గమనర్హం. ఇది 35 వేల కోట్ల పరిశ్రమతో 36 లక్షల మందికి ఉపాధి కల్పిస్తోంది. ఎక్సైజ్ ఆదాయంలో చాల సిగరెట్స్ ద్వారానే లభిస్తోంది. (10% వాటాకల్గి ఉంది) అందుకే పొగాకుని పూర్తిగా ప్రభుత్వం నిషేదించలేదు. □

# రోజంతా ఐలైనర్ ఉండాలంటే..

కంటిని ఇంపుగా తీర్చిదిద్దుకోవడానికి ఎంతో కష్టపడి ఐలైనర్ పెట్టుకుంటాం. అయితే రోజంతా ఐ లైనర్ అలాగే నిలిచి ఉంటుందా అంటే.. కష్టమే అని చెప్పాలి. అయితే కొన్ని చిట్కాలు పాటిస్తే ఇది సాధ్యమేనంటున్నారు నిపుణులు. అవేంటంటే..!



✦ .ముఖానికి మాయిశ్చరైజర్ రాసుకునే దృష్టి, కనురెప్పల చుట్టూ కూడా అప్లై చేసుకొని.. ఆపై ఐలైనర్ పెట్టుకుంటారు చాలామంది. అయితే దీనివల్ల ఐలైనర్ త్వరగా చెదిరిపోయే అవకాశం ఉందంటున్నారు నిపుణులు. కాబట్టి కళ్లకు ఐలైనర్ పెట్టుకోవాలనుకుంటే ఆ ప్రదేశంలో మాయిశ్చరైజర్ రాసుకోకపోవడమే మంచిది. ✦ పదే పదే ముఖం కడుక్కోవడం, చెమట పట్టడం వల్ల కూడా ఐ లైనర్ ఎక్కువ సమయం నిలిచి ఉండదు. అలాంటప్పుడు వాటర్ ప్రూఫ్ లేదా జెల్ తరహా ఐలైనర్ ఫీచర్ మేలు.

✦. అద్దీ అద్దనట్లుగా కొద్దిపాటి పౌడర్‌ని ఉపయోగిస్తే ఐ-లైనర్ మెరుపు తగ్గకుండా చూసుకోవచ్చు. అలాగే ముందు పౌడర్ రాసుకొని ఆపై ఐలైనర్ అప్లై చేసుకున్న ఫలితం ఉంటుంది. ✦ ముఖానికి మేకప్ వేసుకునే ముందు ప్రైమర్ ఎలాగైతే రాసుకుంటామో.. ఐ-లైనర్ పెట్టుకోవడానికి ముందు కూడా ఐ ప్రైమర్ అప్లై చేయడం వల్ల చక్కటి ఫలితం ఉంటుందంటున్నారు నిపుణులు. అయితే అది కూడా తక్కువ మొత్తంలో రాసుకుంటే ఐలైనర్ ఎక్కువ సేపు నిలిచి ఉంటుంది.

5. ఐషాడో కూడా ఐలైనర్ ఎక్కువ సమయం నిలిచి ఉండేందుకు సహకరిస్తుంది. ఈ క్రమం ఐలైనర్ వేసుకోవడం పూర్తయ్యాక.. బ్రష్ సహాయంతో కనురెప్పలపై షాడోని పైపైన అమర్చి సరిపోతుంది.

6. ఐలైనర్ అప్లై చేసుకున్న తర్వాత ఫైనల్‌గా కన్సీలర్‌తో టచప్ ఇచ్చినా చక్కటి ఫలితం ఉంటుందంటున్నారు నిపుణులు. □

# విగ్రహాల విశిష్టత



**ఆధ్యాత్మికం**

**శిల, లోహ విగ్రహాలకు** భిన్నంగా పూరీ దేవాలయంలో దేవతామూర్తులు కర్రతో రూపుదిద్దుకోవటం విశేషం. దారువుతో (కొయ్య) తయారైనందువల్ల ఇక్కడి మూలమూర్తిని దారుబ్రహ్మం అంటారు. అలాగే ఒకే దారువు సుదర్శనమూర్తితో కలిపి నాలుగు విగ్రహాలుగా అయ్యిందని పురాణోక్తి. ఈ విగ్రహాల శిల్పరీతి అపురూపం. ఇక్కడి దేవతలు వదన ప్రధాన దేవతలు. అంటే భావ ప్రకటనకు స్థానమైన ముఖాలే ప్రధానంగా ఉన్న విగ్రహాలు. ఈ ప్రతిమల్లో జ్ఞానేంద్రియాలే ప్రముఖంగా కనిపించటం విశేషం. వీటిని తొలుత చతుర్ముఖ బ్రహ్మ ప్రతిష్ఠించాడన్నది పురాణ వచనం. ఆయన విధించిన నియమాల ప్రకారం-పన్నెండేళ్లకు ఒకసారి వచ్చే ప్రతి అధిక ఆషాఢంలో పూజారులకు కలలో కనిపించే విశేష దారువులు సేకరించి కొత్త విగ్రహాలను మలుస్తారు. పాత ప్రతిమల స్థానంలో కొత్త విగ్రహాలను ప్రతిష్ఠించటం ఆనవాయితీ. ప్రధానమూర్తి నయనాలు గుండ్రంగా, రెప్పలు లేకుండా ఉంటాయి. పరమాత్ముడు రెప్ప వేయకుండా అనుక్షణం కాపాడుతాడు అనటానికిది సాక్ష్యం. పూరీ జగన్నాథుడికి చక్ర నయనుడు అని కూడా పేరు. నల్లని జగన్నాథుడు తెల్లని బలభద్రుడు, పసుపుపచ్చని సుభద్రమ్మలతో పాటు స్తంభాకృతిలో ఉన్న మరో దారువుపై చక్రాయుధ దైవమైన సుదర్శనస్వామి ఈ ఆలయంలో దర్శనమిస్తాడు. □

# ఈ పండులో పోషకాలు మెండు!



డ్రాగన్ ఫ్రూట్.. ఈ మధ్య ఎక్కడ చూసినా ఈ విదేశీ పండు చర్చే. ఇప్పుడు మన దగ్గరా వీటిని విస్తారంగా పండిస్తుండటంతో అందరికీ అందుబాటులోకి వచ్చేసింది. మరి ఇంతకీ ఇది చేసే మేలెంటో తెలుసుకుందాం..

✦ ఇందులో పీచు, మాంస కృతులు, ఇనుము, జింక్, మెగ్నీసియం, ఫాస్పరస్ వంటి పోషకాలు మెండుగా ఉంటాయి. నిస్సత్తువ నుంచి బయటపడాలంటే ఈ పండు ముక్కలు కాసిన్ని తింటే చాలు. అలానే రక్తహీనతను అధిగమించాలన్నా ఐరన్ అధికంగా ఉండే వీటిని తీసుకోవచ్చు.

✦ డ్రాగన్ పండులో ఉండే పిటయా అనే పోషకం రోగనిరోధకతను పెంచుతుంది. యాంటీ ఆక్సిడెంట్లు శరీరానికి హాని చేసే ఫ్రీరాడికల్స్‌ని నాశనం చేసి క్యాన్సర్ ముప్పుని అడ్డుకుంటాయట. ఇక, ఇందులోని ఫ్లేవనాయిడ్లు, ఫినోలిక్ యాసిడ్, ఆస్కార్బిక్ యాసిడ్, ఫైబర్ వంటివి చక్కెర స్థాయుల్ని అదుపు చేస్తాయి. ఇన్సులిన్ రెసిస్టెన్స్‌ని మెరుగుపరుస్తాయి.

✦ ఇక దీని గింజల్లో ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు మేలు చేసే కొలెస్ట్రాల్‌ని పెంచితే, మెగ్నీసియం గుండెపోటు వచ్చే ప్రమాదాన్ని తగ్గిస్తుంది. నీరు, పీచు సమృద్ధిగా ఉండటం వల్ల జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉండటమే కాదు.. బరువూ అదుపులో ఉంటుంది. □

# తీవ్ర ఒత్తిడిలోనూ అద్భుత ఇన్నింగ్స్


సచిన్ టెండుల్కర్


విరాట్ కోహ్లీ


స్టీవ్ స్మిత్


జాక్వెస్ కల్లిస్

## నాకౌట్లలోనూ హాఫ్ సెంచరీలు

## కీలక విజయాలు అందించిన హీరోలు

**న్యూఢిల్లీ:** క్రికెట్‌లో ఐసిసి టోర్నమెంట్లు అంటేనే ఆటగాళ్లకి అగ్నిపరీక్ష. అందులోనూ నాకౌట్‌మ్యాచ్‌లుఅంటే ఒత్తిడి తారాస్థాయిలో ఉంటుంది. అలాంటి కీలక సమయాల్లో నిలకడగా రాణించడం ఏ బ్యాట్స్‌మెన్‌కైనా పెద్ద సవాలు. అయితే ఆస్ట్రేలియా స్టార్ బ్యాట్స్‌మెన్ స్టీవ్ స్మిత్ ఈ సవాలును ఛేదించి, ఐసిసి నాకౌట్ మ్యాచ్‌లలో అత్యధిక 50+ స్కోర్లు సాధించిన ఆటగాళ్ల ఎలైట్ జాబితాలో చేరి అరుదైన రికార్డును నెలకొల్పాడు. ఈ ఎలైట్ జాబితాలో అగ్రస్థానంలో టీమిండియా స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీ ఉన్నాడు. అతను ఐసిసి నాకౌట్ మ్యాచ్‌లలో పది 50+ స్కోర్లతో అసమానంగా నిలిచాడు. తన కెరీర్‌లో 22 ఐసిసి నాకౌట్ మ్యాచ్‌లలో, కోహ్లీ 51.20 సగటుతో 1000 పైగా పరుగులు సాధించాడు. ఇందులో తొమ్మిది హాఫ్ సెంచరీలు, 2023 ప్రపంచ కప్ సెమీఫైనల్‌లో న్యూజిలాండ్‌పై వచ్చిన సెంచరీ ఉన్నాయి. ఆస్ట్రేలియాకు చెందిన స్టీవ్ స్మిత్ టెస్ట్ క్రికెట్‌లో, ఈ తరంలో అతిపెద్ద క్లచ్ ప్లేయర్‌గా విస్తృతంగా పరిగణిస్తున్నారు. ఇక ఐసిసి నాకౌట్ మ్యాచ్‌లలో, 36 ఏళ్ల అనుభవజ్ఞుడు కేవలం 13 మ్యాచ్‌లలో ఏడు 50+ స్కోర్‌లను నమోదుచేశాడు. 59.09 సగటుతో 5 హాఫ్ సెంచరీలు, రెండు మ్యాచ్ డిఫైనింగ్ సెంచరీలు ఉన్నాయి. ఈ రెండూ 2015 ఐసిసి ప్రపంచ కప్, 2023 ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో ఆస్ట్రేలియాకు టైటిల్స్ సాధించడంలో కీలకంగామారాయి. ఈ జాబితాలో మూడో స్థానంలో నిలిచిన టీమిండియా దిగ్గజం సచిన్, ఐసిసి నాకౌట్ మ్యాచ్‌లలో ఆరు 50+ స్కోర్లు సాధించాడు.

అలాగే, టెండూల్కర్ మొత్తం 682 పరుగులు సాధించాడు. వాటిలో ఐదు హాఫ్ సెంచరీలు, ఒక సెంచరీఉన్నాయి. అలాగే సౌరవ్ గంగూలీ, జాక్వెస్ కల్లిస్, కుమార్ సంగక్కర, కేన్ విలియమ్సన్‌లు ఐసిసి నాకౌట్‌లలో ఐదుసార్లు 50+ స్కోర్లు సాధించారు. తీవ్రమైన ఒత్తిడిలోనూ వీరు అద్భుతమైన ఇన్నింగ్స్‌లతో ఆకట్టుకుని, తమ జట్టుకు కీలక విజయాలను అందించారు.



## టి20 ముంబై లీగ్‌లో.. విజేతగా

# మరాఠా రాయల్స్

### 5 వికెట్ల తేడాతో ముంబై ఫాల్కన్స్ ఓటమి

**న్యూఢిల్లీ:** టి20 ముంబై లీగ్-2025, ఫైనల్ మ్యాచ్‌లో సోబో ముంబై ఫాల్కన్స్‌ను ఓడించి మరాఠా రాయల్స్ ట్రోఫీని ఎత్తేసింది. శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో మరాఠా రాయల్స్ ముంబై ఫాల్కన్స్‌ను 20 ఓవర్లలో 4 వికెట్లకు 157 పరుగులకే పరిమితం చేసి, ఆపై టి20 ముంబై లీగ్ ఫైనల్ మ్యాచ్‌ను గెలుచుకోవడానికి నాలుగు బంతులు మిగిలి ఉండగానే లక్ష్యాన్ని చేరుకుంది. రాజేష్ సుతార్ అర్థ సెంచరీ, అవాయిస్ నౌషాద్ ఉపయోగకరమైన సహకారం ముంబై సౌత్ సెంట్రల్ మరాఠా రాయల్స్‌ను విజేతగా నిలిపింది. తొలుత బౌలింగ్ ఎంచుకున్న మరాఠా రాయల్స్ ముంబై ఫాల్కన్స్‌ను 20 ఓవర్లలో 4 వికెట్లకు 157 పరుగులకే కట్టడి చేసింది. ఆతర్వాత సుతార్ 49 బంతుల్లో 53 పరుగులు చేసి, రెండు బౌండరీలు, సిక్సర్లతో నాలుగు బంతులు మిగిలి ఉండగానే లక్ష్యాన్ని చేరుకుంది. నౌషాద్ 38 (24 బంతులు) పరుగులు చేసి, సుతార్‌తో కలిసి నాల్గవ వికెట్‌కు 67 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు, ఈ జంట మరాఠా రాయల్స్‌ను విజయ ద్వారం వద్దకు తీసుకెళ్లింది. అంతకుముందు, మయూరేష్ టాండెల్ (50 నాటౌట్), హర్ష్ అఘవ్ (45 నాటౌట్) 49 బంతుల్లో 85 పరుగుల అజేయ భాగస్వామ్యంతో ముంబై ఫాల్కన్స్ 157/4 స్కోరు చేయగలిగింది. 12వ ఓవర్లో కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ అవుట్ కావడంతో జట్టు స్కోరు 72/4కి తగ్గే వరకు ఆటలో సగం సమయానికి 60/3తో కష్టాల్లో పడింది. నాలుగు సిక్సర్లు బాదిన అఘవ్, టాండెల్ తో కలిసి స్కోరింగ్ ను వేగవంతం చేసాడు, అయినప్పటికీ జట్టు తక్కువ స్కోరుతో ముగిసింది. సోబో ముంబై ఫాల్కన్స్ 20 ఓవర్లలో 4 వికెట్లకు 157 (మయూరేష్ టాండెల్ 50 నాటౌట్, హర్ష్ అఘవ్ 45 నాటౌట్; వైభవ్ మాలి 2/32) ఎమ్మెసి మరాఠా రాయల్స్ చేతిలో 19.2 ఓవర్లలో 158/5 (చిన్మయ్ సుతార్ 53, అవాయిస్ ఖాన్ 38) ఐదు వికెట్ల తేడాతో ఓడిపోయింది.

## క్వీన్స్ క్లబ్ ఛాంపియన్‌షిప్‌లో

# క్వార్టర్ ఫైనల్స్‌కు జెంగ్ క్విన్వెన్

**న్యూఢిల్లీ:** క్వీన్స్ క్లబ్ ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్‌లో చైనా టాప్ సీడ్ క్రీడాకారిణి మెక్ కార్ట్నీ కెస్లర్‌కు ఓటమి ఎదురైంది. లండన్‌లో శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో చైనా టాప్ సీడ్ క్రీడాకారిణి మెక్‌కార్ట్నీ కెస్లర్‌ను 6-3, 4-6, 7-5 తేడాతో ఓడించడంతో జెంగ్ క్విన్వెన్ క్వీన్స్ క్లబ్ క్వార్టర్ ఫైనల్‌కు చేరుకుంది. ప్రపంచ 42వ ర్యాంక్ ప్లేయర్ జెంగ్‌తో జరిగిన చివరి 16వ ర్యాంక్ మ్యాచ్‌లో చివరి సెట్‌లో 42తో వెనుకబడి ఉంది. కానీ పారిస్ ఒలింపిక్ ఛాంపియన్ పశ్చిమ లండన్‌లో జరిగిన వింబుల్డన్ వార్మప్ ఈవెంట్‌లో ఓటమిని నివారించడానికి ప్రయత్నించింది. గత సంవత్సరం రోలాండ్ గారోస్‌లో జరిగిన క్లే కోర్టులో డోనా వెకిక్‌ను ఓడించి జెంగ్ సింగిల్స్ ఈవెంట్‌లో ఒలింపిక్ స్వర్ణం గెలిచిన తొలి ఆసియా క్రీడాకారిణిగా నిలిచింది. ప్రస్తుతం డబ్ల్యూటిఎ ర్యాంకింగ్స్‌లో ఐదవ స్థానంలో ఉన్న 22 ఏళ్ల ఆమె ఇటీవల ఫ్రెంచ్ ఓపెన్ క్వార్టర్ ఫైనల్స్‌లో ఓడిపోయింది. 52 సంవత్సరాల తర్వాత క్వీన్స్‌లో జరిగిన తొలి మహిళల ఈవెంట్‌లో, 2022 వింబుల్డన్ ఛాంపియన్ మరియు నాల్గవ సీడ్ ఎలెనా రైబాకినా బ్రిటన్‌కు చెందిన హీథర్ వాట్సన్‌పై 6-4, 6-2 తేడాతో విజయం సాధించి క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకుంది. కాగా చివరి ఎనిమిది మ్యాచ్‌లో రైబాకినా జర్మనీకి చెందిన టాట్జానా మరియాతో తలపడనుంది, ఆస్ట్రేలియన్ ఓపెన్ హోల్డర్ మాడిసన్ కీస్ ష్నైడర్‌తో తలపడనుంది.



## యూరోపియన్ టూర్‌లో..

# భారత్ మూడో విజయం

### బెల్జియం 3-2 తేడాతో ఓటమి

**న్యూఢిల్లీ:** జూనియర్ మహిళల యూరప్‌టూర్‌లో భారత్ వరుసగా మూడో విజయాన్ని సాధించింది. ఆంట్వెర్ప్‌లోని విల్రిజ్క్ ప్లీన్‌లోని హాకీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో శుక్రవారం బెల్జియంపై 3-2 తేడాతో విజయంసాధించి భారత్ జూనియర్ మహిళల హాకీ జట్టు యూరప్‌లో తన విజయాల పరుగును కొనసాగించింది. భారత్‌తరపున సోనమ్ (4వనిముషం), లాల్తాంట్లుంగి (32వ నిముషం), మరియు కనికా సివాచ్ (51వ నిముషం) గోల్స్ సాధించగా, బెల్జియం మేరీ గోయెన్స్ (37వ నిముషం) మరియు మార్టే మేరీ (40వ నిముషం) ద్వారా ప్రతిస్పందించింది. నాల్గవనిమిషంలోనే సోనమ్ ఫీల్డ్‌గోల్‌ద్వారా గోల్ చేయడంతో భారతదేశం ప్రారంభంలోనేగోల్‌చేసింది. మూడవక్వార్టర్ ప్రారంభంలో లాల్తాంట్లు వాంగి పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మార్చడం ద్వారా, మొదటి అర్ధభాగం వరకు 1-0 ఆధిక్యాన్ని కొనసాగించిన ఆతిథ్య జట్టు మూడవ క్వార్టర్ ప్రారంభంలో ఆధిక్యాన్ని రెట్టింపు చేసింది. అయితే బెల్జియం పుంజుకుని మూడు నిమిషాల వ్యవధిలో రెండుసార్లు గోల్స్‌చేసింది. 37వనిమిషంలో గోయెన్స్ పెనాల్టీ స్ట్రోక్‌ను గోల్‌గా మలిచింది. 40వ నిమిషంలో మార్టే మేరీ ఫీల్డ్ గోల్ చేసి మ్యాచ్‌ను 2-2తో సమం చేసింది. అయితే, నాల్గవ క్వార్టర్ చివరిలో భారత్ తిరిగి నియంత్రణ సాధించింది. 51వ నిమిషంలో కనికా పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మలిచి ఆధిక్యాన్ని పునరుద్ధరించింది, దీనితో జట్టు గట్టి పోరాటంతో విజయం సాధించింది.

## టేబుల్ టెన్నిస్‌లో.. సెమీఫైనల్స్‌కు

# యు ముంబా, దబాంగ్ ఢిల్లీ



**న్యూఢిల్లీ:** ఇండియన్ ఆయిల్ అల్టిమేట్ టేబుల్ టెన్నిస్, సీజన్ 6లో యు ముంబా టిటి 10-5 తేడాతో దబాంగ్ ఢిల్లీ టిటిసిపై విజయం సాధించి నాల్గవ మరియు చివరి సెమీఫైనల్ స్థానాన్ని కైవసం చేసుకుంది. ఈ ఓటమితో ఢిల్లీ జట్టు నాలుగు టైటిలతో గెలిచిన విజయ పరంపరకు తెరపడింది. అయితే సీజన్ 2 ఛాంపియన్స్ ఇప్పటికీ 44 పాయింట్లతో లీగ్ పట్టికలో అగ్రస్థానంలో నిలిచింది.

శుక్రవారం జరిగిన ఈ గేమ్‌లో తొలి సింగిల్స్‌లో లిలియన్ బార్డెట్ యు ముంబా టిటికి సరైన ఆరంభాన్ని ఇచ్చి సత్యన్ జ్ఞానశేఖరన్‌ను 2-1 తేడాతో ఓడించాడు. మొదటి గేమ్‌ను 11-10 తేడాతో ముగించిన తర్వాత, బార్డెట్ రెండవ గేమ్‌ను 4-11 తేడాతో కోల్పోయాడు, కానీ నిర్ణయాత్మక మ్యాచ్‌లో 11-4 తేడాతో విజయం సాధించి బలంగా స్పందించాడు. ఆ తర్వాత బెర్నాడెట్ సోక్స్ దియా చిటాలేపై 2-1 తేడాతో విజయం సాధించింది. చిటాలే మొదటి గేమ్‌ను 11-3 తేడాతో గెలుచుకున్నాడు, కానీ సోక్స్ 11-10 గోల్డెన్ పాయింట్ విజయంతో సమంచేసి మ్యాచ్‌ను 11-8 తేడాతో ముగించాడు. ఈ జోరు మిక్స్‌డ్ డబుల్స్‌లో కూడా కొనసాగింది, ఆకాష్ పాల్‌తో కలిసి స్జోక్స్ తొలిగేమ్‌లో ఇజాక్‌క్యాక్ మరియు దియా చిటాలేలను ఓడించి యు ముంబా సెమీఫైనల్స్‌లో తన స్థానాన్ని నిర్ధారించింది. ఢిల్లీ తిరిగి పుంజుకుని, మిగిలిన రెండు గేమ్‌లను గెలుచుకుంది మరియు ఆ తర్వాత మ్యాచ్‌ను కూడా గెలుచుకుంది. సింగపూర్‌కు చెందిన ఇజాక్ క్యాక్‌పై 2-1 తేడాతో విజయం సాధించి అభినంద్ పిబి యు ముంబాకు మరోరెండు పాయింట్లు జోడించాడు. ఈ సీజన్‌లో తొలిసారి ఆడిన అభినంద్ మొదటి రెండు గేమ్‌లను బలంగా ప్రారంభించాడు, ఆ తర్వాత ఇజాక్ 11-7 తేడాతో ఒక విజయం సాధించి దబాంగ్ ఢిల్లీని పట్టికలో అగ్రస్థానానికి చేర్చాడు. చివరి రబ్బర్‌లో, యశస్విని ఘోర్పడే తన ప్రపంచ యూత్ ఛాంపియన్‌షిప్స్ 2023 సహచరురాలు సుహానా సైనిని 3-0 తేడాతో ఓడించి, గోల్డెన్ పాయింట్‌పై రెండు గట్టి గేమ్‌లను గెలిచి 11-3 తేడాతో మ్యాచ్‌ను ముగించింది. స్జోక్స్ విదేశీ ఆటగాడు మరియు షాట్ ఆఫ్ ది టై అనే డబుల్ గౌరవాలను గెలుచుకోగా, యశస్విని ఇండియన్ ప్లేయర్ ఆఫ్ ది టైగా ఎంపికైంది.

# మొబైల్ వినియోగదారులకు టెలికాం కొత్త రూల్స్

**ముంబై, జూన్ 13:** మొబైల్ వినియోగదారులకు కేంద్ర టెలికాం శాఖ (డాట్) ఒక శుభవార్త అందించింది. ప్రీపెయిడ్ కనెక్షన్ నుంచి పోస్ట్‌పెయిడ్‌కు లేదా పోస్ట్‌పెయిడ్ నుంచి ప్రీపెయిడ్‌కు మారాలనుకునే కస్టమర్ల కోసం నిబంధనలను సరళతరం చేసింది. దీనివల్ల వినియోగదారులు తమకు నచ్చిన ప్లాన్‌కు మారేందుకు పట్టే సమయం గణనీయంగా తగ్గనుంది. ఓటీపీ (వన్ టైమ్ పాస్‌వర్డ్) ఆధారిత కేవైసీ ప్రక్రియ ద్వారా ఈ మార్పులను సులభతరం చేసినట్లు టెలికాం శాఖ వెల్లడించింది. ఇంతకుముందు, ఒక వినియోగదారుడు తన మొబైల్ సర్వీస్‌ను ప్రీపెయిడ్ నుంచి పోస్ట్‌పెయిడ్‌కు మార్చుకున్న తర్వాత, మళ్లీ మరోసారి ప్లాన్ మార్చుకోవాలంటే కనీసం 90 రోజుల పాటు వేచి ఉండాల్సి వచ్చేది. ఈ వ్యవధిని కూలింగ్ ఆఫ్ పీరియడ్‌గా పరిగణించేవారు. అయితే, జూన్ 10న టెలికాం శాఖ జారీ చేసిన నూతన మార్గదర్శకాల ప్రకారం, ఈ నిరీక్షణ కాలాన్ని 30 రోజులకు కుదించారు. అంటే, ఒకసారి ప్లాన్ మార్చుకున్న తర్వాత, కేవలం 30 రోజుల వ్యవధిలోనే మరోసారి తమకు అనుకూలమైన ప్లాన్‌కు మారేందుకు అవకాశం కల్పించారు. ఈ కొత్త సదుపాయాన్ని పొందాలనుకునే వినియోగదారులు తమ సమీపంలోని టెలికాం సర్వీస్ ప్రొవైడర్ల యొక్క కస్టమర్ సర్వీస్ కేంద్రాలను లేదా అధీకృత ఔట్‌లెట్‌లను సంప్రదించాల్సి ఉంటుంది. అక్కడ ఓటీపీ ఆధారిత కేవైసీ ప్రక్రియను పూర్తి చేయడం ద్వారా ఈ మార్పును చేసుకోవచ్చు. ఈ విషయాన్ని డాట్ తన అధికారిక ఎక్స్ ఖాతా ద్వారా తెలియజేసింది. అయితే, ఈ 30 రోజుల నిరీక్షణ కాలపు తగ్గింపు



సౌకర్యం కేవలం మొదటిసారి తమ ప్లాన్‌ను మార్చుకునే వారికి మాత్రమే వర్తిస్తుందని టెలికాం శాఖ స్పష్టం చేసింది. ఒక వినియోగదారుడు ఈ వెసులుబాటును ఒకసారి ఉపయోగించుకున్న తర్వాత, భవిష్యత్తులో మళ్లీ ప్లాన్ మార్చుకోవాలనుకుంటే, అప్పుడు పాత పద్ధతిలోనే 90 రోజుల నిరీక్షణ కాలాన్ని పాటించాల్సి ఉంటుందని పేర్కొంది. ఈ కొత్త నిబంధన వల్ల వినియోగదారుల సమయం ఆదా అవ్వడంతో పాటు, వారి అవసరాలకు అనుగుణంగా త్వరితగతిన సర్వీసులను మార్చుకునేందుకు వీలు కలుగుతుంది.

## భారత్ నుంచే అమెరికాకు 97% ఐఫోన్ల ఎగుమతి..

**వాషింగ్టన్, జూన్ 13:** చైనాపై అమెరికా విధించిన సుంకాలను ఎదుర్కొనే ప్రక్రియలో భాగంగా ఆపిల్ వ్యూహాత్మక చర్యలు చేపట్టింది. భారత్ నుంచి అమెరికాకు ఐఫోన్ ఎగుమతులను గణనీయంగా పెంచింది. ఈ ఏడాది మార్చి-మే మధ్య భారత్ నుంచి ఎగుమతి చేసిన ఐఫోన్‌లలో 97శాతం అమెరికాకు చేరాయి. గతంలో భారత్ నుంచి నెదర్లాండ్, బ్రిటన్ వంటిదేశాలకు ఐఫోన్లు ఎక్కువగా ఎగుమతయ్యేవి. కానీ ఇప్పుడు పూర్తిగా అమెరికాపై యాపిల్ దృష్టి కేంద్రీకరించింది.

చైనా నుంచి ఎగుమతి చేసే ఐఫోన్‌లపై అధిక సుంకాలు ఉండటంతో యాపిల్ భారత్‌లో ఉత్పత్తిని వేగవంతం చేసింది. మార్చి-మే మధ్య కాలంలో భారత్ నుంచి 3.2 బిలియన్ డాలర్ల విలువైన ఐఫోన్లను అమెరికాకు ఎగుమతి చేసింది. మార్చిలో రికార్డు స్థాయిలో 1.3 బిలియన్ డాలర్లు, మేలో 1 బిలి యన్ డాలర్ల విలువైన ఐఫోన్‌లను అమెరికాకు పంపింది. ఈ ఏడాది మొదటి ఐదు నెలల్లోనే 4.4 బిలియన్ డాలర్ల



విలువైన ఐఫోన్‌లను ఎగుమతి చేసింది. ఇది గతేడాదిలో ఎగుమతైన 3.7 బిలియన్ డాలర్ల ఐఫోన్ల విలువ కంటే ఎక్కువ. అమెరికా.. భారత్‌పై విధించిన అదనపు 26 శాతం సుంకాలను జులై 9 వరకు తాత్కాలికంగా నిలిపివేసిన నేపథ్యంలో అదనపు సుంకాన్ని నివారించేందుకు భారత్ చర్చలు కొనసాగిస్తోంది. ఈ 90 రోజుల వ్యవధిని ఉపయోగించుకొని ఒప్పందం కుదుర్చుకోవాలని ఇరు దేశాలు భావిస్తున్నాయి. ఇక 10 శాతం బేస్‌లైన్ సుంకం యథాతథంగా కొనసాగుతుంది. మరోవైపు చైనా, అమెరికా దేశాలు సుంకాలను తగ్గించే ఒప్పందం కోసం చర్చలు జరుపుతున్నాయి.

## వరల్డ్ టాప్ 20 ధనవంతుల్లో అంబానీ, అదానీ

**ముంబై, జూన్ 13:** రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత, మేనేజింగ్ డైరెక్టర్ ముఖేష్ అంబానీ మరోసారి బ్లూమ్‌బర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్‌లో తన సత్తా చాటారు. ప్రపంచవ్యాప్తంగా అత్యం



త ధనవంతుల జాబితా ఉన్న ఈ సూచీలో ముఖేష్ అంబానీ 17వ స్థానంలో నిలిచారు. అదానీ గ్రూప్ సంస్థల చైర్మన్ గౌతమ్ అదానీ 20 స్థానాన్ని దక్కించుకున్నారు. అయితే ఈ ఇండెక్స్‌లో టాప్‌లో టెస్లా సిఇఒ ఎలాన్ మస్క్, తర్వాత స్థానాల్లో మెటా సిఇఒ మార్క్ జుకర్‌బర్గ్, అమెజాన్ అధినేత జెఫ్‌బెజోస్ నిలిచారు. బ్లూమ్‌బర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ 500 అత్యంత ధనవంతుల జాబితాలో ఇండియా నుంచి ముఖేష్ అంబానీ 17వ స్థానం, గౌతమ్ అదానీ 20వ స్థానంలో, శివ్‌నాడార్ 41వ స్థానంలో, షాపూర్ మిస్త్రీ 52వ స్థానంలో, సావిత్రి జిందాల్ 59వ స్థానంలో, అజిమ్ ప్రేమ్‌జీ 69వ స్థానంలో, సునిల్ మిట్టల్ 73వ స్థానంలో, దిలీప్ సంఘ్వీ 79వ స్థానంలో, లక్ష్మీ మిట్టల్ 86వ స్థానంలలో నిలిచారు.

# వాణిజ్యం

## స్టాక్ సూచీలను దెబ్బతీసిన ఇన్వెస్టర్ సెంటిమెంట్

**ముంబై, జూన్ 13:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు శుక్రవారం నష్టాల్లో ముగిశాయి. ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మళ్లీ భగ్గుమనడంతో అంతర్జాతీయ మార్కెట్లు నష్టాల్లో ప్రారంభమయ్యాయి. ఈ ప్రభావం మన మార్కెట్లపై పడింది. దీంతో ప్రారంభంలోనే సెన్సెక్స్ 1000 పాయింట్లకు పైగా నష్టపోయింది. నిఫ్టీ 24,600 దిగువకు చేరింది. చివరకు రెండు ప్రధాన సూచీలు నష్టాల్లో ముగిశాయి. సెన్సెక్స్ ఉదయం 80,427.81 పాయింట్ల (క్రితం ముగింపు 81,691.98) వద్ద భారీ నష్టాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 80,354.59 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరకు 573 పాయింట్ల నష్టంతో 81,118 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో 24,473.00 వద్ద కనిష్ఠాన్ని తాకిన నిఫ్టీ చివరకు 169 పాయింట్ల నష్టంతో 24,718 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 86.07గా ఉంది. ముడి చమురు ధరలు పెరగడం, విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల అమ్మకాలు కూడా మార్కెట్ సెంటిమెంటును దెబ్బతీశాయి. ముఖ్యంగా చమురు రంగ షేర్లు ఒత్తిడికి గురయ్యాయి. సెన్సెక్స్ 30 సూచీలో అదానీ పోర్ట్స్, ఐటీసీ, ఎస్‌బీఐ, ఇండస్‌ఇండ్ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, టైటాన్, కోటక్ మహీంద్రా బ్యాంక్, రిలయన్స్ ఇండస్ట్రీస్, అల్ట్రాటెక్ సిమెంట్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, బజాజ్‌ఫిన్‌సర్వ్, ఎటర్నల్, హెచ్‌యూఎల్ షేర్లు నష్టపోయాయి. టెక్ మహీంద్రా, టీసీఎస్, సన్‌ఫార్మా, మారుతీ సుజుకీ షేర్లు మాత్రమే లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 75.39 డాలర్ల వద్ద ట్రేడవగా.. బంగారం ఔన్సు 3,445 డాలర్ల వద్ద కొనసాగింది. ఇజ్రాయెల్-ఇరాన్ సంక్షోభం అంతర్జాతీయ మార్కెట్లను మాత్రమే కాకుండా, దేశీయ మార్కెట్లపై కూడా భారీ ప్రభావాన్ని చూపుతోంది. చమురు ధరలు, విదేశీ పెట్టుబడుల ప్రవాహం, రూపాయిమారకం విలువ వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని పెట్టుబడిదారులు జాగ్రత్తగా వ్యూహాలు అమలు చేయాలి.




## చమురు ధరలపై ఇరాన్-ఇజ్రాయెల్ వార్ ఎఫెక్ట్

**ముంబై, జూన్ 13:** ప్రపంచ దేశాల హెచ్చరికలను బేఖాతరు చేస్తూ ఇరాన్ రాజధాని టెహ్రాన్‌పై ఇజ్రాయెల్ దాడులు చేసింది. దీంతో మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు తీవ్రరూపం దాల్చాయి. దీంతో శుక్రవారం అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలు 12 శాతం పైగా పెరిగాయి. వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ బ్యారెల్ 12.6 శాతం పెరిగి 76.61 డాలర్లకు చేరుకోగా, బ్రెంట్ నార్త్ సీ క్రూడ్ 12.2 శాతం పెరిగి 77.77 డాలర్లకు చేరింది. ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య ఘర్షణ వాతావరణం చమురు ధరలపై ప్రభావం చూపుతోంది. ఈ దాడులతో హార్మోజ్ జలసంధి ద్వారా జరిగే గ్లోబల్ ఆయిల్ సరఫరాకు అంతరాయం ఏర్పడొచ్చనే ఆందోళనలు పెరిగాయి. ఈ నేపథ్యంలో చమురు రంగ షేర్లు ఒత్తిడికి లోనవుతున్నాయి. భారత్ పెట్రోలియం కార్పొరేషన్ షేర్లు 6.1 శాతం తగ్గి రూ.299.20 వద్ద ట్రేడవుతున్నాయి. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ షేర్లు 3.9 శాతం, హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ షేర్లు 5.3 శాతం నష్టపోయాయి. దాదాపు 40 కి.మీ. మేర ఇరుకైన ప్రదేశం ఉండగా.. అందులో 2. కి.మీ.లు నౌకల రాకపోకల కోసం నావిగేషన్ ఛానల్ ఉంటుంది. సౌదీ అరేబియా, యూఏఈ, కువైట్, ఖతార్, ఇరాక్, ఇరాన్ దేశాల నుంచి వివిధ దేశాలకు రోజుకు 2.1 కోట్ల (21 మిలియన్) బ్యారెళ్ల చమురుఎగుమతి అవుతుంది. ప్రపంచవ్యాప్తంగా రోజు వారీ వినియోగంలో ఇది 21శాతం. అంతర్జాతీయంగా ఎల్ఎన్‌జీ వినియోగంలోనూ 20 శాతం ఇక్కడి నుంచే సరఫరా జరుగుతోంది.



## పెట్టుబడులకు మద్దతుగా పిఎల్ఐ స్కీమ్

**న్యూఢిల్లీ, జూన్ 13:** ఎలక్ట్రిక్, ఇతరత్రా ప్రత్యామ్నాయ ఇంధనాలతో పని చేసే హెవీ ఎర్త్ మూవింగ్ మెషినరీ తయారీ కోసం ప్రత్యేకంగా ఉత్పత్తి ప్రోత్సాహక పథకాన్ని (పిఎల్ఐ) ప్రవేశపెట్టితే మరిన్ని కొత్త పెట్టుబడులను ఆకర్షించేందుకు వీలవుతుందని ఓ నివేదిక తెలిపింది. ప్రస్తుతం దేశీయంగా ఇలాంటి వాహనాలకు డిమాండ్ అంతంత మాత్రంగానే ఉండడంతో భారీ పెట్టుబడులు అవసరమయ్యే ఈ విభాగంపై తయారీ సంస్థలు, సరఫరాదారులు పెద్ద స్థాయిలో ఇన్వెస్ట్ చేయకపోవచ్చని పేర్కొంది. పిఎల్ఐ స్కీమును ప్రకటిస్తే కొత్త పెట్టుబడులు వస్తాయి. తయారీ, ఇంజినీరింగ్, ఆర్‌అండ్‌డి విభాగాల్లో ఉద్యోగాల కల్పన జరుగుతుంది. ఎలక్ట్రిక్, ప్రత్యామ్నాయ ఇంధనాలతో నడిచే హెచ్ఇఎంఎంలను దేశీయంగా ఉత్పత్తి చేసుకునే సామర్థ్యాలు పెరుగుతాయి అని భారతీయ ఖనిజ పరిశ్రమ సమాఖ్య (ఎఫ్ఐఎంఐ) రూపొందించిన నివేదిక తెలిపింది. కన్సల్టెన్సీ సంస్థ డెలాయిట్‌తో కలిసి ఎఫ్ఐఎంఐ దీన్ని రూపొందించింది. మైనింగ్ కార్యకలాపాల్లో కీలకమైన హెచ్ఇఎంఎంలు, కర్బన ఉద్గారాలకు కారణంగా ఉంటున్నందున పర్యావరణహితమైన మెషినరీపై ఆసక్తి ఏర్పడుతోంది.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.